ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
2-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 30, పేజీలు : 10+4 వెల : 6.50

దేశంలో నిరుద్యోగం 7.45%కి పెరుగుదల 5లో

గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం 36 మంది సజీవదహనం


# ఈ వేసవి మరింత వేడి!



## రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఫిబ్రవరిలోనే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందన,ఇ ఈ వేసవిచాలా హాట్‌గా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతవారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 11డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. ≫2

# మళ్లీ భగ్గుమన్న గ్యాస్




## గృహావసరాలకు 50, వాణిజ్యావసరాలకు రూ.350.50 పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలోని చమురు కంపెనీలు సామాన్యుల నెత్తిన గ్యాస్ భారాన్ని మరోసారి పెంచాయి. మార్చి నెల మొదటి తారీఖున చమురు కంపెనీలు గృహ వినియోగదారులు వాడే ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50ని పెంచాయి. దీనికి తోడు వ్యాపారులు వినియోగించే కమర్షియల్ సిలిండర్ ధరలను కూడా ≫2

# మహారాష్ట్రలో పోటీకి బిఆర్‌ఎస్ రెడీ



## కోఆర్డినేటర్లను నియమించిన సిఎం కెసిఆర్

## బిఆర్‌ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా హిమాన్షు తివారీ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి1:** దేశ సమగ్రాభివృద్దే లక్ష్యంగా బిఆర్‌ఎస్‌ను స్థాపించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ విస్తరణపై దృష్టిసారించారు. ముఖ్యంగా రాష్ట్రంతోపాటు దేశ రాజకీయాలపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే ఇతర రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పలు రాష్ట్రాల్లో పార్టీ నేతలను నియమిస్తున్నారు. ఇదే సమయంలో వేరే రాష్ట్రాల్లో పోటీకి అధికార పార్టీ ముహూర్తం ఫిక్స్ చేసింది. మహారాష్ట్రలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. దీనికి బిఆర్‌ఎస్ ఉపయోగించుకోనుంది. పోటీకి దిగాలని నిర్ణయించుకుంది. ఇటీవలే మహారాష్ట్ర బిఆర్‌ఎస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా మానిక్ కదమ్‌ను నియమించిన పార్టీ అధినేత,సిఎం కెసిఆర్.. తాజాగా ఆరాష్ట్ర డివిజన్ కోఆర్డినేటర్లను నియమించారు. నాసిక్ డివజన్‌కు దశరథ సావంత్,పుణె డివిజన్‌కు బాలసాహెబ్ జైరాం దేశ్ ముఖ్,ముంబై డివిజన్‌కు విజయ్ తనాజి మోహితే,ఔరంగాబాద్ డివిజన్‌కు సోమ్‌నాథ్ థోరట్,నాగ్‌పూర్ డివిజన్‌కు ద్యానేష్ వాకుడ్‌కర్, అమరావతి డివజన్‌కు నిఖిల్ దేశ్‌ముఖ్‌ను కోఆర్డినేటర్లుగా నియమించారు. ఇదిలా ఉండగా, బిఆర్‌ఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి బాధ్యతలను ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన హిమాన్షు తివారీకి అప్పగిస్తూ సిఎం ≫2



బుధవారం తిమ్మాపూర్ వేంకటేశ్వర స్వామికి బంగారు కిరీటాన్ని తీసుకు వెళ్తున్న సిఎం కెసిఆర్

## బాన్స్‌వాడకు 50 కోట్లు

### తిమ్మాపూర్ వేంకటేశ్వర ఆలయానికి రూ.7 కోట్లు

### ముఖ్యమంత్రి కెసిఆర్

### ఆలయంలో పూజలు జరిపిన సిఎం

7లో

# రాలిన మరో విద్యార్థి





"అమ్మా, నాన్న, అన్న! నేను ఈపనిచేస్తున్నందుకు క్షమించండి. మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. మీరు బాధపడితే నా ఆత్మశాంతించదు.. అన్నా! అమ్మానాన్నలను నువ్వే బాగా చూసుకోవాలి. ప్రిన్సిపాల్ ఇంచార్జ్, లెక్చరర్ల వల్లే చనిపోతున్నా. కృష్ణారెడ్డి, ఆచార్య శోభన్, నరేష్ వేధింపులు తట్టుకోలేకపోతున్నా.. ఈముగ్గురూ హాస్టల్‌లో విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు. నన్ను వేధించిన ఈముగ్గురిపై చర్యలు తీసుకోండి."

–ఇంటర్ విద్యార్థి సాత్విక్ సూసైడ్ నోట్

## క్లాస్‌రూమ్‌లోనే ఉరివేసుకుని ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య

### నార్సింగి శ్రీచైతన్య కాలేజిలో ఘటన

### మానవత్వాన్ని మరిచిన యాజమాన్యం

### సెలవులు ప్రకటించి విద్యార్థులను ఇళ్లకు పంపిన వైనం

### న్యాయం చేయాలని తల్లిదండ్రులు, విదార్థి సంఘాల ఆందోళన

**హైదరాబాద్ (నార్సింగి) మార్చి 1 ప్రభాతవార్త:** కార్పోరేట్ కళాశాల యాజమాన్యం ఒత్తిడికి ఎంతో భవిష్యత్తు ఉన్న మరో విద్యాకుసుమం రాలిపోయింది. తను నిత్యం చదువుకుంటున్న తరగతి గదిలోనేఫ్యాన్‌కు ఉరేసుకొని ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తనువు చాలించాడు. తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా నిర్లక్ష్యం చేయడంతో నిండు ≫2

# ప్రాణాలకు శ్రీరామరక్ష 'సిపిఆర్'



హైదరాబాద్‌లో బుధవారం ఐఎంఆర్‌ఐలో సిపిఆర్ శిక్షణా కార్యక్రమంలో మంత్రులు కెటిఆర్, మల్లారెడ్డి, హరీష్‌రావు తదితరులు

## ఐఎంఆర్‌ఐలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం

### 108 సేవల కంటే ముందే సిపిఆర్ ద్వారా అత్యవసర సేవలు

### పాల్గొన్న మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, మల్లారెడ్డి తదితరులు

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) మార్చి 1, ప్రభాతవార్త:** కార్డియో పల్మనరీ రిసిపిటేషన్ (సిపిఆర్) ప్రక్రియ పద్దతి ద్వారా సకాలంలో ప్రజల మరణాలు తగ్గించవచ్చని, 108 అత్యవసర సేవలకన్నా ముందస్తుగా సెకండ్లలోనే సిపిఆర్‌ద్వారా ప్రాణాలు కాపాడటానికి అవకాశం ఉందని, దీని కోసం ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఇఎంఆర్‌ఐలో సిపిఆర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్రఆర్థిక,వైద్యఆరోగ్యశాఖల మంత్రి టి.హారీశ్రావు పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్‌జిల్లా శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్ పరిధిలో ఉన్న ఇఎంఆర్‌ఐ (108) కార్యాలయంలో సిపిఆర్ శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు టి.హారీశ్‌రావుతో పాటు మంత్రి కెటిఆర్, మంత్రి మల్లారెడ్డిలు విచ్చేసి ప్రారంభించటం జరిగింది. ముందుగా సిపిఆర్ ద్వారా సకాలంలో ప్రజల ప్రాణాలను కాపాడటానికి డెమో ప్రదర్శన మాస్టర్ ట్రైనర్స్ ద్వారా చేయటం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్యశాఖల మంత్రి టి.హారీశ్‌రావు మాట్లాడుతూ సడన్ కార్డియోల ద్వారా జరిగే మరణాలను తగ్గించటానికి సిపిఆర్ శిక్షణా ఇచ్చి ప్రజలను చైతన్యం చేయటానికి, అవగాహణన కల్పించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిపిఆర్ మీద అవగాహన శిక్షణ ఉంటే ప్రతి 10మందిలో 5మంది ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ఇటీవల కొందరు కొన్ని చోట్ల కుప్పకూలి పడి పోయి ప్రాణాలు కోల్పోవటం చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏడాదిలో సుమారు 24వేల మంది వరకు సడన్‌గ ఆర్ట్‌స్టోక్‌లతో కుప్పకూలి పడి ప్రాణాలు కోల్పోవటం ≫7



# 16 కత్తిపోట్లు

## పెళ్లి కాదందని పొడిచి చంపాడు..

### కాకినాడ యువతిపై బెంగళూరులో సహోద్యోగి దాడి

### ఆసుపత్రికి తరలిస్తుండగా యువతి మృతి



దివాకర్ (ఫైల్)

**బెంగళూరు, మార్చి 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి లీలా పవిత్ర (28) దారుణ హత్యకు దురయింది. తనను దూరం పెట్టి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధం అయిందన కోపంతో ఆమె ప్రియుడు అత్యంత కిరాతకంగా ఆమెను పొడిచి చంపేశాడు. బెంగళూరు నగరంలోని జీవనబీమా నగర పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 7.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ≫2

# ఫార్మాలో భారీ అగ్నిప్రమాదం

## పేలిన రియాక్టర్

## ఇద్దరు కార్మికుల మృతి



**కుత్బుల్లాపూర్, మార్చి 1 ప్రభాతవార్త:** జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కెమికల్ కంపెనీలో రియాక్టర్‌పేలి ఇద్దరు కార్మికులు అక్కడికి అక్కడే మృతిచెందగా మరొకరు గాయాలయాలైన సంఘటన తీవ్ర ఆందోళన చోటుచేసుకుంది. పోలీసుల పకథం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఫేజ్‌ఒకటిలో గల అరోరా ఫర్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో బుధవారం కెమికల్ ప్లాట్‌లో ముగ్గురు కార్మికులు పనిచేస్తున్నారు. కెమిస్టుగా పనిచేస్తున్న ఎ.రవిందర్(26)తో పాటు కుమార్ సరేన్(26)లతోపాటు ఒక రోజువారీ కార్మికుడుపనిచేస్తున్నాడు. ఒక్కసారిగా కెమికల్ రియాక్టర్ పేలిపోయి కంపెనీలో పనిచేస్తున్న ఎ.నరేందర్, కుమార్ సురేన్‌లు అక్కడికి అక్కడే మృతిచెందగా ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం 11మంది ≫7

# భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్



## 111.80 నుండి 126.16 బిలియన్ యూనిట్లకు చేరిక

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగంలో నిరంతరం పెరుగుదల కారణంగా బొగ్గుకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో దేశీయంగా బొగ్గు ఉత్పత్తిలో పెరుగుదల చోటు చేసుకుంది. దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం 126.16 బిలియన్ యూనిట్లకు కరెంటు వినియోగం చేరింది. గత ఏడాది అదే నెలలో 11.80 బిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరగ్గా ఈ ఏడాది ఇదే సమయానికి 13 శాతం వృద్ధి చెందినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుందని అంచనా వేసిన కేంద్రం అందుకు అనుగుణంగా దేశీయ బొగ్గు ఉత్పత్తి పెంపుదలపై ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో దేశీయంగా బొగ్గు ఉత్పత్తి సైతం భారీగా పెరగుదల చోటు చేసుకుంది. ఫలితంగా విదేశీబొగ్గు దిగుమతులను చాలావరకూ అరికట్టడంలో పెరిగిన దేశీయ ఉత్పత్తి ప్రధాన పాత్రపోషించినట్లయింది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెరుగుదల మరింత వేగం పుంజుకుంది. ఏప్రిల్ నుండి జనవరి నెలాఖరు వరకూ గల కాలంలో 698.25 ≫2

# ఒంటిరిగా బరిలోకి

## మహిళలపై అత్యాచారాలు చేసే వాళ్ల అంతుచూస్తాం

## యుపి తరహాలో బుల్డోజర్లతో వాళ్ల ఇళ్లు కూలుస్తాం

### మహిళా మోర్చా కార్యవర్గ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్ మార్చి 1 ప్రభాతవార్త:** అమ్మాయిల విషయంలో తప్పు చేస్తే గుడ్లు పీకేస్తానని సిఎం కెసిఆర్ గతంలో చేసిన హెచ్చరికలన్ని ఉత్తమాటలే, బిజెపి అధికారంలోకి వస్తే మహిళలపై హత్యలు అత్యాచారాలు చేసే వరి అంతు చూస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. యుపి తరహాలో బుల్డోజర్లతో వాళ్ల ఇండ్లు కూల్చివేస్తామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం ఎస్టీ సామాజికవర్గ మహిళలు రాష్ట్రపతిగా చేయడంతో పాటు మహిళలను ఉన్నత పదవులిచ్చి గౌరవిస్తుంటే, రాష్ట్రంలో మాత్రం ఎస్సీ, ఎస్టీ మహిళలు బాలికలను చితిపై పేర్చే దుస్థితి ఏర్పడిందంటూ మండిపడ్డారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బండి సంజయ్‌తో పాటు మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వసతి శ్రీనివాసన్, చింతల రాంచంద్రారెడ్డి, జాతీయ కార్యదర్శి పద్మజా మీనన్, నళిని, ఆకుల విజయ, డా.పద్మ, కరుణా గోపాల్‌తో పాటు పలువురు నేతలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేతగాని తనం వల్ల ప్రీతి మరణిస్తే మహిళా మోర్చా దమ్ము చూపించిందన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, సైఫ్ అనే సైకో చేసిన హత్య అన్నారు. సిఎంఒ నుంచి వచ్చిన ఫోన్‌తో ఆత్మహత్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారన్నారు. మోడి ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గ మహిలలను రాష్ట్రపతిగా చేసి గౌరవిస్తే రాష్ట్రంలో ఎస్టీ మహిళలు, బాలికలను చితిపై పేర్చేదుస్థితి ఏర్పడిందన్నారు. కెసిఆర్ గతంలో ఎవరైనా తప్పు చేస్తే గుడ్లు పీకేస్తానంటూ చేసిన హెచ్చరికలు ఉత్తిమాటలేనా అంటూప్రశ్నించారు.మహిళలపై హత్యలు అత్యాచారాలు చేసే వారి అంతుచూస్తామన్నారు. యుపి తరహాలో బుల్లోడజర్లతో వాళ్ల ఇండ్లు కూలుస్తామన్నారు. కేంద్రం పిఎంఏవై కింద ఇస్తున్న ఇండ్లు, గ్యాస్ కనెక్షన్‌లతో అన్ని మహిళల పేరుతో ఇస్తున్నారన్నారు. అరోజు మోడి ఎర్రకోటపైటాయిలెట్ల గురించి మాట్లాడితే ఎద్దేవా చేశారని, కానీ నేడు 30కోట్ల టాయిలెట్లను నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ప్రధాని నరేంద్రమోడిది అన్నారు. రాష్ట్రంలో రోజుకోఅత్యాచారం, రోజుకో హత్య జరుగుతోంది. మహిళలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జుబ్లిహిల్స్ సంఘటన నుంచి ప్రీతిహత్య వరకు అనేక అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నా కెసిఆర్ స్పందించడంలేదన్నారు. హోంమంత్రి ఉన్నారా? లేరా అన్న ≫2

## లోక్‌సభ బిఎసి నుంచి బిఆర్‌ఎస్ సభ్యత్వం తొలగింపు

### టిఆర్‌ఎస్ బిఆర్‌ఎస్‌గా మారినా గుర్తింపు ఇవ్వని లోక్‌సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి1:** టిఆర్‌ఎస్ బిఆర్‌ఎస్‌గా మారినా లోక్‌సభ సచివాలయం గుర్తింపు ఇవ్వలేదు. బిఏసీ(పార్లమెంట్ వ్యవహారాల సలహా కమిటీ) నుంచి టిఆర్‌ఎస్‌ను తొలగించింది. ఇప్పటి వరకు ఆ పార్టీ తరఫున ఎంపీ నామా నాగేశ్వరరావు బిఏసీ సభ్యుడిగా ఉన్నారు. బుధవారం సమావేశానికి ఆయన్ను ఆహ్వానితుడిగానే లోక్‌సభ సచివాలయం ఆహ్వానం పంపింది. అరుగురు కంటే ఎక్కువ సభ్యులున్న పార్టీకి బిఏసి సభ్యత్వం ఉంటుంది. బిఆర్‌ఎస్‌కు లోక్‌సభలో 9 మంది సభ్యులు ఉన్నా లోక్‌సభ సచివాలయం తొలగించింది. లోక్‌సభ బిఏసీలో ఇకపై ఆహ్వానిత పార్టీగానే టిఆర్‌ఎస్ కొనసాగనుంది.

# మరింత వేడి!

≫ దేశంలో 1877 తర్వాత ఈ ఫిబ్రవరిలోనే గరిష్ట సగటు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ యేడాది సగటు ఉష్ణోగ్రత 29.54 డిగ్రీలుగా నమోదయిందని గ్లోబల్ వార్మింగ్ కారణంగానే ఈపరిణామంచోటుచేసుకున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రా లను అప్రమత్తం చేసింది. వడగాల్పులవల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై మార్చి1 నుంచి రోజువారిగా నిఘా ఉంచాలని ఆదేశించింది.ఈ మేరకు కేంద్రవైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్‌రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్‌నత కింద అన్ని జిల్లాల్లోనూ సమీకృత ఆరోగ్య సమాచార వేదిక ఏర్పాటుచేయాలి. వడగాల్పులకు గురైన వారి వివరా లు, మరణాలకు నిబంధనల ప్రకారం రూపొందించాలి.

# విద్యుత్ డిమాండ్

≫ మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. దేశం యొక్క మొత్తం బొగ్గు ఉత్పత్తి కంటే 16 శాతం అధిక వృద్ధి రేటును నమోదు చేసింది. అంతకు ముందు 2022-23 ఆర్థిఖ సంవత్సరం ఇదే కాలానికి పోల్చి చూస్తే 601.97 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. ఈ మేరకు బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి వెల్లడించిన వివరాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1.31 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది 2030 ఆర్థిక సంవత్సరం నాటికి మరో 1.5 బిలియన్ టన్నుల మేర బొగ్గు ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేశారు. దేశంలో కొత్త బొగ్గు గనులను ప్రారంభించేందుకు, ప్రస్తుతం పనిచేస్తున్న గనుల్లో బొగ్గు ఉత్పత్తి పెంచడానికి మంత్రిత్వ శాఖ వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఇటువంటి చర్యల ఫలితంగా, క్యాప్టివ్, కమర్షియల్ బొగ్గు గనుల నుండి ఉత్పత్తి 2022 ఏప్రిల్ నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ 93.22 మిలియన్ టన్నులకు ఉత్పత్తి పెరిగింది. 2022లో ఇదే కాలంలో 71.31 మిలియన్ టన్నుల నుండి 30 శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటు నమోదైంది. మరోపక్క ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ కోల్ ఇండియా బొగ్గు ఉత్పత్తి గత ఏడాది 478.12 మిలియన్ టన్నుల నుండి 15 శాతం చొప్పున పెరిగి 550.93 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరగడం వల్ల అందుకు అవసరమైన బొగ్గు దేశీంగా ఉత్పత్తి పెరిగిన పరిస్థితుల్లో వాటి దిగుమతులను పెద్ద ఎత్తున అరికట్టడంతో దేశానికి సహాయ పడిందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

# రాలిన మరో విద్యార్థి



నార్సింగి శ్రీచైతన్య కాలేజీ వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

≫ ప్రాణం గాలిలో కలిసిపోయింది. స్నేహితులంతా కలిసి తలుపులు బద్దలు కొట్టి ఉరేసుకున్న విద్యార్థిని బయటకు తీసుకువచ్చినా యాజమాన్యం మానవత్వం చూపలేదు. ఆసుపత్రికి వెళ్లేందుకు వాహనాన్ని సమకూర్చలేదు. చేతులపై రోడ్డుపైకి తీసుకువచ్చి "లిఫ్ట్" అడిగి ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. దీంతో విద్యార్థులంతా నిర్ఘాంతపోయారు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసులు తెలపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన సాత్విక్(16) ఈ విద్యా సంవత్సరమే నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరాడు. రెండు నెలల క్రితం కూడా తనను ప్రిన్సిపాల్, అడ్మిన్, వార్డెన్, క్లాస్ టీచర్ తీవ్రంగా అవమానిస్తున్నారని, కడుపులో తన్నారని, ఇష్టం వచ్చినట్లు కొట్టారని సాత్విక్ తల్లిదండ్రులకు తన బాధను వెల్లబుచ్చుకున్నాడు. దీంతో నీ భవిష్యత్తు కోసమే, నీవు చదువాలని ఉపాధ్యాయులు కొట్టి ఉంటారని తమ బిడ్డకు సర్ది చెప్పుకొని తిరిగి కళాశాలలో చేర్పిచామని తల్లిదండ్రులు తెలిపారు. కళాశాలలో కూడా మా బిడ్డ భయపడుతున్నాడు, కటువుగా వ్యవహరించకండి అని ఉపాధ్యాయులకు చెప్పి వెళ్లామని వాపోయారు. మంగళవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో సాత్విక్ సూసైడ్ నోట్ రాసిపెట్టి తోటి స్నేహితులతో చెప్పకుండా ముభావంగా తరగతి గది వైపుకు వెళ్లాడు. అతడిని గమనిస్తుండాలని తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా ఆయన పట్టించుకోలేదు. పది నిమిషాలైనా సాత్విక్ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులంతా తరగతికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తలుపులు బద్దలు కొట్టుకొని వెళ్లి కిందకు దించారు. విషయాన్ని అక్కడున్న వాచ్‌మెన్, వార్డెన్‌లకు తెలిపారు. వాహనాన్ని రప్పించాలని ఆసుపత్రికి తీసుకెళ్తామని ఎంత అడిగినా స్పందించలేదని, తామే చేతులపై బయటకు తీసుకువచ్చి ఇతరుల వాహనాన్ని "లిఫ్ట్" అడిగి అసుపత్రికి తీసుకెళ్లామని, అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారని వివరించారు. ఇంత జరిగినా ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లకుండా కళాశాలకు సెలువులు ఇచ్చామని, అందరూ ఉదయం లేవగానే మీ ఊర్లకు వెళ్లాలని ఆదేశించారని విద్యార్థులు తెలిపారు. తామే సాత్విక్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని విద్యార్థులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని, విద్యార్థి మృతదేహంను ఉస్మానియా మార్చురీకి తరలించారు.

**రోడ్డుపై ధర్నా చేసిన మృతుడి బంధువులు, విద్యార్థులు :**

బుధవారం ఉదయం కళాశాలకు వచ్చిన తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థులు అందరూ కలిసి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేస్తూ నార్సింగిలోని ప్రధాన రహదారిపై తన్నడం, గుద్దడం దారుణమని, అల్లారు ముద్దుగా పెంచుకున్న మా బిడ్డలను పశువుల కన్నా హీనంగా కొట్టడం జరిగిందన్నారు. సార్లు కొడుతున్నారని కళాశాలకు వెళ్లనని మా బిడ్డ చెప్పినా నీ భవిష్యత్తు కోసమేనని, వచ్చే సంవత్సరం కళాశాల మారుస్తామని సర్ది చెప్పి పంపామని, ఇప్పుడు నా బిడ్డ ప్రాణాలే తీసుకున్నారని ఆ తల్లిదండ్రులు చేసిన ఆర్తనాదాలు అరణ్య రోదనలయ్యాయి.

**రూ.50.లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి**

మృతుడి కుటుంభానికి కళాశాల యాజమాన్యం రూ.50.లక్షల నష్టపరిమారం ఇవ్వాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎన్ని డబ్బులిచ్చినా ఆ తల్లిదండ్రులకు సాత్విక్‌ను తిరిగి తెచ్చి ఇవ్వలేమని పేర్కొన్నారు. కార్పోరేట్ కళాశాలలకు కేవలం ర్యాంకులు, మార్కులే కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విద్యా సంఘాల ప్రతినిధులు సాత్విక్ దుర్మరణంపై కళాశాల యాజమాన్యం తీరుపై మండి పడుతున్నాయి. సర్కారు అలసత్వం వల్లనే కార్పోరేట్ కళాశాలు చెలరేగి పోతున్నాయని, వారికిష్టమైన రీతిగా వ్యవహరిస్తున్నాయని విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. ఉజ్వలమైన భవిషత్తు ఉన్న విద్యార్థులు మధ్యలోనే ఉసురు తీసుకోవడానికి కార్పోరేట్ కళాశాలల ర్యాంకులు, మార్కుల దాహమే కారణమని మండి పడ్డారు. కళాశాల యాజమాన్యం ఇప్పటి వరకు సాత్విక్ మృతిపై స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

**ఐపీసీ 305.సెక్షన్ కింద కేసు నమోదు చేశాము : ఏసీపీ**

నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి సాత్విక్ మృతికి ఒత్తిడే కారణమని తెలుస్తుందని ఏసీపీ

ధర్నా నిర్వహించారు. దీంతో కొంత సమయం అక్కడ ట్రాఫిక్‌జాం ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి అతి కష్టంగా ధర్నాను విరమింపచేశారు. నా బిడ్డను నాకు ఇవ్వాలని, సదువుల కోసం పంపిస్తే... సంపేస్తారా... అంటూ సాత్విక్ తల్లి గుండెలవిసేలా రోధించిన తీరు అక్కడి వారందరిని కంట తడి పెట్టించింది. మేమిచ్చే పైసలపై ఉన్న ప్రేమ, మా బిడ్డల ప్రాణాలపై ఉండదా? అంటూ ప్రశ్నించారు. మార్కులు తగ్గితే కులం పేరుతో దూషించడం, వాచ్‌మెన్లకు కూడా పనికి రారని, ఇష్టం వచ్చినట్లు

రమణాగౌడ్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కళాశాల యాజమాన్యంతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులపై 305.సెక్షన్ కింద కేసులు నమోదు చేశామని వివరించారు. మంగళవారం రాత్రి మాకు ఈ సమాచారం అందగానే ఇక్కడికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూశామన్నారు. ఈ కళాశాలకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నామని ఏసీపీ రమణాగౌడ్ స్పష్టం చేశారు.

## విద్యార్థి ఆత్మహత్య ఘటనపై మంత్రి సబిత సీరియస్

### సాత్విక్ మృతిపై విచారణకు ఆదేశం

### విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్,మార్చి 1,ప్రభాతవార్త:** జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతుంది. కాలేజీ యాజమాన్యం వేధింపులవల్లే అతను బలవన్మరణానికి పాల్పడ్డాడని తోటి విద్యార్థులతోపాటు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. సాత్విక్ రాసిన సూసైడ్‌నోట్‌లోనూ అదే ఉంది. ఈఘటనపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.ఈనేపథ్యంలో విద్యార్థి మృతి ఘటనపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. కాలేజీ యాజమాన్యం తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె..విద్యార్థి మృతి ఘటనపై విఆచారణకు ఆదేశించారు. సాత్విక్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల్ని కొట్టినవారిపై చర్యలు తప్పవని విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని సూచించారు. విద్యార్థులపై ఒత్తిడి ఉండకూడదనే ఎంసెట్‌లో ఇంటర్‌కి వెయిటేజ్ తీసేశామని మంత్రి పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**2-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం

దశమి ఉ.07-50; ఆరుద్ర మ.01-53

వర్జ్యం 03-05 ల 04-50

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో సమస్యలు.

**వృషభం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** వృధా ఖర్చులుంటాయి. ప్రారంభించిన పనుల్లో విజయం.

**కర్కాటకం:** బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది.సంతానాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** విలువైన వస్తువులు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచన.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వస్తువుల కొనుగోలు-అమ్మకాలు సామాన్యం.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. పనుల్లో ఆటంకాలు.

**మకరం:** ముఖ్యమైన పనుల్లో విజయం. స్వల్ప ధన లాభసూచనలున్నాయి.

**కుంభం:** మానసిక చింతనకు లోనవుతారు. కుటుంబంలో కలతలు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భగ్గుమన్న గ్యాస్

≫ రూ.350.50ను పెంచుతున్నట్లు చమురు కంపెనీలు ప్రకటించాయి. 2023 ప్రారంభంలో జనవరి నెలలో కమర్షియల్ సిలిండర్ల ధరను రూ.25 పెంచిన విషయం విదితమే. తాజా పెంపు తర్వాత గృహ వినియోగదారులు ఉపయోగించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరలు ఢిల్లీలో రూ.1,103, ముంబైలో రూ.1,102.5, కోల్‌కతాలో రూ.1,129, చెన్నైలో రూ.1,118.5, హైదరాబాద్‌లో రూ.1,155కి చేరుకున్నాయి. ఇక వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగిన తర్వాత ఢిల్లీలో రూ.2,119.5, కోల్‌కతాలో రూ.2,221.5, ముంబైలో రూ.2,071.5, చెన్నైలో రూ.2,268, హైదరాబాద్‌లో రూ.2,234గా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో సామాన్యులకు గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం ఉన్న ధరలో దాదాపు సగం ధరకే లభించేది. ప్రస్తుతం రెండు సిలిండర్ల ధరకు ఒక సిలిండర్ లభించటే స్థాయికి ధరలు పెరగడంపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో వస్తువులు, ఉత్పత్తుల ధరలు పెరిగినంత వేగంగా తమ ఆదాయాలు పెరగడం లేదని వారు వాపోతున్నారు. ఆదాయం పెరగకున్నా ఇంటి ఖర్చులు పెరిగిపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

# 16 కత్తిపోట్లు

≫ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లీలాపవిత్ర స్వస్థలం కాకినాడ. ఉద్యోగం నిమిత్తం బెంగళూరు వెళ్లి దొమ్లూర్‌లోని ఒక ప్రైవేటు ల్యాబ్‌లోపనిచేస్తోంది. అదే లేబ్‌లోపనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లాకుచెందిన దివాకర్ అనే వ్యక్తితోఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుం టున్నారు. వీరి బంధం గురించి లీలా తన ఇంట్లో వారికి చెపితే పెళ్లికి అంగీకరించలేదు.

దీనితో గడచిన రెండునెలలనుంచి లీలా దివాకర్‌ను దూరంపెడుతూ వస్తోంది. ఇటీవలే ఆమెకు మరో వ్యక్తితో వివాహం నిశ్చమైందని తెలుసుకున్న ప్రియుడు ఆమెపై పగపెంచు కున్నాడు.

రాత్రి విధులుముంగించుకుని బయటకు వచ్చిన లీలాపై ఆఫీసు బయటే కత్తితో దాడిచేసాడు. సహోద్యోగులు చూస్తుండగానే పలుమార్లు విచక్షణారహితంగా పొడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దివాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన లీలాను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె ఒంటిపై 16 చోట్ల కత్తితో పొడిచిన గాయాలు న్నట్లు తెలిపారు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 972418
2nd Prize Rs.7000/- 32599
3rd Prize Rs.3500/-
13906 20162 34172 49546 50863
61901 64136 68549 86076 95757
4th Prize Rs.200/-
0675 1028 1101 1361 1908 2648 3200
6197 7160 7898
5th Prize Rs.100/-
0011 1204 2222 3841 4776 5929 6777
7520 7942 8598
6th Prize Rs.50/-
0202 1756 3307 4612 6194 7382 9131
0360 1841 3349 4657 6268 7423 9147
0399 1888 3510 4887 6294 7464 9268
0408 2094 3550 4915 6355 7812 9304
0612 2328 3941 4957 6377 7833 9342
0660 2430 3972 5054 6383 7903 9354
0668 2604 3988 5211 6409 8070 9361
0802 2661 3994 5232 6521 8176 9592
1068 2672 4263 5243 6542 8229 9627
1077 2691 4285 5541 6556 8434 9889
1431 2810 4344 5808 6645 8481
1550 2850 4430 5845 6720 8726
1645 2883 4442 6088 7073 8789
1671 3098 4448 6098 7131 8991
1755 3250 4583 6119 7326 9105

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 386257
2nd Prize Rs.7000/- 72473
3rd Prize Rs.3500/-
15847 18460 23503 46262 59336
67625 72147 72346 83727 85918
4th Prize Rs.200/-
0646 1307 2453 3363 3499 3737 4957
5042 5895 8727
5th Prize Rs.100/-
0224 3631 3819 4483 4853 5306 6857
6913 8240 9568
6th Prize Rs.50/-
0247 2516 3404 4818 5971 7863 8942
0432 2557 3411 4879 6254 7917 8973
0450 2604 3465 4961 6264 7939 8988
0726 2653 3483 5030 6377 8086 9207
0758 2686 3638 5043 6522 8266 9316
0909 2713 3644 5199 6603 8292 9338
0971 2994 3693 5573 6799 8330 9452
1369 3028 3778 5585 7015 8343 9686
1523 3062 3876 5586 7024 8430 9722
1778 3182 3997 5624 7114 8482 9853
1887 3253 4265 5665 7232 8556
2041 3254 4463 5796 7289 8619
2390 3255 4468 5802 7532 8636
2421 3317 4607 5815 7781 8693
2475 3323 4816 5880 7822 8885

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 457539
2nd Prize Rs.7000/- 93850
3rd Prize Rs.3500/-
00167 16934 26939 29073 29986
37317 43162 51071 70581 71546
4th Prize Rs.200/-
3647 5569 5760 6497 6722 7098 8696
8812 8850 9383
5th Prize Rs.100/-
0496 0905 3349 4104 4180 5734 5841
6260 6324 7937
6th Prize Rs.50/-
0103 1751 3504 5385 6854 7781 8785
0166 1953 3699 5480 6861 7787 8790
0336 2245 3771 5536 6864 7828 8997
0393 2328 3796 5591 6913 7957 9101
0414 2405 3864 5715 6957 8083 9171
0718 2440 3892 5801 7017 8245 9398
0765 2455 3927 5837 7120 8262 9406
0859 2531 4084 5922 7168 8289 9622
1146 2549 4528 5928 7233 8527 9698
1345 2955 4869 5939 7359 8600 9964
1385 2997 4874 5941 7400 8602
1551 3169 4907 6006 7685 8662
1616 3212 5080 6205 7713 8663
1618 3220 5227 6568 7751 8697
1647 3261 5240 6622 7776 8752

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 236186
2nd Prize Rs.7000/- 97232
3rd Prize Rs.3500/-
27001 27078 42108 42681 53245
62792 76200 79171 81016 97346
4th Prize Rs.200/-
0332 1117 1706 2713 4468 5540 5745
6621 8897 9119
5th Prize Rs.100/-
1240 2399 2591 3115 3432 4770 5226
6320 9199 9758
6th Prize Rs.50/-
0137 1472 2857 4192 6303 7359 9087
0165 1510 3032 4363 6523 7467 9254
0270 1635 3043 4423 6538 7470 9314
0521 1729 3063 4494 6670 7526 9497
0558 1861 3084 4512 6723 7720 9646
0605 1870 3098 4522 6877 7843 9651
0621 1902 3116 4769 6999 7978 9819
0632 2341 3174 4906 7058 8021 9931
0732 2412 3184 5043 7061 8234 9932
0902 2424 3235 5594 7146 8256 9936
0973 2507 3321 5721 7163 8409
1040 2538 3648 5850 7183 8539
1167 2583 3683 5876 7197 8821
1192 2620 3708 5877 7219 8915
1469 2780 3776 5959 7288 8981

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 718162
2nd Prize Rs.7000/- 30253
3rd Prize Rs.3500/-
12032 12316 22216 31213 40624
62202 79183 80879 90362 99190
4th Prize Rs.200/-
0977 1102 1135 3761 4089 5869 6374
8288 9070 9205
5th Prize Rs.100/-
0273 0642 2172 2758 3045 3141 6197
7779 7946 9482
6th Prize Rs.50/-
0139 1656 3030 5101 6916 7753 9021
0255 1686 3142 5417 7017 7799 9089
0338 1697 3168 5502 7052 7978 9303
0347 1745 3408 5533 7085 8092 9398
0369 2001 3523 5587 7168 8199 9435
0508 2105 3589 5753 7209 8422 9451
0583 2144 3647 5762 7237 8530 9611
0680 2322 3724 5969 7241 8642 9877
0712 2343 3756 6218 7325 8645 9912
0753 2411 3840 6308 7424 8652 9955
1105 2455 3846 6359 7482 8677
1207 2571 3921 6383 7490 8688
1395 2750 4026 6461 7506 8707
1458 2763 4113 6776 7644 8933
1471 3000 4543 6865 7716 8939

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 612345
2nd Prize Rs.7000/- 61106
3rd Prize Rs.3500/-
01244 28862 33606 41529 41775
43110 50755 52401 68405 75602
4th Prize Rs.200/-
0993 2222 3232 3247 4729 4972 6841
7359 7776 8886
5th Prize Rs.100/-
0133 0918 1327 1461 2655 2813 2896
8131 8168 9747
6th Prize Rs.50/-
0114 1069 2502 4155 5736 7362 8699
0147 1070 2641 4350 6013 7435 8742
0153 1151 2642 4405 6047 7446 9058
0156 1199 2699 4494 6403 7472 9168
0423 1249 2772 4602 6793 7516 9170
0498 1296 2778 4738 6844 7549 9235
0528 1422 2789 4921 6863 7787 9340
0560 1571 2925 5015 6904 7793 9529
0619 1614 3087 5117 6989 7878 9584
0811 1789 3163 5222 7000 7896 9727
0829 1843 3219 5278 7083 7965
0844 1858 3299 5312 7097 8309
0864 2200 3367 5324 7124 8358
0898 2332 3564 5429 7147 8498
1057 2438 3904 5513 7336 8538

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 398426
2nd Prize Rs.7000/- 95687
3rd Prize Rs.3500/-
11198 15372 19266 35875 37245
53489 64635 84249 95354 99284
4th Prize Rs.200/-
0853 2889 3490 3992 4589 4813 6222
7116 7178 8548
5th Prize Rs.100/-
1297 3383 3737 3764 3835 3838 6546
6737 6766 7367
6th Prize Rs.50/-
0009 2312 3354 4232 5651 6867 8787
0041 2324 3421 4321 5654 7273 8828
0100 2437 3423 4354 5656 7376 8898
0291 2526 3432 4534 5657 7388 8925
0351 2792 3537 4654 5769 7585 8951
0381 2827 3546 4659 5799 7828 8976
0531 2829 3547 4825 5846 7980 8978
0927 3028 3735 5107 5912 7989 9202
1322 3106 3738 5341 5989 8079 9625
1434 3213 3792 5432 6345 8182 9798
1759 3230 3831 5434 6547 8202
1817 3231 3836 5464 6576 8292
1963 3232 3837 5465 6747 8363
1982 3238 3938 5467 6756 8388
2190 3242 3939 5634 6778 8721

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 439633
2nd Prize Rs.7000/- 94611
3rd Prize Rs.3500/-
01633 04906 11413 16401 16771
35883 62406 77054 88559 91000
4th Prize Rs.200/-
0473 1508 2567 4108 4421 5821 6331
6575 7557 8238
5th Prize Rs.100/-
1717 2352 2615 3847 5572 8158 8848
9275 9383 9952
6th Prize Rs.50/-
0068 1431 3296 4776 6088 7809 9212
0076 1604 3370 4833 6135 7937 9257
0166 1780 3424 4841 6397 8212 9413
0587 1905 3429 4890 6403 8246 9438
0630 2111 3704 4896 6455 8271 9485
0669 2126 3759 4929 6471 8332 9570
0724 2341 3884 4933 6678 8394 9640
0728 2392 3996 5071 6683 8534 9751
0737 2500 4055 5288 6916 8603 9855
0865 2549 4211 5570 6958 8774 9858
0895 2593 4336 5586 6959 8946
1034 2721 4357 5631 7230 8984
1119 2865 4368 5647 7338 9053
1135 3261 4495 5804 7395 9127
1331 3262 4712 5941 7522 9164

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 126314
2nd Prize Rs.7000/- 45445
3rd Prize Rs.3500/-
00046 19424 37071 40118 41057
46761 59824 89170 90724 92557
4th Prize Rs.200/-
3139 4464 5176 5938 6382 7080 7854
8369 9026 9886
5th Prize Rs.100/-
0064 1879 3666 4542 5032 5283 7232
7399 7714 8632
6th Prize Rs.50/-
0070 1130 2907 4214 5883 7122 8669
0111 1206 2928 4307 5967 7407 8722
0182 1262 2941 4440 5971 7428 9082
0208 1445 2944 4565 6010 7479 9275
0225 1583 2945 4621 6043 7589 9304
0296 1652 2955 5051 6082 7628 9648
0401 1866 2985 5073 6088 7633 9685
0426 1992 2990 5085 6240 7674 9754
0450 2168 2991 5086 6482 7703 9806
0610 2424 3012 5169 6540 7811 9847
0623 2466 3114 5401 6764 7998
0692 2611 3159 5553 6792 8144
0737 2682 3164 5602 6805 8220
0796 2773 3551 5650 6851 8278
0933 2836 4119 5658 7095 8382

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 838413
2nd Prize Rs.7000/- 62529
3rd Prize Rs.3500/-
02359 06013 14997 18178 39819
64475 68824 73598 89211 92862
4th Prize Rs.200/-
0339 0572 1392 2790 6235 7164 7447
7622 8682 9305
5th Prize Rs.100/-
1279 1760 2670 3548 4382 4477 5673
6066 6448 9134
6th Prize Rs.50/-
0041 1519 3168 4177 5579 7403 9230
0087 1566 3432 4266 5677 7497 9262
0291 1681 3443 4317 5759 7952 9346
0386 1708 3500 4376 5897 8044 9517
0513 1803 3519 4588 6003 8125 9647
0599 1939 3558 4636 6182 8381 9706
0636 2028 3559 4732 6323 8498 9724
0772 2160 3656 4797 6432 8528 9727
0829 2396 3738 4839 6638 8569 9816
1017 2526 3761 4888 6808 8894 9881
1069 2587 3850 4941 6862 8902
1082 2843 3963 4949 7005 8961
1134 2973 3975 5093 7114 8988
1297 2993 4029 5150 7197 9180
1473 3159 4053 5168 7287 9184

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:01/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 546842
2nd Prize Rs.7000/- 79800
3rd Prize Rs.3500/-
13809 24702 35716 46508 57281
57723 68335 79210 81967 92531
4th Prize Rs.200/-
0576 1953 2205 2375 2581 5624 7767
8447 8779 9694
5th Prize Rs.100/-
0086 1038 1186 2078 4284 5691 5868
7586 8003 9982
6th Prize Rs.50/-
0003 1962 3413 4694 6197 7720 8533
0089 2070 3431 5056 6239 7841 8555
0226 2114 3503 5192 6299 7874 9081
0695 2309 3525 5342 6354 7890 9175
0815 2320 3600 5439 6504 7969 9273
0824 2405 3607 5523 6566 8023 9534
0885 2454 3921 5590 6668 8060 9666
0956 2731 4059 5696 6871 8073 9671
1024 2788 4089 5784 6881 8098 9796
1082 2812 4185 5898 7184 8114 9898
1113 2907 4218 5999 7212 8247
1230 3183 4275 6009 7298 8267
1277 3347 4369 6045 7315 8336
1619 3375 4522 6052 7478 8445
1841 3408 4672 6102 7704 8459

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 612103
2nd Prize Rs.7000/- 45784
3rd Prize Rs.3500/-
12576 23667 34604 45210 56703
67537 78183 78521 89442 91522
4th Prize Rs.200/-
0364 0808 1357 2551 4610 4734 6223
9307 9445 9548
5th Prize Rs.100/-
0327 0545 0772 1519 2160 2648 3793
7504 7818 8243
6th Prize Rs.50/-
0106 1727 2994 4359 6000 7527 8442
0220 1728 3200 4369 6019 7747 8499
0330 1812 3257 4582 6031 7790 8573
0500 1987 3550 4608 6209 7801 8669
0507 2134 3575 4609 6346 7809 8795
0867 2302 3675 4643 6447 7887 8951
0991 2407 3839 4804 6551 7899 9263
1095 2417 3855 4878 6559 7914 9313
1226 2418 3860 5002 6589 8026 9574
1294 2619 3947 5126 6768 8063 9588
1409 2688 4013 5214 7000 8079
1424 2727 4143 5269 7037 8122
1612 2819 4181 5375 7128 8155
1614 2827 4294 5462 7225 8266
1644 2964 4322 5733 7245 8272



బుధవారం బెంగళూరులోని దొడ్డగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# మహారాష్ట్రలో పోటీకి బిఆర్ఎస్ రెడీ

≫ కెసిఆర్ ఉత్తర్వులు జారీ చేశారు. హిమాన్షు 31 ఏళ్ల యువ రాజకీయ నాయకుడు. వారణాసిలో ఆయన ఎంఏ కంప్యూటర్స్ చదివారు. స్వాతంత్ర సమరయోధుల కుటుంబం నుంచి వచ్చిన హిమాన్షు ఇటీవల కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా రైతుల ఉద్యమాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. రైతుల కోసం బిహార్ నుంచి బనారస్ వరకు 21 రోజుల పాటు పాదయాత్ర కూడా నిర్వహించారు. ఇప్పుడు ఆయన బిఆర్ఎస్‌లో చేరిపోయారు. ఆయనకు పార్టీ బాధ్యతలను కెసిఆర్ అప్పగించారు. తాజాగా బిఆర్ఎస్ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర నేతలతో సమావేశం అయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే జోగు రామన్న,మాజీ ఎంపీ గోడం నగేష్‌లతో పాటు ఇతర రాష్ట్రాల నేతలతో ఆదివారం,సోమవారం భేటీ అయ్యారు. మంగళవారం రాత్రి మరోసారి కెసిఆర్ ఆ నేతలతో మాట్లాడి... సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చల్లో మహారాష్ట్రలోని జెడ్పీ మెంబర్(జెడ్పీటీసీ),పంచాయతీ సమితి మెంబర్(ఎంపీటీసీ) ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. మహారాష్ట్రలో ఒక పంచాయతీ సమితి పరిధిలో ముగ్గురు వరకు జెడ్పీటీసీలు,ఆరుగురు వరకు ఎంపీటీసీలు ఉన్నారు. దీంతో అన్ని చోట్లా పోటికి దిగాలని చర్చించినట్లు తెలుస్తోంది. జెడ్పీచైర్మన్‌ను జెడ్పీటీసీలే ఎన్నుకోనుండటంతో ఈ ఎన్నికలను కీలకంగా తీసుకోవాలని నిర్ణయించారు. మహారాష్ట్రలోని బిఆర్ఎస్ జిల్లాల ఇన్‌చార్జీలుగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారిని నియామకం చేయనున్నారు. ఆదిలాబాద్‌కు ఆనుకొని ఉన్న మహారాష్ట్రలోని యావత్మాల్,వార్ధా,వాసిం జిల్లాలకు ఆదిలాదాబాద్ జిల్లా ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ గోడం నగేష్‌లు ఇన్‌చార్జీలుగా ఉంటారు. ఆ మూడు జిల్లాల్లో వీరు ఇద్దరు కలిసి పర్యటించాల్సి ఉంటుందని తెలుస్తోంది. ప్రభుత్వ విప్ బాల్కసుమన్‌కు చంద్రపుర్,గడ్చిరోలి జిల్లాల బాధ్యతలను కెసిఆర్ అప్పగించారని సమాచారం. ఉమ్మడి జిల్లాకు చెందిన డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు,పురాణం సతీష్‌ల సేవలను ఉపయోగించుకోనున్నారు. వీరికి ఒక్కో జిల్లా బాధ్యతలు ఇవ్వగా, మార్చి 8వ తేదీన హోలీ పండుగ అనంతరం బిఆర్ఎస్ నేతలు మహారాష్ట్రలో విస్తృతంగా పర్యటించనున్నారు.

# ఒంటరిగా బరిలోకి

≫ అనుమానం కలుగుతుందన్నారు. తెలంగాణలో మహిళలంటే కవిత మాత్రమేనా అంటూ ప్రశ్నించారు. నిధులు, దందాలు అన్ని ఆమెకేనా అన్నారు. మహిళల గురించి పోరాడేది మహిళా మోర్చా మాత్రమే అన్నారు. రాష్ట్రంలో బిజెపియే బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా చూస్తున్నారన్నారు. ప్రజా సమస్యలపై కొట్లాడే పార్టీ బిజెపి అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా అరెస్టులు చేసినా ఎదురించి యుద్ధ చేస్తున్న కార్యకర్తలు బిజెపి వాళ్లే అని, అందుకే ప్రజలు మనవైపు చూస్తున్నారన్నారు. తాను ఈ రోజు ఈ స్థానంలో ఉన్నానంటే నా శ్రీమతి గొప్పతనం అని బండి సంజయ్ అన్నారు. షర్మిలను బూతులు తిట్టడం దారుణం అని, ఏ పార్టీ అయినా మహిళలను దూషించడం దారుణం అన్నారు. తోటి మహిళలలను తల్లిగా, సోదరిగా గౌరవించాలని సనాతన భారత సంస్కృతి చెబుతుందన్నారు. నిజంగా భారతీయుడు అయితే మనిషైతే మహిళలను కించపరచదు అన్నారు. కష్టపడి పనిచేస్తూ గెలిచే అవకావమున్న మహిళా నేతలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చే బాధ్యత నాది అన్నారు. ఈ సారి ఎక్కువ మంది మహిళా మోర్చా నాయకులు ఎమ్మెల్యేలు కావాలని కోరుకుంటున్నట్లు, డబ్బుల గురించి ఆలోచించవద్దని, ప్రజల తరుపున కొట్లాడాలన్నారు. ప్రజల తరుపున కొట్లాడాలని కష్టపడే వాళ్లకు బిజెపిలో తప్పకుండా గుర్తింపు వస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. ఇప్పటి వరకు కెసిఆర్ చేసిన అభివృద్ధిపై చర్చకు రావలన్నారు. బిజెపి మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ సాధ్యమైందని, కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. కెసిఆర్ కుటుంబం కోసమా తెలంగాణ తెచ్చుకుందని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఒక కార్పోరేటర్ పార్టీ అధ్యక్షులు అయ్యాడని మంత్రి కెటిఆర్ విమర్శిస్తున్నాన్నారు. ఆయనకు ట్విట్టర్ టిల్లు అని నామకరణం చేస్తే బాగుటుందన్నారు. సిఎం కెసిఆర్‌కు సిబిఐ, పోలీసులు మహిళా మోర్చా అంటే భయం అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని, ఒక్కో కుటుంబంపై రూ. ఆరు లక్షల అప్పు మోపారన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేశారని, హత్యలు, అత్యాచారాలకు ప్రదాన కారణం మద్యమన్నారు.

# ఆపరేషన్ రోప్ అమలులో ఆటంకాలెన్నో!

## హైదరాబాద్ ట్రాఫిక్ వ్యవస్థకు గుదిబండగా మారిన ఆక్రమణలు, రాజకీయ ఒత్తిళ్లు

హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: హైదరాబాద్ మహా నగరంలో అతిపెద్ద సమస్యల్లో గజిబిజిగా వున్న ట్రాఫిక్ మొదటి వరుసలో వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు అనేక కారణాలు వున్నాయని చెప్పాలి. భారతంలో కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు వున్నట్లు జంట నగరాలలో అడ్డగోలు ట్రాఫిక్‌కు అంతకు మించి అనేక కారణాలున్నాయి. ఈ క్రమంలో దీనిని చక్కదిద్దేందుకు నగర పోలీసులు ఏడాదిగానూ భారీ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి దానిని అమలు చేసేందుకు గత అక్టోబర్ నెల నుంచి మొదలు పెట్టిన ఆపరేషన్ రోప్‌కు అడుగడుగునా సవాళ్లు ఎదురవుతున్నాయి. ఓవైపు ఆక్రమణలు, మరోవైపు రాజకీయ నేతల ఒత్తిళ్లు, ఇంకో వైపు వాహనదారుల్లో లోపించిన క్రమశిక్షణ లేమి వెరశి ట్రాఫిక్ సిబ్బందికి రోప్ అమలులో అనేకానేక కష్టాలు తెచ్చిపెడుతున్నాయి.

హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య గురించి చెప్పాలంటే రామాయణం, భారతాన్ని మించి పోతుందనేది అందరికి తెలిసిందే. సిటీ ట్రాఫిక్ విభాగం కోసం మొదట్లో డిసిపి స్థాయి అధికారి చీఫ్‌గా వుండే వారు. ఆ తరువాత ఈ పోస్టును ఐజి స్థాయికి పెంచారు. దీని తరువాత దీనిని కొన్నిసార్లు డిఐజి స్థాయికి మార్చి, ఇంకొన్నిసార్లు ఐజి స్థాయిలో వుంచారు. ప్రస్తుతం ఐజి స్థాయి అధికారి సుధీర్ బాబు బాస్‌గా వున్నారు. గతంతో పోలిస్తే ట్రాఫిక్ విభాగం ప్రస్తుతం పరిపుష్టిగానే వుంది. అయితే ఇదే స మయంలో సిటీ ట్రాఫిక్ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వుందని చెప్పాలి. సిటీ ట్రాఫిక్‌ను పట్టి పీడిస్తున్న సమస్యల్లో మొదటిది చౌరస్తాలు, బస్ స్టేషన్ల వద్ద ఆక్రమణలు. అన్ని చౌరస్తాలు, బస్ స్టేషన్ల వద్ద తోపుడు బళ్లలో వ్యాపారాలు సాగించే వారు వేలల్లో వుంటారు. వీరికి ఆయా ప్రాంతాల రాజకీయ నేతల మద్దతు వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక రకంగా చెప్పాలంటే రాజుకన్నా మొండి వాడు బలవంతుడు అన్నట్లుగా వీరి వ్యవహారం వుంటోంది. ఉదాహరణకు మొహదీపట్నం చౌరస్తాను తీసుకుంటే ప్రస్తుతం అక్కడ హుమాయూన్ నగర్ పోలీసు స్టేషన్ నిర్మాణంలో వుంది. నిన్నమొన్నటి వరకు ఈ పోలీసు స్టేషన్ అక్కడే వుండేది. ప్రస్తుతం అక్కడ ఆసిఫ్‌నగర్ ఎసిపి కార్యాలయం కూడా వుంది. ఎసిపి కార్యాలయం ఎదుట మొహదీపట్నం డిపో నుంచి బస్‌స్టాండ్‌కు వచ్చే మార్గం చిన్నదిగా వుంది. అయినా ఈ మార్గంలో ఉదయం నుంచి అర్ధరాత్రి దాటే వరకు వరుసగా తోపుడు బళ్లను ఏర్పాటు చేసి కొం దరు వ్యాపారాలు దర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ మార్గంలో తోపుడు బళ్లను తొలగించాలని గతంలో పలువురు ట్రాఫిక్ అధికారులు ప్రయత్నించగా వారంతా బదిలీ అయ్యారు. దీంతో పాటు మొహదీపట్నం చౌరస్తాలోనూ ఇదే పరిస్థితి. ఇక మొహదీపట్న చౌరస్తా నుంచి రేతీబౌలి మార్గం లో వున్న షాపింగ్ మాల్స్ బయట పదుల సంఖ్యలో తోపుడు బళ్లు, కార్లు, ఇతర వాహనాలు గంటల తరబడి నిలిచి వుండడం వల్ల ఈ మార్గంలో ప్రయాణం సాగిం చాలంటేనే వాహనదారులకు నరకంగా వుంది. దీని తరువాత నగరంలోని రద్దీగా వుండే మార్గమైన అబిడ్స్ నుంచి బ్యాంక్ స్ట్రీట్ మీదుగా కోఠి వెళ్లే మార్గం. ఈ మార్గం లో ఫుట్‌పాత్ అంతా ఆయా ప్రాంతాల వ్యాపారుల ఆక్రమణలో వుండడం వల్ల పాదచారుల నడిచేందుకు దారి లేకుండా పోయింది. కోఠి నుంచి వుమెన్స్ కాలేజి బస్ స్టాప్ మార్గంలో ఒకవైపు ఫుట్‌పాత్ ఖాళీగా వుండగా రెండవ వైపు ఫుట్‌పాత్ వ్యాపారుల ఆక్రమణలో వుంది. అమీర్‌పేట్ చౌరస్తా గురించి చెప్పాలంటే చాంతాడంత అవుతుంది. ఈ మార్గంలో ఫుట్‌పాత్‌లను చిరు వ్యాపారులు ఆక్రమించి దర్జాగా వ్యాపారాలు సాగించడం వల్ల పాదచారులకు దారి లేకుండా పోయింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు ఇమ్లీబన్, జెబి స్, రేతీఫైల్ బస్ స్టేషన్ల గురించి కూడా చాలా చెప్పాల్సి వుంటుంది. ఈ ప్రాంతాలలో ఆటోలతో పాటు వ్యాపారుల హంగామా చూస్తుంటే పోలీసులు వున్నారా? అనిపిస్తుంది. ఇలాంటివి దాదాపు అన్ని చౌరస్తాలలో కనిపిస్తుంటాయి. ఇక నగరంలోని పేరొందిన గుడిమల్కాపూర్ పూల, కూరగాయల మార్కెట్ల బయట ఫుట్‌పాత్‌ల ఆక్రమణ ఒక మాఫియాగా మారింది. కొత్వాల్ ఆనంద్ గత అక్టోబర్ నెలలో కొత్తగా యాక్షన్ ప్లాన్ రూపొందిం చి దీని అమలుకు రోప్ అనే పేరు పెట్టారు. రోప్ అమలుకుగానూ నాలుగు నెలలుగా ట్రాఫిక్ పోలీసులు కష్ట పడుతున్నా రాజకీయ నేతల ఒత్తిళ్లు ఆయా ప్రాంతాలలో ఆక్రమణవల్ల పూర్తిగా ఫలితాలు రావడం లేదు.

**రాజకీయ ఒత్తిళ్లను ట్రాఫిక్ పోలీసులు ఇప్పుడైనా అధిగమించేనా:** ఇదిలావుండగా నగర పోలీసు విభాగంలో పనిచేస్తున్న పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా వుండడం తెలిసిందే. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో ఈ సమస్య మరింత ఎక్కువగా వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయా ప్రాంతాలలోని అక్రమ పార్కింగ్ కేంద్రాలతో పాటు ఫుట్‌పాత్‌ల ఆక్రమణల, తోపుడు బళ్ల ని ర్వహణ వెనుక స్థానిక రాజకీయ నేతల అండదండలు వున్నాయనడంలో అతిశయోక్తి లేదు. వీటిపై గతంలో కొందరు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులు కఠినంగా వ్యవహరిస్తే వారిని నెలల తరబడి విఆర్‌లో వుంచి పోస్టింగులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిన ఘటనలూ వున్నాయి. కొన్నిసార్లు నేతల ఒత్తిళ్ల వల్ల డిసిపి స్థాయి అధికారులు సైతం విఆర్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో దశాబ్దాలుగా తీరుతెన్ను లేకుండా వున్న ట్రాఫిక్‌కు చికిత్స చేసేందుకు ఉద్దేశించిన ఆపరేషన్ రోప్ మరింత పటిష్టంగా అమలు కావాల్సిన అవసరం వుంది. ఈ క్రమంలో రాజకీయ నేతల ఒత్తిళ్లను ట్రాఫిక్ పోలీసులు ఇప్పుడైనా అధికమిస్తారో...? లేదో...? చూడాల్సి వుంది.

# బిజెపి గూటికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి

## ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమక్షంలో చేరిక


పుష్పగుచ్ఛం అందిస్తున్న కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వేధింపులు భరించలేక తాను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన డా.భోగ శ్రావణి అనంతరం టిఆర్ఎస్ సభ్యత్వానికి,కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు.టిఆర్ఎస్ సభ్యత్వా నికి రాజీనామా చేసిన అనంతరం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్,హుజురాబాద్ ఎమ్మెల్యే,బిజెపి నేత ఈటల రాజేందర్లు భోగ శ్రావణి ఇంటికి వచ్చి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు.వారి ఆహ్వానం మేరకు భోగ శ్రావణిప్రవీణ్ బుధవారం ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ సమక్షంలో బిజెపిలో చేరి పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు.

**బిజెపిలో సైనికురాలిగా పనిచేస్తా: శ్రావణి:** బిజెపిలో ఒక సైనికురాలిగా పనిచేస్తానని బిజెపి చేరిన అనంతరం భోగ శ్రావణి అన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే అణచివేతకు గురై,కన్నీరు పెట్టుకొని తాను మున్సిపల్ చైర్పర్సన్ పదవికి,టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానన్నారు.తాను కన్నీటితో రాజీనామా చేసినప్పటికీ టిఆర్ఎస్ పార్టీ నుండి తనకు ఎలాంటి ఓదార్పు లభించలేదని, అయితే ఒక ఆడబిడ్డగా తనను అక్కున చేర్చుకున్న బిజెపి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.తనకు భరోసా కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్,ఎంపి ధర్మపురి అరవింద్,ఎమ్మెల్యే ఈటల రాజేందర్లకు కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల జిల్లాలో బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,మాజీ మంత్రి డికె అరుణ,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి,జగిత్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు,జగిత్యాల మున్సిపల్‌మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ ఉన్నారు.

# బాడ్మింటన్ ఆడుతూ పరమేష్ యాదవ్ మృతి



**హైదరాబాద్(తార్నాక), మార్చి 1 ప్రభాతవార్త:** లాలాపేట్‌లోని ప్రొ.జయశంకర్ స్టేడియంలో ఓ వ్యక్తి బాడ్మింటన్ ఆడుతూ ఆకస్మాత్తుగా గుండెపోటు రావడం తో అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ మధుసూదన్ కథనం ప్రకారం మల్కాజగిరి మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి పరమేష్ యాదవ్(38) ప్రతి రోజు లాలాపేట్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో బాడ్మింటన్ ఆడుతుంటాడు.అందులో భాగంగా రాత్రి కూడ బాడ్మింటన్ ఆడుతున్న సమయంలో అస్వాస్థ్యతకు గురై గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయాడు. దీంతో పోలీసులు విషయం తెలుసుకొని ఆసుపత్రికి తరలించినప్పటికి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. దీంతో పోలీసులు మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇండియన్ నేషనల్ మాథ్స్, సైన్స్ ఒలింపియాడ్స్‌లో విజయదుందుభి మోగించిన నారాయణ స్కూల్స్

## అత్యధికంగా 33 సెలక్షన్‌తో నారాయణ ఏకఛత్రాధిపత్యం

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** హెచ్‌బిసిఎస్ఇ, భారతప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఒరియెంటేషన్ కమ్ సెలక్షన్ క్యాంపు, ఇంటర్నేషనల్ మ్యాథమేటిక్ ఒలంపియాడ్ ట్రైనింగ్ క్యాంప్‌కి నారాయణ నుంచి అత్యధికంగా 33మంది విద్యార్థులు సెలక్షన్ సాధించారు. దేశ వ్యాప్తంగా జరిగిన ఈ పోటీలో మ్యాథ్స్ ఒలింపియాడ్‌కు 12 మంది, కెమిస్ట్రీ ఒలింపియాడ్‌కు 9 మంది, ఫిజిక్స్ ఒలింపియాడ్‌కు 5 గురు, సైన్స్ ఒలంపియాడ్ ఏడుగురు విద్యార్థులు తరువాత దశ అయిన ఒరియెంటేషన్ క్యాంపుకు అర్హత సాధించారని నారాయణ విద్యా సంస్థల ఎండి డా.సింధూర నారాయణ, శరణి నారాయణ పేర్కొన్నారు. సైన్స్ ఒలింపియాడ్ తెలంగాణ నుంచి ఒరియెంటేషన్ కం సెలక్షన్ క్యాంప్‌కి ఒకే విద్యార్థి, సెలక్టవ్వగా, ఆ ఒక్కరూ నారాయణ విద్యార్థి కావడం గమనార్హం. సైన్స్ ఒలంపియాడ్ ఏపి నుంచి ఒరియెంటేషన్ కమ్ సెలక్షన్ క్యాంప్‌కి ఒకే ఒక విద్యార్థి సెలక్టవ్వగా, ఆ ఒక్కరూ నారాయణ విద్యార్థి కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. సాతించియాలో నారాయణ స్కూల్ తప్ప మరే ఇతర స్కూల్ ఇంతటి అత్యద్భుత విజయం సాధించలేమన్నారు. రాష్ట్ర స్థాయిలో అయినా జాతీయ స్థాయిలో అయినా పోటీపరీక్షలైనా నెంబర్ స్థానాన్ని నారాయణ విద్యార్థులు కైవసం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్కూల్ స్థాయి పోటీ పరీక్షల్లో విజయం కోసం ప్రత్యేకంగా సిఒ స్పార్క్ ఒలంపియాడ్ ఈ టెక్నో,మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌తో శిక్షణ అందిస్తున్నామన్నారు.ఈ ప్రోగ్రాప్స్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్‌ను రూపొందించామన్నారు. అంతేకాకుండా ఇలాంటి అద్భుత ఫలితాలుసాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, విజయాలపై పాటుపడుతున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# క్వారీల పేరుతో కెసిఆర్ కుటుంబం ఇసుక దోపిడీ

## ఇదే తంతు కొనసాగితే ఈ ప్రాంతం ఎడారిగా మారుతుంది: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఇసుక క్వారీల పేరుతో కేసీఆర్ కుటుంబం ఇసుకను దోపిడి చేస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. హాథ్ సే హాత్ భారత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం జమ్మికుంట మండలంలోని తనుగుల, శంఖునిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీలో అక్రమ ఇసుక క్వారీలను టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇసుక క్వారీల పేరుతో సిఎం కేసీఆర్ కుటుంబం ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, ఒకే పర్మిషన్ మీద నాలుగు క్వారీలను నడిపిస్తూ ఇసుక తరలిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడిని ప్రజలకు చూపెట్టడానికి ఇక్కడకు వచ్చానని తెలిపారు. అక్రమ ఇసుక తరలించి కోట్లు కుడబెడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జేసిబిలు వాడి అక్రమ ఇసుక తరలిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులను అడుగుదామంటే ఒక్క అధికారి అందుబాటులో లేడన్నారు. ఇక్కడ మొత్తం ప్రైవేటు సామ్రాజ్యంగా మారి అక్రమ ఇసుక తరలిస్తున్నారని అక్రమ ఇసుకపై ఫిర్యాదులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసి దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. మానేరు వాగులో ఈ రకంగా ఇసుక తీస్తే రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉందన్నారు. ఇసుక మాఫియాలో కేసీఆర్ కుటుంబం భాగస్వామ్యం ఉందన్నారు. ఇంత అక్ర మంగా ఇసుక తరలిస్తున్న ఈ మాఫియా కేసీఆర్ కుటుంబానికి చెందిన జోగినపల్లి సంతోష్ రావు, జోగినిపల్లి రవీందర్ రావు అక్ర మంగా ఇసుక తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎంపి బండి సంజయ్ కుమార్ ఏం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే, ఎంపిలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇసుక దోపిడిని ప్రజలకు చూపించి కోర్టుకు వెళ్ళి అక్రమ క్వారీలను మూసేసి వరకు పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. అక్రమ గ్రానైట్, ఇసుక మైనింగ్ వ్యాపారం కేసీఆర్ కుటుంబానికి ఆదాయ వనరుగా మారిందన్నారు. ఇసుక మాఫియా వల్లనే కాళేశ్వరం కొట్టుకు పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పాదయాత్ర కొత్త కాదని, మా పాద యాత్ర వల్ల కేసీఆర్ కుర్చీ కదులుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీపై టిఆర్ఎస్ పార్టీ దాడులు చేస్తుందని. దాడులు చేసి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దాడులకు భయపడదని, తప్పకుండా ప్రజా సమస్యలపై పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఇంగిలే రామారావు, మొలుగూరి సదయ్య, ఎండి సజ్జత్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉమెన్స్‌డేన దేశ మహిళలకు మోడీ కానుక ఇదేనా?



## ఎన్నికలు అయిపోగానే సిలిండర్ ధరలు పెంచడం ఆనవాయితీగా మారింది

## పెరిగిన గ్యాస్ ధరలపై 3న రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు

## మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి1:** తాజాగా కేంద్ర ప్రభుత్వం భారీగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మండిపడ్డారు. గృహ అవసరాల సిలిండర్ ధరను రూ.50,కమర్షియల్ సిలిండర్ ధర రూ.350మేర భారీగా కేంద్రం పెంచిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రతిసారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే ఇంత భారీగా సిలిండర్ ధరను పెంచడం దారుణమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేసేందుకు పార్టీ నేతలను సన్నద్ధం చేశారు. ఈ మేరకు బుధవారం బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. శుక్రవారంనాడు అన్ని నియోజకవర్గ,పట్టణ, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ సిలిండర్ ధరల పెంపుపైన నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎక్కడివారక్కడ వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన కానుకనా ఈ సిలిండర్ ధరల పెంపు అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం రాక ముందు రూ.400 ఉన్న సిలిండర్ ధర ఈరోజు రూ.1160ని దాటి రూ.1200లకు చేరుకుందన్నారు. పెరుగుతున్న సిలిండర్ ధరలతో ప్రజలకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న సిలిండర్ ధరలపైన, నిత్యావసర సరకుల పెరుగుదులపైన ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం ఉందన్నారు. ఈ ధరల పెరుగుదల వలన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల కష్టాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే మాదిరిగా... కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ధరలను పెంచుతున్న తీరును స్థానికంగా మీడియా ద్వారా ప్రజలకు చేరేలా చూడాలని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. ఒకవైపు ఉజ్వల స్కీం పేరుతో మాయమాటలు చెప్పిన బిజెపి ప్రభుత్వం ఈరోజు భారీగా సిలిండర్ ధరలను పెంచుతున్నదని, వారిని సిలిండర్‌కు దూరం చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా అడ్డగోలుగా సిలిండర్ ధరలను పెంచకుండా పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయండి

## ఆహ్వానించిన శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్

**తడ, మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని అక్కడి ఉన్నతాధికారులు బుధవారం కోరారు. తడకు సమీపంలోని శ్రీసిటీ సెజ్‌ను శ్రీలంక డిప్యూటి హైకమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ సందర్శిం చారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో ఆయన ముఖాముఖి చర్చలు జరిపారు. చెన్నైలోని శ్రీలంక డిప్యూటి హైకమిషనర్‌తో పాటు వచ్చిన బృందం శ్రీసిటీ మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతా వరణాన్ని నేరుగా పరిశీలించి ప్రశంసించారు. శ్రీలంకకు చెందిన ఎవర్టెన్ టి పరిశ్రమను సందర్శించారు. అక్కడి టీ ఉత్పత్తులు కార్మికుల పని తీరును స్వయంగా తెలుసుకున్నారు. మేకిన్ ఇండియా తరహాలో మేకిన్ శ్రీలంక అభివృద్ధికి తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా చెప్పారు. శ్రీలంకలో పెట్టుబడి అవకాశాలు, ఇతర ప్రయోజనాల గురించి వివరించారు. ఏళ్ల తరబడి భారత్‌తో తమకున్న బలమైన అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఇరు దేశాల వ్యాపార బంధం మరింత పటిష్టం చేసుకోవడానికి పరస్పర సహకారం ఎంతైనా అవసరమన్నారు. శ్రీలంకలో శ్రీసిటీ మోడల్ ఇండస్ట్రియల్ సిటీని ఏర్పాటు చేయాలంటూ శ్రీసిటీ ఎండీకి ఆయన ఆహ్వానం పలికారు. శ్రీసిటీ సందర్శనకు వచ్చినం దుకు శ్రీలంక అధికారులకు రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపి దీనిని తామెంతో గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు. ఈ పర్యటన ఫలితంగా ఇరు దేశాల వ్యాపార సంబంధాలు మరింత పటిష్ట మవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటి హైకమిషనర్‌కు శ్రీసిటీ తరపున జ్ఞాపికను అందజేశారు.

# గణనాధుని దర్శించిన ట్రావెన్‌కోర్ రాజమాత

**కాణిపాకం, మార్చి 1 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రం తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి బుధవారం రాత్రి సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవర సిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయాల జీర్ణోద్ధరణ, సనాతన ధర్మం విషయంపై విశేష కృషి చేసిన ట్రావెన్‌కోర్ రాజమాతను గురువారం తిరుపతిలో సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ ఆధ్వర్యంలో సనాతన ధర్మ భారతి పురస్కారంతో సత్కరించనున్నారు. ఈసందర్భంగా తిరుపతి విచ్చేసిన రాజమాత బుధవారం రాత్రి కాణిపాకం చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రాజమాతకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు ఆధ్వర్యంలో ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చ కులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. అనంతరం రాజమాత ఆలయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా రాజమాత గౌరీ లక్ష్మీబాయి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు వేద మండపంలో వేదాశీర్వచనం చేయగా ఎమ్మెల్యే బాబు, ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంక టేశులు స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, సేవ్ టెంపుల్ సభ్యులు, గాయకుడు గజల్ శ్రీనివాస్, ఆలయఎఇఇ విద్యా సాగర్ రెడ్డి,సూపరెండెంట్లు శ్రీనివాస్, కోదండపాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**ఆలయానికి గజరాజుని అందించేందుకు కృషిచేస్తా: రాజమాత బి** కాణిపాకం దేవస్థానంకు గజరాజుని అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తిరువనంతపురం ట్రావెన్ కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి హామీఇచ్చారు. ఆలయానికి గజరాజును అందించాలని ఆలయ దర్శనార్థం విచ్చేసినరాజమాతకు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఒ వెంకటేశులు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

# గిరిజనుల రిజర్వేషన్లు ఎత్తివేతకు కేంద్రం కుట్ర

## కార్పొరేట్ల చేతిల్లోనే దేశ సంపద.. గిరిజన ద్రోహి మోడీ, ప్రజలకు ఇచ్చిన హామీలను కెసిఆర్ అమలు చేయాలి: ఎంపి బృందాకరత్



బుధవారం మిర్యాలగూడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి బృందాకరత్, చిత్రంలో రంగారెడ్డి సభకు హాజరైన ప్రజానీకం

**మిర్యాలగూడ క్రైం,మార్చి 1 ప్రభాతవార్త :** కార్మికులు, కర్షకులు శ్రమించిన వచ్చిన అదాయంతో అదానీ, మోడీ ద్వయం దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమరంగానికి గాలికి వదిలేసిందని మాజీ ఎంపి, అదివాసి అధికార్ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం నల్లగొండజిల్లా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమె మాట్లాడుతూ మోడి బుల్డోజర్ రాజకీయాన్ని అడ్డుకుంటామని, మోడి పతనం మిర్యాలగూడ సభ నుండి ప్రారంభమైందన్నారు. గిరిజన సంక్షేమంలో కోత విధించి గిరిజనుల సంక్షేమం కొరకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందన్నారు. దేశ జనాభాలో 8.6 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 2.7శాతం నిధులు మాత్రమే బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం, గిరిజన ఉపప్రణాళికను తొలగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేదలకు పనులు కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర కుట్ర చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని, అందులో భాగంగానే ఇన్సూరెన్స్ కంపెనీల్లో అదాని కంపెనీల షేర్లతో అర్థిక వ్యవస్థ నీరుగారిపోయిందన్నారు. దేశంలో ధరలు అకాశాన్నంటాయని, వాటిని తగ్గించకపోవడంతో కనీసం నిత్యావసర సరుకులు, గ్యాస్‌ను కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు రాయితీపై అహార పదార్థాలు అందించే రేషన్‌షాపులను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలయ్యారని, అటవీ హక్కుల్లో భాగంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమిని అర్హులైన రైతులకు అందిస్తామన్న ప్రకటన వాస్తవవిరుద్ధంగా ఉందని, అందుకు అసెంబ్లీ సాక్షిగా 11.5లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తామనడం శోచనీయమన్నారు. గిరిజన యూనివర్సిటీని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలోనిది కానప్పటికీ వారిని మభ్యపెట్టేందుకు జిఒల నాటకం అడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు పార్టీకి అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న సమరశీల ఉద్యమాలకు బాటసగా నిలువాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటుబ్యాంక్‌కుగా చూస్తున్నాయని, గిరిజనుల అభ్యున్నతికి అయా ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ మాట్లాడుతూ మోడి, కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వాలు గిరిజనులు విద్య,ఉద్యోగరంగాల్లో సరైన అవకాశం కల్పించడం లేదన్నారు. అయా ప్రభుత్వాల విధానాల వల్ల దేశంలో దనికులు, పేదల మధ్య అంతరం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి , గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీరాంనాయక్, ఉపాధ్యక్షులు దీరావత్ రవినాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వివిధ సంఘాల నాయకులు బండా శ్రీశైలం, పాలగుడు ప్రభావతి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, పాలడుగు నాగార్జున, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ, సయ్యద్ హాసం, వీరేపల్లి వెంకటేశ్వర్లు , వరలక్ష్మి, మల్లు గౌతమ్‌రెడ్డి, మంగారెడ్డి , అంజద్, వినోద్‌నాయక్, రెమడాల పరుశురాములు, శ్రీను, సైదులు, అయూబ్‌ఖాన్, తిరుపతి రాంమూర్తి, చౌగాని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా యేటా 15లక్షల మంది గుండెపోటుతో మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి1:** అప్పటిదాకా ఆడుతూ పాడుతూ ఉన్నవారు క్షణంలో కుప్పకూలుతున్నారు. రెప్పపాటులోనే ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. దీనికి కారణం కార్డియాక్ అరెస్ట్, దేశ వ్యాప్తంగా ఏటా 15లక్షల మంది గుండెపోటు వల్ల చనిపోతున్నట్లు అధికారిక నివేదికలు స్పష్టం చేశాయి. గుండెపోటు వల్ల రోజుకు సగటున 4వేల మందిచనిపోతున్నారు. కోవిడ్ తర్వాత ఈ ఘటనలు మరింత పెరిగాయి.

# ఎస్సీ హాస్టల్ ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారం

## ఎపి మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం, మార్చి1, ప్రభాతవార్త:** పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టళ్లలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు ఏళ్ల తరబడి ఎదుర్కొం టున్న వేతన సమస్యను పరిష్కరించినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఇకపై వారి వేతనాలు సకా లంలో అందు కొనేలా ఔట్ సోర్సింగ్ కార్పో రేషన్(ఆప్కాస్)కు వారి సేవలను అనుసంధానం చేశామన్నారు. గతంలో ప్రైవేటు సంస్థల ద్వారా చెల్లించడం వల్ల ఆలస్య మైందన్నారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి ఆమోద ముద్ర వేశారన్నారు.

ప్రస్తుతం ఆప్కాస్‌కు అనుసంధానం చేసిన 411 మంది పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టల్ ఉద్యోగులలో 37 మంది శ్రీకాకుళం, 52 మంది విజయనగరం, 17 మంది విశాఖపట్నం, 120 మంది తూర్పు గోదావరి, 82 మంది కృష్ణా, 62 మందిని ప్రకాశం, 41 మందిని అనంతపురం జిల్లాకు చెందిన హాస్టళ్లలకు కేటాయిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

వార్త


అర్హత లేనివారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# కల్తీకి 'కాపలా'దారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది ఒంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకపెద్దలు అనుసరిస్తున్న తీరు. ప్రజా సంక్షేమమని పదేపదే చెప్పుకునే పెద్దలకు కల్తీవల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు, నష్టాలు గూర్చి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులవుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు యేళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు వీడుస్తున్నారు. ఈ కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితినుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అంతే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అదీ అనకుండా అంతా కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగర శివారులో పిల్లలు తినేచాక్లెట్లు, బిస్కెట్లేకాక కాలం చెల్లిన మందులు, సబ్బులు, షాంపోలు వంటివాటిని రీప్యాకింగ్ చేసి ఎక్స్‌పయిరీ డేట్‌లు మార్చి అమ్ముకుంటున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సాధారణంగా ఎక్స్‌పైరీ అయిన వస్తువులను ధ్వంసంచేయడానికి కంపెనీలకు ఒక ప్రక్రియ ఉంటుంది. కొన్ని సంస్థలు వాటిని చెత్తగా మార్చివేయడమో లేక దగ్ధం చేయడమో చేస్తాయి. ఇంకొన్ని పేరుమోసిన కంపెనీలు కాలంచెల్లిన వస్తువులను ధ్వంసం చేయడానికి ప్రత్యేకంగా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుంటాయి. ఇలా కాలంచెల్లిన వస్తువులను కొందరు దళారులు ధ్వంసం చేయకుండా దారిమళ్లించి ఈ నకిలీ వ్యాపారు లకు ఒక వ్యూహం ప్రకారం అందచేస్తున్నారు. నగర శివారులోని బోడుప్పల్‌లో ఒక భవనాన్ని అద్దెకు తీసుకొని రహస్యంగా ఈ నకిలీదందా గత రెండేళ్లుగా సాగిస్తున్నట్లు తెలిసింది. ఎక్స్‌పయిరీ అయిన వస్తువులను అవి ఏ దశలో ఉన్నా కొత్తగా రీప్యాకింగ్ చేసి తాజాగా ఎక్స్‌పయిరీ తేదీలతో లేబుల్స్ అంటించి మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. ఇలావీరు దాదాపు రెండువందలకు పైగా వస్తువులను ఈ నకిలీ వ్యాపారం ద్వారా మార్కెట్లో కి పంపినట్లు ప్రాథమిక దర్యాప్తును బట్టి తెలుస్తున్నది. ఈ కల్తీ,కాలం చెల్లిన తినుబండారాలు, మందుల ద్వారా ఎన్ని లక్షల మంది వ్యాధులబారిన పడ్డారో చెప్పలేం. పోలీసులకు సమాచారం అందడంతో మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే ఈ కల్తీని అరికట్టేందుకు నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణా ప్రజాధనాన్ని తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారో అర్థంకాదు. కల్తీ,నాసిరకం వస్తువులు ఇంత ప్రమాదకరంగా మారుతున్నా అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోయారేమోననిపిస్తున్నది. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరొకపక్క దీన్ని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. కల్తీ, నాసిరకాన్ని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీళ్లు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీ లేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ తయారీ రహస్యమేమోకానీ అమ్మకాలు మాత్రం బహిరంగంగానే జరుగుతున్నాయి. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లో చివరకు కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ వ్యాపారం నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ప్రస్తుతం దొరికిన ముఠా కూడా హైదరాబాద్ నగర శివారులో బోడుప్పల్‌లో పట్టుబడడం గమనార్హం. ఇక నూనెల్లో జరుగుతున్న కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. పాలల్లో కల్తీ మానవ జీవనాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఏస్థాయి వరకు వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. చివరకు ప్రాణభిక్షపెట్టే మందులు అటూ ఇటూ అయినా ప్రాణాలను కబళిస్తాయని తెలిసి కూడా కాలం చెల్లిన వాటిని మార్కెట్లోకి పంపుతున్నారంటే ఏమనుకోవాలి? ఇవన్నీ పాలకులకు తెలియందికావు. కొందరు అవినీతి అధికారులే ఈకల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులుగా వ్యవహరించడం దురదృష్టకరం.ఇప్పటికైనా పాలకులు కల్తీవిషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మనిషి మనుగడకే ప్రమాదకరంగా మారే అవకాశాలున్నాయి.

పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.



జె.హావెస్

మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో మంచివాళ్లు అని, నచ్చనివాళ్లు దేనిలోనూ మంచివారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు.



హాలిఫాక్స్

## ప్రజావాక్కు



### రైతులు సంతోషంగా లేరు!

రాష్ట్రంలోగతనాలుగేళ్లుగా కరవుమాట లేదంటూ ముఖ్యమంత్రి అదేదో తన గొప్పతనంగా చెప్పుకోవడం సిగ్గుచేటు. విస్తారంగా వర్షాలు కురిసినమాట యదార్థం.ఒక్క మనరాష్ట్రంలోనే కాదు, వర్షాలు దేశమంతా సమృద్ధిగా కురిశాయి. అయినా రాష్ట్రంలో రైతుల రుణభారం పెరిగింది. రైతుల ఆత్మహత్యలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధరలు లేక రైతులు భూములు బీడు పెడుతున్నారు. పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే ఉండిపోయింది. ఉల్లి రైతులకు కన్నీరు మిగిలింది. పత్తి, మిర్చి వంటి పంటలు అధిక వర్షాలకు పూర్తిగాదెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. సాగునీటి వనరులు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.రాయలసీమ రైతులపరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వ్యవసాయ పంప్‌సెట్లకు విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు ఎండిపోతున్న వార్తలు వస్తున్నాయి. అయినా ముఖ్యమంత్రి బడాయి కబుర్లు చెప్పడం సిగ్గుచేటు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నిర్లక్ష్య ధోరణి

మెడికో విద్యార్థి మరణం లక్షలాది గిరిజన కుటుంబాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంది. మా పట్ల ఇంత వివక్ష ఎందుకు అని అశేష గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఆవేదన చెందుతున్న దురదృష్టకర పరిణామాలు ఇప్పుడు మనదేశంలో తలెత్తడం బాధాకరం. మన 21వ శతాబ్దంలో పయనిస్తూ అశేష శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నా, దళితులు, మైనార్టీలు, గిరిజనుల పట్ల వివక్షతా భావం నుండి బయటపడలేకపోవడం నిజంగా సిగ్గుచేటు. సీనియర్ వైద్య విద్యార్థి వేధింపులుభరించలేక మెడికోవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డ పరిస్థితులు, కన్నవారి మానసిక వేదన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవిస్తోంది. తమబిడ్డను వేధిస్తున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే కాలేజీ యాజమాన్యం సరైనరీతిలో స్పందించి ఉంటే ఇటువంటి దురదృష్టకర పరిస్థితి వచ్చేది కాదన్నది విస్పష్టం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగుల కాలనీలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు గృహ వసతి కోసం ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వికలాంగుల కోసం కాలనీలు ఏర్పాటు చేయాలి. వారికి ఆ కాలనీలలో తగిన వసతిసౌకర్యాలుకల్పించాలి. వికలాంగుల గృహవసతి కోసం తెలంగాణ ప్రభుత్వంకృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆరిపోతున్న విద్యా దీపాలు

ఉజ్వల భవితకు బాటలు వేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాల్సిన విద్యాదీపాలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల్సిన భావిపౌరుల బలవన్మరణాలకు పాల్పడుతూ కన్నవారి కలలను చిదిమేస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. మానసికఒత్తిళ్లు,అభద్రతాభావం ఆత్మనూన్యత, వ్యసనాలు, తోటివిద్యార్థుల హేళనలతో కుంగిపోతూ క్షణికావేశానికి గురై విలువైన జీవితాలను తృణప్రాయంగా పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ఒత్తిడిని తట్టుకునేలా తమ పిల్లలను తీర్చిదిద్దాలి. మార్కులు, ర్యాంకుల లక్ష్యాలను నిర్దేశించకూడదు. పాఠ్యప్రణాళికలో క్రీడలు, యోగ, సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి చేయాలి. వీటి ద్వారా విద్యార్థులకు చదువులఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. విద్యాలయాలలో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటుతో బలవన్మరణాలు నివారించవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విషసంస్కృతి

మానవ సమాజంలో అతిజుగుప్సాకరమైన,హేయమైన తెగులు ఒకటి ప్రవేశించింది. అది విషపూరితమైన కలుపు మొక్కలా మొలకెత్తింది.దానినుండి ఉత్పత్తి అయ్యే విషవాయువులు గగనతలం నుండి భూమిపైకి దూసుకురావడం దిగ్భ్రాంతికి కలుగచేస్తుంది. సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తోంది. తోటి స్త్రీ ప్రయాణికురాలిపై మదమెక్కినమగజాతికి చెందిన దుష్టులు, దుర్మార్గులు నీచాతినీచంగా మూత్రవిసర్జన చేయడం నైతికంగా సమాజం ఎంత భ్రష్టుపట్టిపోయిందో సూచించింది. ఆ నీచున్ని నేరగాళ్లను తక్షణం కఠినంగా శిక్షించకుండా ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఆ నేరాలు మద్యం మత్తులో జరిగినవేనంటూ చెప్పడం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకుంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లే అవుతుంది.

-బి.ఎన్. సత్యనారాయణ, హైదరాబాద్

### మనోహార్ వ్యాఖ్యలు సరికాదు!

ముఖ్యమంత్రి తాడేపల్లి నుంచి తెనాలికి హెలికాప్టర్‌లో ప్రయాణించడాన్ని జనసేననేత నాదెండ్ల మనోహార్ తప్పు పట్టడం సరికాదు. ఎందుకంటే రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. ముఖ్యమంత్రికి నడుం నొప్పివంటి ఆరోగ్య సమస్యలుఉండి ఉండవచ్చు.ఆపైన కాన్వాయికి కిరాయి వాహనాల సమస్య కూడా ఉంది. భద్రతా కారణాలు మరో సమస్య. దారి పొడవునా చెట్లన్నీ నరకాలన్నా పెద్దపని. ఈ కారణాలతో వారు హెలికాప్టర్‌లో ప్రయాణం చేయడమే ఉత్తమం.

-జి.ఆర్. కృష్ణ, ఏలూరు

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామీణ నిరుద్యోగాన్ని నివారించలేరా?

గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరి గిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదా యక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధా నంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధ మైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి

భారతదేశంలో గ్రామీణ జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలు ఆచారా వ్యవహారాలు పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తున్న విధానమే! భారతీయ గ్రామీణ జీవన విధానం స్వయం పోషక ఆర్థిక వ్యవస్థతో కూడుకున్న జీవన విధానంగా పేర్కొనబడిన విషయాన్ని ఒకసారి చరిత్ర పుటలు తిరిగేస్తే బట్టబయలు అవుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలకు యేడాదికి వంద రోజుల పని కల్పించడం ద్వారా సామాజిక ఆహార భద్రతను పెంపొందించడం వంటి సమున్నత లక్ష్యాలతో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది. దీన్ని క్రమంగా నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఉపాధి హామీ పథకం కింద దేశంలో గత ఆరేళ్లుగా కూలీలకు యేటా సగటున 50 రోజుల కంటే తక్కువగా పని దక్కుతుంది. ఈ సమాచారాన్ని ఇటీవల పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వమే వెల్లడించింది. దీన్ని బట్టి దేశంలో ఈపథకం అమలు ఎలాఉందో అర్థం అవుతుంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యంత ప్రభావిత పథకాల్లో ఒకటిగా ఉపాధి హామీకి లభించింది. క్రితం అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా యేటా దాదాపు 16 కోట్ల మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. పథకం పరిధి, విస్తరించడం వల్ల బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్లు ప్రతి సంవత్సరం వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు తర్వాత గ్రామీణ భారతంలో గణనీయమైన మార్పువచ్చింది. లబ్ధిదారుల్లో 90 శాతానికిపైగా షెడ్యూలు కులాలు,షెడ్యూల్ తెగలు, వెనుకబడిన వర్గాల వారున్నారు. అయితే గ్రామీణ పేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రామీణ ప్రాంతవాసులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం 2022-23 వార్షిక బడ్జెట్లో పథకానికి రూ.73వేల కోట్లను కేటాయించింది. సవరించిన అంచనాల్లో అది 89 కోట్లకు దాటింది. అంతకుముందు బడ్జెట్లో రూ.73వేల కోట్లు ప్రకటించారు. ఈ సంవత్సరం వార్షిక బడ్జెట్లో నెరటితో పోలిస్తే నిధులను బారుగా తగ్గించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సౌలభ్యం కోసం రూ.151 కోట్లతో ధాన్యం ఆరబోతకు కల్లాలను నిర్మించింది. దానికి కేంద్రం అనుమతించలేదు. ఈ నిధులను తెలంగాణ నుంచి రికవరీ చేయాలని నోటీసులు కూడా ఇచ్చింది. దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. వాస్తవానికి ఉపాధి హామీ పథకం కింద తీర ప్రాంతాల్లో చేపలను ఆరబెట్టేందుకు కల్లాలు నిర్మాణాలు జరుగుతాయి. కేంద్రం వాటిని వ్యతిరేకించడం విమర్శలకు దారితీసింది. ఎన్డీయే ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత యూపిఏ సర్కారు అమలు పరిచిన పథకాల ప్రాధాన్యతను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో తనదైన ముద్రను చాటేందుకు మార్పులు, చేర్పులు చేపట్టే కొత్త కొత్త నిబంధనలు తెస్తున్నట్లు నిపుణులు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ పథకం 100 రోజుల పనులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ 2021-22లో సగటున 50 రోజులు, 2021లో 52 రోజులు మాత్రమే పని దక్కింది. దీన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. గ్రామీణ నిరుద్యోగం రేటు 9.6 శాతం కాగా పట్టణ ప్రాంత నిరుద్యోగం రేటు 7.7 శాతం, భారతదేశంలో నిరుద్యోగం రేటు ఎనిమిది శాతానికి చేరుకుంది. యేడేళ్ల కాలంలో యువత సగటు నిరుద్యోగం 42.6 శాతం. ప్రస్తుతం యువతలో నిరుద్యోగం రేటు 34 శాతం ఉన్నట్లు



సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ధృవీకరించింది. తను కూర్చున్న చోటనే తిండి దొరకాలని ఆలోచనతో ఆధునిక సమాజం ఉంది.అయితే కూర్చుని తింటే కొండలైనా కరిగిపోతాయి అన్నది సామెత కాదు అక్షరాల నిజం. ఎందుకంటే ఒకసారి భారతీయ జీవన విధానాన్ని ముఖ్యంగా గ్రామీణ ఆర్థికవ్యవస్థ కుప్పకూ పోవడానికి కారణం వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంప్రదాయక జీవన వ్యవస్థ, స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక, ఆధునిక పనిముట్లు గ్రామీణ ప్రాంతాలకు చేరడం గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా నమ్ముకొని జీవనం సాగిస్తున్న కులవృత్తులు కనుమరుగైపోతున్నాయి. కాబట్టి గ్రామీణ యువత సాంప్రదాయక విధానాలను వీడి ఆధునిక జీవన విధానానికి అలవాటుపడడంతో ఉద్యోగఅవకాశాల కోసం వెతుకులాట మొదలయింది. భారతీయ జనభా 135 కోట్లకు చేరిందని ప్రభుత్వ లెక్కలు ధ్రువీకరిస్తున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం సాంప్రదాయక, సాంకేతిక, వైద్యవిద్యను అభ్యసించి డిగ్రీలు చేతో పట్టుకొని బయటకి వస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతను ఉద్యోగాలవైపు మళ్లించడానికి ప్రభుత్వం వద్ద మంత్రదండం లేదని చెప్తుంది. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వరంగ సంస్థలు,ప్రైవేట్‌రంగ సంస్థలు, కార్పొరేట్ సెక్టార్లో ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఎగబాకడం గమనించదగ్గ విషయం. చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా అడుగులు వేయకపోవడం గ్రామీణ నిరుద్యోగం, ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థనువిచ్ఛిన్నం చేసే విధంగా పెట్టుబడిదారీ పారిశ్రామిక విధానం ముందుకు వచ్చిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందనే చెప్పాలి.ఒక్కమాటల్లో చెప్పాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం రంగంతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయంతో కుటీర పరిశ్రమలు, కులవృత్తులు, వారి జీవనాధారం ముడిపడి ఉంటుంది. అయితే గ్రామాలలో వ్యవసాయరంగం పూర్తిగా విచ్ఛిన్న మైపోయిందని చెప్పాలి. ఇందుకు ప్రధానమైన కారణం ఏమిటంటే పట్టణాలకు ఇరువైపుల ఉన్న భూములలో స్థిరాస్థి పెట్టుబడిదారులు వ్యవసాయ భూములను స్థిరాస్తి భూములుగా మార్చడం వల్ల లక్షలాది గ్రామీణ యువత ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్లాడుతున్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించే విధంగా తగుచర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా తగు ప్రణాళికలు రూపొందించడం లేదు.పెరుగుతున్న నిరుద్యోగం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా ఆలోచించకపోవడం దురదృష్టకరం.ఇప్పటికే చాలామంది యువకులు పట్టణాలలో రోజూ కూలికోసం అడ్డాల మీదకిపోయి పనికోసం ఎదురుచూస్తున్న విషయాన్ని ఒకసారి గమనించాలి. వీరందరూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన నిరుద్యోగులని స్పష్టమవుతుంది. 2019 లో సంభవించిన కొవిడ్‌కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది.పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక్కసారిగా తమ పరిశ్రమలను, వాణిజ్య కార్యక్రమాలను మూసివేయడంతో కోట్లాది జనం నిరుద్యోగంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఆదుకున్నరంగం ఏదైనా ఉన్నదంటే అది ఒక వ్యవసాయ రంగం మాత్రమేనని చెప్పడానికి అవకాశం ఉంది. కానీ వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేసే దిశగా ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్ పేరిట వేలాదిఎకరాలను స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) భూములుగా మార్చడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది. అసలే దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం కుంటుపడుతుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరిగిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదాయక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధానంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# విద్యుత్ కోతలతో రైతులకు కష్టాలు!

ఆళవందార్ వేణు మాధవ్

రానున్న నెలల్లో యూనిట్‌కు 50 రూపాయలకు విద్యుత్ అమ్ముకునే స్వతంత్రం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఇచ్చింది. దిగుమతి చేసుకున్న బొగ్గు, సహజవాయువు లేదా నాఫ్తా ఉపయోగించి విద్యుత్‌ఉత్పత్తి చేసే కంపెనీలు యూనిట్‌కు 50 రూపాయల వరకు విద్యుత్‌ను విక్రయించడానికి అనుమతించబడ్డాయి. గతేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కరెంటు కష్టాలు తప్పడం లేదు. పంజాబ్‌లోని రైతులు తమ పొలాలకు నీరందచడానికి తమకు కావలసిన కరెంటు రావడం లేదని ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు.ఏప్రిల్ 2023 నాటికి విద్యుత్ అవసరాలు దాదాపు 200,000 మెగావాట్ల నుండి 230000 మెగావాట్లకు 15పెరుగుతాయని ప్రభుత్వ సొంత అంచనాలుచూపిస్తున్నాయి. వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోటు లేకుండా చూసేందుకు మార్చి 16 నుంచి జూన్ 15వరకు పూర్తి సామర్థ్యంతో నడపాలని విద్యుత్ మంత్రిత్వశాఖ ఇప్పటికే 15దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లను కోరింది. ఈ ప్లాంట్లు చాలా తక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరకారణంగా ఉత్పత్తికి అధిక వ్యయం కారణమవుతుంది. ప్రభుత్వ యాజమాన్యంలోని పంపిణీ సంస్థలతో దీర్ఘకాలిక స్థిరధరల సరఫరా ఒప్పందాలను కుదుర్చుకున్నందున వారు పూర్తిసామర్థ్యంతో అమలు చేయడానికి నిరాకరించారు. గత యేడాది కరెంటు కొరత ఏర్పడినప్పుడు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్ఛేంజ్‌లో యూనిట్‌కు రూ.20 కొనుగోలు చేశారు.ఐఇఎక్స్ అనేది ప్రతిరోజూ శక్తిని విక్రయించే, కొనుగోలు చేసే వేదిక. సరఫరా, డిమాండ్ ఆధారంగా ధరలు నిర్ణయించబడతాయి. విద్యుత్ సంస్థల లాభదాయకతకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఇఐఎక్స్‌లో విక్రయించే గరిష్టధర విద్యుత్‌ను రూ.12గా నిర్ణయించవలసి వచ్చింది. ఇప్పుడు ధరల పరిమితిని రూ.50కి పెంచడం ద్వారా విద్యుత్ కొరతను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, వినియోగదారునికి లాభదాయకుడిని దోపిడీ చేయడానికి ఈ విద్యుత్ కంపెనీలకు ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చినట్లయింది. అలాగే విద్యుత్ మంత్రిత్వశాఖ కూడా ప్రభుత్వ యాజమాన్యంలోని అలాగే ప్రైవేట్ థర్మల్‌పవర్ ప్లాంట్‌లకు బొగ్గు కొరతను తీర్చడానికి దేశీయ బొగ్గుతో ఆరుశాతం చొప్పున కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఆదేశించింది.ఇది ఇతర దేశాల్లో బొగ్గు గనులను కలిగి ఉన్న కార్పొరేట్ గ్రూపులకు మళ్లీ ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద బొగ్గు నిల్వలు భారత్‌లో ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తికి యేటా బొగ్గు కొరత ఎందుకు ఏర్పడాలి? దేశంలో అత్యధికంగా బొగ్గును రెండు ప్రభుత్వరంగ సంస్థలు కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్త బొగ్గు గనులను ఉత్పత్తి చేయడం, బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఈ రెండు కంపెనీలకు గొప్ప అనుభవం ఉంది. వారిని ప్రోత్సహించి, వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి వనరులను అందించడానికి బదులుగా ప్రభుత్వాలు ప్రైవేట్ బొగ్గు గనుల అభివృద్ధి, ఉత్పత్తిపై దృష్టి సారించాయి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ రెండూ తమ బొగ్గు బ్లాకులను ప్రైవేట్ మైనింగ్ కోసం అప్పగించాలని, కొత్త బొగ్గు గనులను అభివృద్ధి చేయడం, దాని బొగ్గు ఉత్పత్తిని వేగంగా పెంపొందించడంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా ఎరువుల ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలని కోల్ ఇండియాను కోరింది. గనుల నుంచి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు రవాణా చేసే సామర్థ్యాన్ని కూడా రైల్వేలు పెంచుకోవాలి. రైల్వేల విషయంలో కూడా సరుకు రవాణాతోసహా వివిధ కార్యకలాపాలను ప్రైవేటీకరించే మార్గాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది. పెరిగిన విద్యుత్ రేట్ల ద్వారా ప్రైవేటీకరణ విధానం వల్ల దేశ ప్రజలు ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటున్నారు. ప్రైవేటీకరణ విధానాన్ని ప్రజలు వ్యతిరేకించకపోతే రాబోయే సంవత్సరాల్లో ఈ భారం మరింత పెరుగుతుంది. ●

# ఆంధ్రకు పెట్టుబడుల 'మార్గాలు' పుష్కలం

కైలసాని శివ ప్రసాద్

ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో మార్చి నెలలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తూ ఉండడం గొప్ప పరిణామం. పర్యాటక రంగం, విద్య, వైద్య, పారిశ్రామిక, పెట్రోలియం, వ్యవసాయ, ఆహార తయారీ పునరుత్పాదక శక్తి, రక్షణ, అంతరిక్ష, లాజిస్టిక్, ఆటోమొబైల్ లాంటి పదమూడు రంగాలలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కోల్‌కత్తా, అహ్మదాబాద్, ముంబాయి, బెంగళూరు, త్రివేంద్రం, చెన్నై, హైదరాబాద్ నగరాలలో స్థానిక పెట్టుబడిదారులతో సదస్సులు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న వనరులు, పెట్టుబడులు పెట్టిన వారికి కలిగే ప్రయోజనాలు వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉండడం ఆంధ్రప్రదేశ్ పాలిట కల్పతరువుగా భావింపవచ్చు. దేశంలో ఉన్న మొత్తం తీర ప్రాంతంలో 12 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. పర్యాటక, పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తీరప్రాంతం అక్షయపాత్రగా పేర్కొనవచ్చు. విశాఖపట్నం లాంటి ప్రధాన ఓడరేవుతోపాటు రాష్ట్రంలో 10 ఓడరేవులు ఉండడం ఆంధ్రప్రదేశ్‌కు అదనపు బలం. అందులో అయిదు ఓడరేవులలో కార్యకలాపాలు జరుగుతుండగా అయిదు ఓడరేవులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుండడం గమనార్హం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాలు ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయాలుగా గుర్తింపు పొందాయి. చెన్నై, హైదరాబాద్ విమానాశ్రయాలకు దీటుగా వీటిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం. 26 జిల్లాలోని ప్రతి జిల్లా కేంద్రంలో విమానాశ్రయం నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. పలు జిల్లాల్లో ఇప్పటికే విమానాశ్రయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం ఇతర జిల్లాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రంలో 650 రైల్వేస్టేషన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించే వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అయిదవ స్థానంలో ఉంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ రాష్ట్రంలో సుమారు 6600 కిలోమీటర్లతో 38 జాతీయ రహదారులు నిర్మించి ఉండడం గొప్ప పరిణామం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన బెరైటీస్, ఆజబెస్టాస్, గ్రానైట్ లాంటి అనేక రకాల భూగర్భ ఖనిజ నిక్షేపాలకు,అనేక రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. ఇవన్నీ అనేక దశాబ్దాలుగా దేశీయంగా,అంతర్జాతీయంగా ఎగుమతి




చేయబడుతున్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి అనేక సానుకూల అంశాలతోపాటు సమర్థవంతమైన, యువ ముఖ్యమంత్రి స్నేహపూర్వక నాయకత్వం కూడా పెట్టుబడిదారులకు అందివచ్చే అవకాశంగా పేర్కొనవచ్చు. ఈ విషయాన్ని అసోసియేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సుమంత్ సిన్హా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిడిపి 50 బిలియన్ డాలర్లకుపైగా దేశంలో 8వ స్థానంలోఉంది. గత మూడుసంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం మొదటిస్థానం ఆక్రమించడం విశేషం. లైఫ్‌సైన్స్, ఎన్నోబుల్ ఎనర్జీ రంగాలలో కూడా రాష్ట్రం ముందంజలో ఉంది. కరోనా కల్లోలపు కష్టాలను అధిగమించి రాష్ట్రం పారిశ్రామిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు సంబంధిత అధికారుల గణాంకాలు సుస్పష్టం చేస్తున్నాయి. సంబంధిత అధికారుల గణాంకాల ప్రకారం కేవలం ఈ తొమ్మిది నెలల కాలంలోనే 47,491 కోట్ల రూపాయలతో 96 మెగా పరిశ్రమలు, 29వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించగా వాటి ద్వారా రెండు లక్షల యాభైవేల మంది ఉపాధి పొందారు. అదేవిధంగా లక్షాడెబ్బై ఒక్కవేల కోట్ల పెట్టుబడులతో 61 మెగా పరిశ్రమలు నిర్మాణదశలో ఉన్నాయి. అవి పూర్తి అయితే సుమారు లక్షా అరవై వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. 1300 కోట్ల రూపాయల పెట్టుబడులతో అయిదు పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి అయి ఉత్పత్తి దశలో ఉన్నాయి. దేశంలో ఉక్కు పరిశ్రమలలో ఖ్యాతి గడించిన జిందాల్ గ్రూపు 8800 కోట్ల రూపాయల పెట్టుబడితో రెండు విడతలలో నిర్మించనున్న ఉక్కుపరిశ్రమతో 25వేల మందికిపైగా ఉపాధి లభించే అవకాశంఉంది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అనేకఅంశాలు రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు విశాఖపట్నం నుంచి చెన్నై వరకు సుమారు 800 కిలోమీటర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని విభజనచట్టంలోని సెక్షన్ 93ప్రకారం 13వ షెడ్యూల్‌లో సుస్పష్టంగా పొందుపరిచారు. అందులోనే స్టీల్ అథారిటీ ఇండియా లిమిటెడ్ ద్వారా కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొనబడింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని తామే నిర్మిస్తామని, ప్రత్యేక హోదా స్థానంలో ప్యాకేజీ ఇవ్వండని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇదే ఆంధ్రప్రదేశ్ పాలిట శాపమై కూర్చొంది. చంద్రబాబు నాయుడు ఇచ్చిన చనువుతో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన అంశాలను కేంద్రప్రభుత్వం అటకెక్కించడం దురదృష్టకరం. పాలకులు తీసుకునే తప్పుడు, స్వార్థపూరిత నిర్ణయాలకు ప్రజలను బలిపశువులను చేయడం కేంద్రప్రభుత్వానికి భావ్యంకాదు. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుప తలపెట్టిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు 2023 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన సంపూర్ణ సహకారం అందించి విభజన చట్టం ప్రకారం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉంది. ●

# కిమ్ రాజ్యంలో మరో అరాచకం
# విదేశీ సినిమాలు చూస్తే అయిదేళ్ల జైలుశిక్ష!



**ప్యాంగాంగ్, మార్చి 1:** ఉత్తరకొరియా అధినేత పైత్యం రోజురోజుకు ముదిరిపోతోంది. విచిత్రమైన ఆంక్షలు, వింత నిర్ణయాలతో ప్రజలను బందీలుగా చేస్తూ వారి స్వేచ్ఛను హరిస్తున్నారు. బయట ప్రపంచంతో దాదాపు సంబంధాలు తెగిపోయి అక్కడి ప్రజలు జైలు పక్షుల్లుగా బతుకుతున్నారు. నియంత కిమ్ జోంగ్ ఉన్ విపరీత పోకడలతో జనం విసుగెత్తిపోతున్నారు. తాజాగా, కిమ్ దృష్టి హాలీవుడ్ సినిమాలపై పడింది. ఈ సినిమాల ప్రభావంతో ఎవరైనా తనపై తిరుగుబాటు చేస్తే పరిస్థితి చేజారుతుందనే అనుమానంతో ఏకంగా నిషేధం విధించారు. ఈ విషయంలో ఎవరైనా ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పిల్లలు హాలీవుడ్ లేదా విదేశీ సినిమాలను చూస్తూ దొరికితే తల్లిదండ్రులను జైలుకు పంపుతామని ప్రకటించారు. మొదటి తప్పుగా తల్లిదండ్రులను కార్మిక శిబిరాలకు తరలించి, ఆరు నెలలపాటు అక్కడే ఉంచుతారు. పిల్లలకు సైతం అయిదేళ్ల శిక్ష విధించి శిబిరాలకు పంపుతామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఉత్తరకొరియా విశిష్టత గురించి తెలియజేయాలని, అలాకాకుంటే వారు కిమ్ అనుసరించే సామ్యవాద వ్యతిరేకులుగా మారే ప్రమాదం ఉందని అధికారులు వ్యాఖ్యానించారు. అయితే ఇంతకుముందు ఇటువంటి నేరాల్లో దోషులుగా తేలిన తల్లిదండ్రులు కఠినమైన హెచ్చరికతో సరిపెట్టుకునేవారు. గతంలో దక్షిణ కొరియా సినిమాల క్యాసెట్లతోదొరికిన ఇద్దరు బాలలకు మరణశిక్ష విధించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఎవరైనా అశ్లీల వీడియోలు, పోర్న్ సినిమాలు చూస్తున్నట్లు సమాచారం వస్తే కాల్చి చంపాలని గత నెలలో ఆదేశాలు వెలువడ్డాయి. ఈ ఆంక్షలు కేవలం విదేశీ సినిమాలకే పరిమితం కాదు. డ్యాన్సులు చేయడం, పాటలు పాడటం కూడా నేరమే. దక్షిణ కొరియా వంటి దేశాలకు చెందిన డ్యాన్సులు చేస్తే ఆరునెలల జైల్లో వేస్తారు. కిమ్ సరికొత్త ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు తమకు ఇష్టమైన విదేశీ సినిమాలు చూడలేకపోతున్నామన్నారు.

# ఐక్యరాజ్యసమితిలో నిత్యానంద దేశం



## భారత్‌పై పలు ఆరోపణలు

**న్యూయార్క్, మార్చి 1:** తనను తాను ఆధ్యాత్మిక గురువుగా ప్రకటించుకున్న వివాదాస్పద నిత్యానంద మరోసారి వార్తల్లోకి వచ్చారు. భారత్ నుంచి పరారైన ఆయన నాలుగేళ్ల కిందట కైలాస్ పేరుతో ఏకంగా ప్రత్యేక దేశాన్ని సృష్టించుకున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ దేశం కోసం ప్రత్యేకంగా కరెన్సీని కూడా నిర్ణయించడం గమనార్హం. తాజాగా, తనదేశం తరఫున ఇద్దరు ప్రతినిధులను ఐక్యరాజ్యసమితి సమావేశాలకు నిత్యానంద పంపారు. కైలాస దేశ ప్రతినిధిగా హాజరైన ఓ మహిళ నిత్యానందను భారత ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించడం గమనార్హం. ఫిబ్రవరి జెనీవాలో జరిగిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆమె తనను తాను విజయప్రియ నిత్యానందగా పరిచయం చేసుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల కోసం తొలి సార్వ భౌమ దేశం కైలాస ఏర్పాటు చేసిన నిత్యానంద హిందూ సంప్రదాయాలను, నాగరికతను పునరుద్ధరిస్తున్నారు. ఆది శైవ దేశీయ వ్యవసాయ తెగలతో సహా హిందూమతంలో 10,000 సంప్రదాయాలు ఉన్నాయి. కైలాస తరఫున తాను ఐక్యరాజ్య సమితిలో శాశ్వత ప్రతినిధిగా నియమితులైనట్లు విజయప్రియ చెప్పడం గమనార్హం. కైలాస దేశంలో పద్ధతులు పురాతన హిందూ సంప్రదాయాలు, పరిష్కారాలతో పాటు ప్రస్తుత హిందూ సూత్రాలకు అనుగుణంగా ఉంటాయి. ఇది స్థిరమైన అభివృద్ధితో చాలా విజయవంతమైనది. హిందూ మతం సంప్రదాయాలు, జీవనశైలిని పునరుద్ధరించినందుకు కైలాస అత్యున్నత పీఠాధిపతి వేధింపులను ఎదుర్కొంటున్నారు. మానవహక్కుల ఉల్లంఘనకు గురయ్యారు. అతను బోధనలపై నిషేధం కొనసాగుతోంది. మాతృదేశం నుంచి బహిష్కరింపబడ్డారు అని విజయప్రియ అన్నారు. కైలాసానికి చెందిన రెండు మిలియన్ల హిందువులపై జరుగుతోన్న హింసను నిరోధించడానికి జాతీయంగా, అంతర్జాతీయంగా అమలవుతున్న చర్యలను తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని కోరారు. అనంతరం కైలాస నుంచే వచ్చిన మరో ప్రతినిధి ఇఎన్‌కుమార్ సైతం మాట్లాడారు. తనను తాను చిన్న రైతుగా పరిచయం చేసుకున్నాడు. ఈ సందర్భంగా భారత్‌లోని చట్టాలు దేశీయ వ్యవసాయ పద్ధతులపై చాలా పరిమితులను ఎదుర్కొంటున్నాయని ధ్వజమెత్తారు. అయితే ఈ దేశాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిందా? లేదా? అనేది ఇంకా స్పష్టత లేదు. అత్యాచారం, అపహరణ వంటి పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానందపై భారత్‌లో నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ అయింది. 2019లో దేశం నుంచి పారిపోయిన నిత్యానంద 2020లో ఈక్వెడార్ తీరానికి దగ్గరలోని ఓ ద్వీపాన్ని తీసుకుని దానిని కైలాస దేశంగా ప్రకటించారు.

# జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, మార్చి 1:** వస్తుసేవలపన్ను రాబడులు ఫిబ్రవరి నెలలో 1.49 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదేనెలలో వచ్చిన 1.33 లక్షలకోట్లకంటే 12శాతంపెరిగినట్లు కేంద్ర పరోక్షపన్నులబోర్డువివరించింది. దీనితో జిఎస్‌టి నెలవారీ రాబడులు వరుసగా 12 నెలలనుంచి 1.4 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ ఏడాదిజనవరి నెలలో వచ్చిన వసూళ్లకంటే ఫిబ్రవరి నెల జిఎస్టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయి. జనవరిలో 1.56 లక్షలకోట్లుగా నమోదయింది. ఒకదశలో 1.68 లక్షలకోట్లు కదూఅ నమోదయింది. మొత్తం రాబడుల్లో సిజిఎస్‌టి 27,662 కోట్లుకాగా రాష్ట్రాల జిఎస్‌టి 34,915 కోట్లుగా ఉంది. ఐజిఎస్‌టి 75,609 కోట్లుగా ఉంది. ఆ మొత్తంలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తులపై వసూలుచేసిన మొత్తం 35,689 కోట్లు కూడా ఉంది. ఇక సుంకాలపరంగాచూస్తే 11,931 కోట్లువరకూ వసూలయింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపైనే 792 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈనెలలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తుల రాబడులు దేశీయ లావాదేవీలకంటే ఆరుశాతం ఎక్కువ ఉన్నాయి. దేశీయ లావాదేవీలు 15శాతంవరకూ ఉన్నాయి. ఈనెలలోనే అత్యంత భారీ మొత్తం 11,931 కోట్లు సుంకం రూపంలో వసూలయినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

# భార్య వేధింపులు తాళలేక విడాకులు భరణం కోసం కిడ్నీ అమ్మకానికి పెట్టిన బాధితుడు

**పాట్నా, మార్చి1:** భార్య వేధింపులతో విసిగి వేసారిపోయిన ఓ యువకుడు ఆమెకు విడాకులు ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు. విడాకులు ఇవ్వాలంటే తనకు రూ.10లక్షలు భరణం ఇవ్వాలని సదరు భార్య డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో పోలీసులు, అధికారులను కలిసి తనకు సాయం చేయాలని వారిని వేడుకున్నాడు. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో చివరకు తన కిడ్నీని అమ్మేసి అయినా ఆమెను వదిలించుకోవాలని నిర్ణయానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో కిడ్నీ అమ్ముతానంటూ బ్యానర్ పట్టుకుని పక్క రాష్ట్రంలో తిరుగుతున్నాడు. ఈ ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. బాధితుడు బీహార్‌కు చెందిన వ్యక్తి. కిడ్నీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. మార్చి 21న ఆత్మాహుతి కార్యక్రమం అంటూ బ్యానర్ రాసిపెట్టడం గమనార్హం. వివరాల్లోకి వెళితే బీహార్ రాజధాని పాట్నాకు చెందిన సంజీవ్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తుంటాడు. అతడికి ఆరేళ్ల కిందట వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత కొదినద రోజుల్లోనే సంజీవ్‌కు కష్టాలు మొదలయ్యాయి. భార్య తరచూ గొడవకు దిగుతూ సూటిపోటి మాటలతో వేధించేది. అంతేకాదు అతడిపైనే వరకట్న వేధింపులు కేసు పెట్టడంతో పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకొచ్చిన అతడికి భార్య, బావమరిది, అత్తమామల నుంచి వేధింపులు రోజురోజుకు పెరిగిపోయాయి. సంజీవ్ మాట్లాడుతూ ఆరేళ్లకిందట నాకు వివాహం జరిగింది. పెళ్లయిన నాలుగు నెలల తర్వాత గర్భం దాల్చిన నా భార్యకు అత్తమామలు అబార్షన్ చేయించారు. దీనిపై నిలదీయడంతో గొడవపడ్డారు. అప్పట నుంచి నానా రకాలుగా వేధిస్తున్నారు. వరకట్న వేధింపుల కేసు కూడా పెట్టారు. ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నారు. విడాకులు ఇవ్వాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలని నా భార్య డిమాండ్ చేస్తోంది. సాయం కోసం పోలీసులు, అధికారులను అనేకమార్లు సంప్రదించినా ఫలితం లేకపోయింది. తర్వాతే విసిగిపోయి ఇలా బ్యానర్‌తో తిరుగుతున్నాను అని చెప్పాడు. మార్చి 21లోగా కిడ్నీ విక్రయిస్తే ఆ డబ్బులు ఆమెకు ఇచ్చేస్తానని, ఒకవేళ అలా జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానని సంజీవ్ వాపోయాడు. తనకు విడాకులు తీసుకోవడం ఇష్టంలేకపోయినా నా భార్య ఒప్పుకోవడంలేదని ఆమె కోరినంత డబ్బు లేకపోవడంతో కిడ్నీ అమ్మాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. ఈ మేరకు మార్చి 21న పాట్నాలో తన ఆత్మాహుతి కార్యక్రమం ఉంటుందని పేర్కొంటూ బ్యానర్ ప్రదర్శిస్తున్నాడు. అంతేకాదు, ఆ కార్యక్రమానికి హాజరు కావాలంటూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ల పేర్లను సైతం దానిపై ఒకవైపు ముద్రించాడు. రెండోవైపు భార్య, బావమరిది, ఇతర బంధువుల ఫోటోలను సైతం వేయించాడు.




# 68 కోట్లకు చేరిన కరోనా బాధితులు 60 లక్షలకు పెరిగిన వైరస్ మృతులు

**జెనీవా, మార్చి 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈపెరుగుదల మరింత ఆందోలన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో 68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 60 లక్షలమంది చనిపోయారు. చమరో 40,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో కరోనా కేసులు 24.63 కోట్లకుపైగా నమోదుకాగా 20.17 లక్షలమంది చనిపోయారు. మరో 6469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.37 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.46 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.11 లక్షలు మరణాలు సంభవించాయి. మరో 7699 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.43 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.36 లక్షలమంది చనిపోయారు. మరో 15,492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లకేసులు ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నాయి. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6,23కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,84,952 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,582 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,454 మంది పరిస్థితి విషమించింది. ఇక 19 ద్వీప కల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,116 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.



# స్మార్ట్‌బాయ్‌గా రాహుల్ అప్పియరెన్స్

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలోమీటర్లకుపైగా సాగిన భారత్‌జోడో యాత్రలో గడ్డం మీసాలు భారీగా పెంచేసిన రాహుల్‌గాంధీ తాజాగా స్మార్ట్‌బాయ్‌గా దర్శనమిచ్చారు. హెయిర్‌కటింగ్, గడ్డం ట్రిమ్‌చేయించుకని తొలిసారి స్టైలిష్ లుక్‌లో ఉన్న ఆయన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తాను విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగించేందుకువెళ్లిన రాహుల్ అక్కడ సూట్‌తో స్మార్ట్‌బాయ్‌లుక్‌లో కనిపించారు. మూడురోజులపాటు రాయ్‌పూర్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరి ముగిసిన తర్వాత రాహుల్ నేరుగా యుకెకు బయలుదేరి వెళ్లారు. వారం రోజులపాటు లండన్‌లోపర్యటించనున్నారు. 52 ఏళ్ల రాహుల్ కేంద్రబిడ్జి వర్సిటీలో లెర్నింగ్ టు లిజన్ ఇన్ ద ట్వటీ ఫస్ట్‌సెంచరీ అనే అంశంపై ప్రసంగించేందుకువెళ్లారు. రాహుల్‌ను ఆహ్వానిస్తూ కేంద్రబిడ్జ్ జెబిఎస్ ఈమేరకు ట్వీట్‌చేసింది. మా కేంబ్రిడ్జి ఎంబిఎ ప్రోగ్రామ్ కాంగ్రెస్ ఎంపి విపక్షనేత రాహుల్‌గాంధీని సాదరంగా స్వాగతిస్తోందని, ఆయన ఈరోజు విజిటింగ్‌ఫెలో ఆఫ్ కేంబ్రిడ్జి జెబిఎస్‌గా హాజరయి ప్రత్యేక అంవంపై ప్రసంగిస్తారని ట్వీట్‌చేసింది. మరోవైపు భారత సంతతికిచెందిన ఫెలో యూనివర్సిటీకి చెందిన కార్పస్ క్రిస్టీకళాశాల డైరెక్టర్, ట్యూటర్ గ్లోబల్ హ్యుమనిటీస్ ఇనిషియేటివ్ కో డైరెక్టర్ అయిన శృతి కపిలతో రాహుల్‌గాంధీ బిగ్‌డేటా అండ్ డెమొక్రసీ భారత్‌చైనా సంబంధాలు అనే అంశంపై ప్రత్యేక సెషన్లలో పాల్గొంటారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని సమైక్యపరచాలన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీచేపట్టిన భారత్‌జోడో యాత్రను గత ఏడాది సెప్టెంబరులోప్రారంభించిన రాహుల్ జనవరి 30న ముగించారు. ఈ యాత్రలోభాగంగా రాహుల్ 12 రాష్ట్రాలమీదుగా నాలుగువేల కిలోమీటర్లకుపైగా పాదయాత్రచేసాఉ. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరీలోకూడా ప్రసంగించారు.

# ముంబై ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ సబ్బుల్లో 25 కోట్ల విలువైన కొకైన్

**ముంబై, మార్చి 1:** భారతదేశంలో డ్రగ్స్ అక్రమ రవాణాపై డిఆర్ఐ, నార్కోటిక్స్ అధికారులు, ఎయిర్ పోర్టులలో కస్టమ్స్ అధికారులు ఎక్కడికక్కడ ఉక్కుపాదం మోపుతున్నా డ్రగ్స్ దందా చాపకింద నీరులాగా సాగుతూనే ఉంది. తాజాగా ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ముంబై జోనల్ యూనిట్ అధికారులు ఒక ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న 2.58 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 25 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భారతదేశంలోని ముంబైకి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందని ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు, ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇథియోపియో అడిస్ అబాబా నుంచి వచ్చిన వ్యక్తి ట్రాలీ బ్యాగ్‌లో 12 సబ్బులను అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేసిన డిఆర్ఐ అధికారులు అందులో డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. 25 కోట్ల విలువ చేసే కొకైన్ సోప్ బార్ల ద్వారా అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించి, ఆ వ్యక్తితో పాటు అతనికి సహాయకుడిగా ఉన్నమరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. అయితే అతను ఎక్కడి నుంచి డ్రగ్స్‌ను ఎక్కడికి తీసుకువెళుతున్నాడు? ఎవరికి ఆ డ్రగ్స్‌ను చేరవేయబోతున్నాడు? అన్నది డిఆర్ఐ అధికారులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి నెల ప్రారంభంలో కూడా అడిస్ అబాబా నుంచి ముంబైకి వచ్చిన ఒక భారతీయ వ్యక్తి 3,360 గ్రాముల కొకైన్‌ను అక్రమ రవాణా చేసే ప్రయత్నంచేశారు. అప్పుడు కూడా డిఆర్ఐ అధికారులు ముంబై విమానాశ్రయంలో డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేశారు. అప్పుడు కూడా ఇదే తరహాలో 33 కోట్ల 60 లక్షల విలువైన కొనఐన్‌ను గుర్తించారు. అధికారుల కళ్లు కప్పి, ఎవరికి పట్టు పడకుండా ముంబై కేంద్రంగా డ్రగ్స్ మాఫియా డ్రగ్స్ తరలిస్తున్నట్లుగా ఇటీవల పట్టుపడుతున్న అనేక కేసులను బట్టి తెలుస్తోంది.





# గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం
## 36 మంది మృతి, 85మందికిపైగా గాయాలు

**తెంపీ, మార్చి 1:** గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది మరణించారు. 85 మంది గాయపడ్డారు. గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏథెన్స్‌కు ఉత్తరాన 380కిలోమీటర్ల దూరంలో ఉన్న లారిస్సా నగరానికి సమీపంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. అత్యంత వేగంతో రైళ్లు ఢీకొనడంతో బోగీలు పట్టాలు తప్పాయి. ముందున్న మూడు బోగీల్లో మంటలు చెలరేగాయి. మరిన్ని బోగీలు పట్టాలు తప్పి పక్కకు పడిపోయాయి. దీంతో 36 మంది సజీవదహనమయ్యారు. ప్రమాదం జరిగినప్పునడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానిక నివాసి వాసిలిస్ పోలిజోస్ చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో అతను ట్రాన్ పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. 85 మంది తీవ్రంగా గాయపడినట్లు సమీపంలోని లారిస్సాలోని ఆసుపత్రి అధికారులు తెలిపారు. మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రైలు ఏథెన్స్ నుంచి బయలుదేరినట్లు స్థానికంగా తెలిసింది. గూడ్స్ రైలు థెస్సలోని నుంచి లారిస్సాకు వెళుతోంది. 1972లో లారిస్సా వెలుపల రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో 19 మంది చనిపోయారు. అయితే గ్రీస్ ఉన్న పురాతన రైల్వే వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నలింగ్ తప్పిదంతోనే ఇది జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. 'ఇప్పుడు మా ప్రాధాన్యత గాయపడిన వారికి చికిత్స చేయడం, శిథిలాలలో తప్పి పోయిన వ్యక్తులను కనుగొనడం' అని ప్రభుత్వ ప్రతినిధి జియానిస్ ఒయికోనోమో చెప్పారు. మొత్తం 350 మందిలో 200 మంది ప్రయాణికులను బస్సుల్లో థెస్సలోనికి తరలించారు.

## భారత్ నిరుద్యోగం 7.45% కి పెరుగుదల

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్‌లో నిరుద్యోగం ఫిబ్రవరిలో 7.45శాతానికిపెరిగిందని కేంద్రం ప్రకటించింది. అంతకుముందునెల జనవరిలో 7.14 శాతంగా ఉందని భారత ఆర్థికవ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 7.93శాతంగా ఉంది. అంతకుముందునెలలో 8.55శాతంనుంచి తగ్గింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 6.48 శాతంనుంచి 7.23 శాతానికి పెరిగినట్లు సిఎంఐఇ వెల్లడించింది. తయారీ రంగం, ఉత్పత్తిరంగాలతోపాటు సేవల రంగంలో ఉన్న నియామకాలు మందిగించిందని తెలిసిందే. ఐటి కంపెనీల్లో భారీ ఎత్తున లేఆఫ్‌లు కొనసాగాయి. ట్విట్టర్, గూగుల్; మైక్రోసాఫ్ట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంచుమించు అన్ని ఐటి సంస్థల్లోను వేలాదిగా లేఆఫ్‌లు ప్రకటించడంతో వారు మరొక కంపెనీలో చేరేందుకు అభ్యర్థులు ఎంతో కష్టపడాల్సి వచ్చింది.



## ఆప్ కొత్త మంత్రులు!

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇద్దరు కీలక మంత్రులు జైలుకెళ్లడం, రాజీనామా చేయడం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంకు పెద్ద సవాలే. ఈ క్రమంలో కొత్త మంత్రులకు ఆప్ బాధ్యతలు అప్పగించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు ఆతిషీ, సౌరభ్ భరద్వాజ. ఢిల్లీ కేబినెట్‌లో మంత్రి పదవులు చేపడతారని బుధవారం ప్రకటించింది. దీనికి సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన మనీశ్ సిసోడియా 18 శాఖల బాధ్యతలను చూసుకునేవారు. మరోపక్క సత్యేందర్ ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. ఆయన కొద్ది నెలలుగా జైల్లోనే ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం వారిద్దరు రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ జైళ్లకు వెళ్లిన వ్యక్తులు మంత్రులుగా ఉండడం ఏంటని విపక్షాలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ఈ రాజీనామాలు చోటుచేసుకోవడం విశేషం. ఇవి పరిపానాపరమైన నిర్ణయాలే తప్ప నేరాన్ని అంగీకరించినట్లు కానేకాదని ఆప్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఆప్ నేతల రాజీనామాలను లెఫ్టినెంట్ గవర్నర్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. ఈ పరిణామాల మధ్య ఢిల్లీలోని ఆప్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

# ఆస్ట్రేలియా పోలీసు కాల్పుల్లో భారతీయుడు మృతి

**ఆస్ట్రేలియా, మార్చి 1:** ఆస్ట్రేలియాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆ దేశ పోలీసులు జరిపిన కాల్పుల్లో భారతీయ యువకుడు మృతి చెందాడు. కాగా మృతుడిని తమిళనాడుకు చెందిన మహ్మద్ రెహ్మాత్తుల్లా సయ్యద్ అహ్మద్‌గా గుర్తించారు. ఇక ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. వివరాల ప్రకారం సయ్యద్ అహ్మద్ (32) బ్రిడ్జింగ్ వీసాపై ఆస్ట్రేలియాలో నివసిస్తున్నాడు. అయితే సయ్యద్, సిడ్నీ రైల్వే స్టేషన్‌లో ఓ క్లీనర్‌ను కత్తితో పొడవడమే కాకుండా అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై అటాక్ చేయబోయాడు. దీంతో పోలీసులు అహ్మద్‌పై మూడు రౌండ్లఓ కాల్పులు జరిపారు. ఈ క్రమంలో రెండు బుల్లెట్స్ అతడి చాతిలోకి దూసుకెళ్లాయి. అనంతరం పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించగా, సయ్యద్ అహ్మద్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడ్నీ ఎసిపి స్మిత్ మీడియాతో మాట్లాడుతూ, సయ్యద్ అహ్మద్‌పై ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదన్నారు. దీన్ని తీవ్రవాద దాడిగా తాము పరిగణించడంలేదని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు సయ్యద్ మృతిపై ఆస్ట్రేలియాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఆవేదక వ్యక్తపరిచింది. అలాగే విదేశీ వ్యవహారాలు, వాణిజ్య విభాగంతోపాటు పోలీసుల అధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని పేర్కొంది.

## మాస్కోకు సమీపంలో విధ్వంసం
# డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి

**కీవ్, మార్చి 1:** డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరైంది. ఎడతెరిపిలేకుండా జరిగిన దాడుల్లో దేశంలో పలుచోట్ల మౌలిక సదుపాయాలకు స్వల్ప నష్టం వాటిల్లింది. ఇంతకాలం ఉక్రెయిన్ సరిహద్దుల సమీపానికే పరిమితమైన దాడులు ఏకంగా రాజధాని మాస్కో సమీపం దాకా చొచ్చుకొచ్చాయి. ఒక డ్రోన్ మాస్కోకు 100 కిలోమీటర్ల దూరంలో విధ్వంసం సృష్టించింది. పలుడ్రోన్లను రష్యా పేల్చేసింది. మరోవైపు హాకింగ్ దెబ్బకు, రష్యా టివి, రేడియో ప్రసారాలు చాలా సేపు అంతరాయం కలిగింది. డ్రోన్ల కలకలంతో సెయింట్ పీటర్స్ బర్గ్ విమానాశ్రయాన్ని గంటలపాటు మూసేయాల్సి వచ్చింది. ఈ దాడులన్నీ ఉక్రెయిన్ పనేనంటూ రష్యా మండిపడింది. తమపై రష్యా పూర్తిస్థాయి యుద్ధానికి దిగిన నేపథ్యంలో ఎలాంటి దాడులకైనా పాల్పడే హక్కు తమకుందంటూ ఉక్రెయిన్ నర్మగర్భ వ్యాఖ్యలతో సరిపెట్టింది. రష్యా మిత్ర దేశమైన బెలారస్‌లో ఓ వైమానిక స్థావరంపై జరిగిన డ్రోన్ దాడుల్లో రూ.2,737 కోట్ల విలువైన రష్యా నిఘా విమానంతో పాటు మరో సైనిక రవాణా విమానం, పలు వాహనాలు దెబ్బతిన్నట్లు చెబుతున్నారు. ఇది స్థానిక ఉక్రెయిన్ మద్దతుదారుల పనేనని అనుమానిస్తున్నారు.






# ముఖేష్ అంబానీ కుటుంబానికి జెడ్ ప్లస్ భద్రత

**ముంబై, మార్చి 1:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, అతని కుటుంబసభ్యులకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ముఖేష్ అంబానీ, అతని కుటుంబం దేశంలోనే ఉన్న సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రత కల్పిస్తుందని తెలిపింది. విదేశాలకు వెళ్లినప్పుడు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రతా ఏర్పాట్లు చేయాలని కోర్టు చెప్పింది. కోర్టు ఆదేశాలతో ముఖేష్ అంబానీ కుటుంబానికి భారత్‌తో పాటు ఇతర దేశాల్లో కూడా జెడ్ ప్లస్ సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే కమాండోలు వారికి రక్షణగా నిలవనున్నారు. అయితే అత్యంత ఖరీదైన జెడ్ ప్లస్ కేటగిరీకి అయ్యే ఖర్చు ముఖేష్ అంబానీయే భరించాలని సుప్రీంకోర్టు మురారి, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కాలంలో ముఖేష్ అంబానీ ఫ్యామిలీకి బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. దీంతో భద్రత దృష్ట్యా కేంద్రం అంబానీలకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించింది. అయితే వీరికి భద్రత కల్పించడంపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ హైకోర్టుల్లో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి భద్రతకు ముప్పు పొంచి ఉన్నప్పునడు, ఆయనకు కల్పించే భద్రతను ప్రాంతానికి లేదా నగరానికి పరిమితం చేయకూడదని సుప్రీంకోర్టు తెలిపింది. ముఖేష్ అంబానీకి, ఆయన కుటుంబసభ్యులకు మన దేశంలోనూ, విదేశాల్లోనూ జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీని కోసం అయ్యే ఖర్చులను అంబానీలే భరించాలని స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే గుర్తుతెలియనకు వ్యక్తి ఒకరు నాగ్‌పూర్‌లోని పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసి ముంబయిలో ఉన్న ముకేష్ అంబాని, మెగాస్టార్లు అమితాబ్‌బచ్చన్; ధర్మేంద్రల బంగ్లాలను పేల్చివేస్తామని హెచ్చరిచడంతో నాగ్‌పూర్‌పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 240, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,86,611

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 240 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,611కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,504 మంది కోలుకోగా 2335మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,630కి చేరగా, 79,89,016 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,759కి చేరింది. అందులో 67,57,849మంది కోలుకున్నారు. 71,587మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,834కి చేరింది. అందులో 40,33,245 మంది కోలుకున్నారు. 40,311మంది మరణించారు.

తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,887కి చేరింది. అందులో 35,56,742 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ప్రతిపక్షాలు సభలు పెట్టొద్దు అంటే ఎలా?

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలు సభలు పెట్టవద్దు అంటే ఎలా అంటూ ప్రశ్నించారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ భూపాలపల్లిలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్రపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిఎం కెసిఆర్ దగ్గర మెప్పుపొందడానికి గండ్ర వెంకటరమణారెడ్డి దాడి చేయించాడన్నారు. బిఆర్ఎస్ ఇతర రాష్ట్రాల్లో మీటింగ్‌లు పెడితే ఇలాగే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేస్తే కెసిఆర్ ఒప్పుకుంటాడా అంటూ ప్రశ్నించారు. రాళ్లు రువ్వడం, టామాటాలు వేయడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తిరగబడటం మొదలైతే బిఆర్ఎస్ తట్టుకోలేదన్నారు.

## విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ అండగా ఉంటుంది

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి

**హైదరాబాద్ మార్చి 1 ప్రభాతవార్త:** విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ అండగా ఉంటుందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫీజుల కోసం తల్లిదండ్రులను, ర్యాంకుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడు తున్నారన్నారు. తక్షణమే ఆ కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా అంతకు ముందు విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యపై ఇంటర్ బోర్డును ముట్టడించేందుకు యూత్ కాంగ్రెస్ నేతలు నప్రయ త్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులకు, యూత్ కాంగ్రెస్ నేతలకు మధ్యవాగ్వాదం చేసుకుంటుంది. సదరు విద్యాసంస్థల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఇంటర్ బోర్డు ఎం దుకు పట్టించుకోలేదన్నారు. నేటి నుంచి ఆ కళాశాల ముందు నిరసనలు చేపడతామన్నారు.

## టీచర్లకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుంది

### టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** టీచర్లకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నందుకు కాంగ్రెస్ నాకు మద్దతు ఇచ్చిందన్నారు. సిపిఎస్ రద్దుకు కాంగ్రెస్ హామి ఇచ్చిందన్నారు. ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు సిపిఎస్ రద్దు చేశారన్నారు. ఉద్యోగులు మేలుచేసేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థిగా నాకు ఉద్యోగులు అండగా ఉండాలన్నారు.

## రేవంత్‌రెడ్డి సభపై దాడిని ఖండించిన సిఎల్‌పి నేత భట్టి, కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భూపాలపల్లిలో మంగళవారం నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్నర్ మీటంగ్ సభపై బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్పడిన దాడిని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవితో పాటు సీనియర్ నేతలు ఖండించారు. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడి అప్రజాస్వామికం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిరాజకీయపార్టీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేందుకు భారత రాజ్యాంగం హక్కుఇచ్చిందన్నారు. భౌతిక దాడులకు పాల్పడేసంస్కృతి ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. దాడులకు పాల్పడిన వారిని చట్టంపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గ్రహించాలన్నారు.

## వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చడం నీచమైన చర్య

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చడం అత్యంత నీచమైన చర్య అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మహబుబాబాద్ జిల్లా అవుతాపురం గ్రామంలో వైఎస్సార్ విగ్రహం కూల్చివేత అర్ధరాత్రి బిఆర్ఎస్ గుండాలు చేసిన పని ఇది అన్నారు. దయలేని దయాకర్‌రావు దగ్గరుండి చేయించిన ఘాతుకం అన్నారు. స్వయంగా మహిళలు చలిమంటలు వేసుకుని కట్టించిన విగ్రహంపై మొదటి నుంచి మంత్రికి కన్ను ఉందన్నారు. ఆరోజు విగ్రహ ఏర్పాటును అడ్డగించేందుకు శతకోటి ప్రయత్నాలు చేశారన్నారు. ఎన్నిక అడ్డంకులు సృష్టించిన విగ్రహం నిలిచే సరికి మంత్రికి నిద్రపట్టలేదన్నారు. ప్రజల గుండెల్లో గుడికట్టుకున్న వైఎస్సార్ అభిమానాన్ని తట్టుకోలేకపోయారన్నారు. నువ్వుమంత్రివే అయితే నీ పేరులో దయ ఉంటే వెంటనే వైఎస్సార్ విగ్రహాన్ని పెట్టించి నీ నిజాయితీ నిరూపించుకోఅన్నారు. ఒక్క విగ్రహాన్ని పడగొడితే పాలకుర్తిలో వెయ్యి విగ్రహాలు పెడతామని సవాల్ విసిరారు.

## వైఎస్సార్ విగ్రహాలు చూస్తే బిఆర్ఎస్ నాయకులకు వణుకు

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్‌రావు

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా అవుతాపురం గ్రామంలో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని ముసుగులో ఉన్న బిఆర్ఎస్ గుండాలు ధ్వంసం చేశారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు గట్టు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టు రాంచందర్‌రావు మాట్లాడుతూ వైఎస్సార్ విగ్రహం అంటేనే బిఆర్ఎస్ నాయకులకు వణుకుపుడుతుందన్నారు. ఇది పిరికిపంద చర్య అన్నారు. దమ్ముంటే బిఆర్ఎస్ నాయకులు విగ్రహాలను ధ్వంసం చేయడమే తమ పాలసీ అని చెప్పాలన్నారు. దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పేరుతో తిరుగుదామంటున్న మిమ్మల్ని కూడా ఇలాగే చేస్తే మీరు ఏంచేస్తారు? ఢిల్లీలో మీ ఫ్లెక్సీలు చింపేసినా సిగ్గురాలేదా? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కొండగట్టు ఆలయం చోరీని ఛేదించిన పోలీసులు



### సాంకేతిక పరిజ్ఞానంతో 24 గంటల్లో అంతర్ రాష్ట్ర దొంగలు ముగ్గురు అరెస్టు

### 5 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం

### రిమాండ్‌కు తరలింపు

### జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కొండగట్టు దేవాలయంలో జరిగిన దొంగతనంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముగ్గురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ గత నెల 23 అర్ధరాత్రి జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన వెండి ఆభరణాల దొంగతనం కేసులో 24 గంటలలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందుతులను గుర్తించి అట్టి దొంగలించబడిన ఆభరణాలను అతి తక్కువ కాలంలో స్వాధీనం చేసుకున్నమని తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క గర్భగుడి తాళాలు పగలకొట్టి అందులోని 15 కిలోల బరువు గల దాదాపు రూ.9 లక్షల విలువ చేసే వెండి ఆభరణాలను గుర్తు తెలియని దొంగలు దోచుకుని వెళ్లగా ఈ కేసును మల్యాల పోలీస్ స్టేషన్‌లో సిఆర్ నెం.45/2023 యు/ఎస్ 457,380 ఐపిసి కింద నమోదు చేసుకొని విచారణను సవాలుగా తీసుకొని జగిత్యాల జిల్లా పోలీస్‌లు 10 బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి నిందితుల గురించి కర్ణాటకలోని బీదర్ జిల్లాలో గాలింపు చేపట్టి అతి తక్కువ కాలంలో నిందితులను అరెస్ట్ చేశామని అన్నారు. వారి వివరాలు 1.బాలాజి కేశవ రాథోడ్ వయస్సు 35 హుల్లియాడ్ తాండ్, బీదర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం, 2.నర్సింగ్ జాదవ్ వయస్సు 23 లంబాడ వశీరాం నాయక్ తాండ, ముధోల్ తక్ ఆరాద్ ఆఫ్ బీదర్ జిల్లా, 3. విజయ్ కుమార్ రాథోడ్ తండ్రి రూప్సింగ్ వయస్సు 25 లంబాడ వశీరాం నాయక్ తండ, ముధోల్ తక్ ఆరాద్ ఆఫ్ బీదర్ జిల్లాకు చెందిన వారని ఎస్పీ తెలిపారు. ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి 5 కిలోల బరువు కలిగి రూ.3 లక్షల 50 వేల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఆభరణాల వివరాలు 1.వెండి ఒక శతకోపం, 2.ఒక వెండి గొడుగు, 3.ఒక వెండి పెద్ద రామరక్షా, 4.రెండు ద్వారములకు గల కవచం ముక్కాలు, 5.మోటర్ సైకిల్-1, 6.సెల్‌ఫోన్-2 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పోలీస్ బృందాలు పరారీలో ఉన్న మిగితా నలుగురు నిందితుల గురించి విసతురంగా గాలింపు జరుపుతున్నామన్నారు. విచారణ క్రమంలో ఆ నిందితులు గతంలో మహారాష్ట్రలోని పండరి పురం వద్ద కర్ణాటక రాష్ట్రంలోని మరియు, తెలంగాణ రాష్ట్రంలోని చిలుపచెడు చాముండేశ్వరి గుడిలో, అనేక ప్రాంతంలో దొంగతనం చేసినట్లు పేర్కొన్నారు. జగిత్యాల డిఎస్పీ ఆర్.ప్రకాష్ ఆధ్వర్యంలో నిందితులని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగతనం కేసులో పాల్గొని చాకచక్యంగా చేధించిన మల్యాల సిఐ రమణ మూర్తి, కోరుట్ల సిఐ ప్రవీణ్‌కుమార్, సిసిఎస్ సిఐ నాగేశ్వర్‌రావు, ఎఫ్‌పియు సిఐ రాజు, ఐటీ కోర్ సిఐ సారిలాల్, మల్యాల్ ఎస్సై చిరంజీవి, జగిత్యాల సిసిఎస్ సుధాకర్, ఆర్ఎస్ఐ సుమన్, మల్లేష్, సిడిఆర్ పిసి రాజశేఖర్, మల్యాల పిఎస్ పిసి తిరుపతి, పిసి నాంపెల్లి, పిసి మల్లేష్, జగిత్యాల టౌన్ ఎచ్‌సి నసీర్, మల్యాల్ పిసి రాజేంధర్, మల్యాల పిసి సుమన్, పిసి రఘు, డిఎస్పీ గన్‌మెన్ పిసి హరి, మల్యాల పిసి వేణు, మహేష్, తిరుపతి, సిసిఎస్ పిసి కిరణ్, సిసిఎస్ పిసి సంతోష్, 1265 పిసి సంతోష్, సిసిఎస్ పిసి రమేష్, మల్లాపూర్ పిసి సురేష్ అధికారులను జగిత్యాల ఎస్పీ భాస్కర్ అభినందించారు.

# ఖజానాకు రూ.98 వేల కోట్ల ఆదాయం

### భారీగా పెరిగిన పన్ను, పన్నేతర రెవెన్యూ

### బడ్జెట్‌లో 1,16,655 కోట్ల అంచనా

### ఆర్థిక సంవత్సరాంతానికి మించనున్న అంచనాలు

### నెలలో పెట్రోలు, డీజిల్‌పై వ్యాట్ ద్వారా రూ.1,402

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్ను, పన్నేతరల ద్వారా గత గత నెలాఖరు నాటికే 98,141 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. 2022-23 వార్షిక బడ్జెట్‌లో 1,16,655 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరతాయని అంచనా వేయగా ఇప్పటికే 84 శాతం మేర వృద్ధి రేటు నమోదైంది. ఆర్థిక శాఖ అధికవర్గాల సమాచారం మేరకు తెలంగాణ సర్కార్‌కు పెట్రోలు, డీజిలుపై వ్యాట్ ద్వారా ఒక్క నెలలోనే 1,402 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 మార్చి 31తో ముగియడానికి ఇంకా సమయం ఉండగానే రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్నుల రాబడులు జనవరి నెల చివరి నాటికి 12 శాతం వృద్ధితో 10 వేల కోట్ల రూపాయలకు పైగా పెరిగాయి. ఇక పన్నేతర ఆదాయాలను పరిగణనలోకి తీసుకుంటే గత నెలాఖరు నాటికి ప్రభుత్వం మొత్తం ఆదాయం 98,141 కోట్ల రూపాయలకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 83,223 కోట్ల రూపాయల మొత్తం ఆదాయాలతో పోలిస్తే ఇది 18 శాతం మేర గణనీయమైన పెరుగుదల కావడం విశేషం. 2021-22లో ఇదే కాలంలో నమోదైన 53,655 కోట్ల రూపాయల నుండి 2022-23 సంవత్సరం జనవరి చివరి నాటికి వాణిజ్య పన్నుల ద్వారా 58,966 కోట్ల రూపాయలకు పెరిగింది. అదేవిధంగా మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకం రూపంలో వచ్చిన ఆదాయం 14,596 కోట్ల రూపాయల నుండి 14,747 కోట్ల రూపాయలకు పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యంపై వ్యాట్, ఎక్సైజ్ సుంకం ద్వారా 31,077 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేసిన ప్రభుత్వం జనవరి చివరి నాటికి 26,501 కోట్ల రూపాయలను సంపాదించింది. ఇందులో మద్యంపై వ్యాట్ ద్వారా 11,905 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ సుంకం ద్వారా 14,596 కోట్ల రూపాయలు వచ్చాయి. కాగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పెరిగిన ఆస్తి లావాదేవీల కారణంగా పన్నేతర విభాగంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా ఆదాయం 9,626 కోట్ల రూపాయల నుండి 11,829 కోట్ల రూపాయలకు పెరిగింది. భూముల విక్రయాల ద్వారా 15,500 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం వస్తుందని అంచనా వేయగా, ఇందులో జనవరి చివరి నాటికి 7 వేల కోట్ల రూపాయలు వచ్చాయి. అయితే హెచ్ఎండిఎ, టిఎస్ఐఐసి మార్చి నెలాఖరు లోపు మరికొన్ని భూముల వేలాన్ని వేస్తుండటంతో లక్ష్యాన్ని మించిన ఆదాయం వస్తుందని లెక్కవేస్తున్నారు. ఇక వాహనాలపై పన్నులు, రవాణా అనుమ తులు, ఇసుకు విక్రయాలు, మైనింగ్ ఫీజుల కారణంగా రవాణా, మైనింగ్ శాఖల ద్వారా ఆదాయం గణనీయంగా పెరిగాయి.

రవాణాశాఖ ద్వారా 3,233 కోట్ల రూపా యల నుండి 5,304 కోట్ల రూపాయలకు, మైనింగ్ శాఖ ద్వారా 1,962 కోట్ల రూపాయల నుండి 7,008 కోట్ల రూపాయలకు ఆదాయం పెరిగింది.



కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన రిజర్డ్ ఇయన్ పగ్, నళినీ రఘురామన్‌లకు మెమొంటోలు అందించిన కొత్వాల్ ఆనంద్.

## కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన దక్షిణాసియా జాతీయ భద్రతా డైరక్టరేట్ ఎస్ఓసి ప్రాంతీయ కో ఆర్డినేటర్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దక్షిణాసియా జాతీయ భద్రతా డైరక్టరేట్, ఎస్ఓసి ప్రాంతీయ కో ఆర్డినేటర్ రిచర్డ్ పగ్, హైదరాబాద్‌లోని బ్రిటీష్ హై కమిషన్‌లో తెలుగు రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక సలహాదారు నళినీ రఘురామన్‌లు బుధవారం కమాండ్ కంట్రోల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వీరు పలు అంశాలపై చర్చించారు. ఇదే సమయంలో కమాండ్ కంట్రోల్ నిర్మాణం, దీని అవశ్యకత, దీనివల్ల ఒనగూరిన ప్రయోజనాలు, భద్రతా పరమైన అంశా లలో సాధించిన విజయాల గురించి ఆనంద్ వారికి వివరించారు. కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన రిచర్డ్ పగ్, నళిని రఘురామన్‌లకు కొత్వాల్ మెమొంటోలను అందించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొస్టేట్‌కు ఆపరేషన్ లేకుండా చికిత్స: కేర్ హాస్పిటల్ యూరాలజీ హెడ్ వంశీకృష్ణ



**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రొస్టేట్ సమస్యతో బాధపడుతున్న పురుషులకు ఆపరేషన్ అవసరం లేకుండా అధునాత చికిత్స యూరోలిఫ్ట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ పి వంశీకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా తమ హాస్పిటల్‌లో సాధారణంగా ప్రొస్టాటిక్ ఎన్లార్జ్‌మెంట్ అయిన బిపిహెచ్‌కు నాన్ సర్జికల్ ప్రక్రియ ద్వారా చికిత్సను అందిస్తున్నామన్నారు. యూరోలిఫ్ట్ లోకల్ ఎనస్థీషియా కింద నిర్వహించబడే ఒక డే కేర్ ప్రక్రియ ఇదని తెలిపారు. దీని కోసం హాస్పిటల్‌లో ఉండనక్కర లేదని చెప్పారు. ఈ విధానం చాలా సరళమైన, ముక్కుసూటి ప్రక్రియ అని వెల్లడించారు. ఈ నాన్ సర్జికల్ ఎండోస్కోపిక్ విధానంలో మూత్ర విసర్జన మార్గంలోకి ఒకసున్నితమైన స్కోప్ పంబడుతుందని, అడ్డుపడుతున్న ప్రొస్టేటిక్ టిష్యూ దాని గోడలకు అంటించబడుతుందన్నారు. తద్వారా మూత్ర విసర్జన మార్గం స్వేచ్ఛగా మారుతుందని చెప్పారు.

ఈ ప్రక్రియకు 10 నుండి 15 నిముషాల సమయం పడుతుందని, రోగి అదే రోజు మూత్ర పైపు లేకుండా ఇంటికి వెళ్లిపోవచ్చ న్నారు. లైంగిక పనితీరును నిలుపుకోవాలనుకునే, జీవిత కాలం మందులు తీసుకోని పురుషుల్లో ఇది ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని స్పష్టం చేశారు. హాస్పిటల్ ఆపరేటింగ్ అధికారి నీలేష్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎఫ్ఏ వారి అనుమతితో గోల్డ్ స్టాండర్డ్ ట్రీట్మెంట్ ఆప్షన్ లభించిందన్నారు.

## లిక్కర్ స్కాం...బుచ్చిబాబు బెయిల్ పిటిషన్‌పై నేడు వెలువడనున్న తీర్పు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడుగా వున్న హైదరాబాద్ వాసి గోరంట్ల బుచ్చిబాబు బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవె న్యూ కోర్టు నేడు తీర్పు వెలువరించనుంది. ఈ కేసులో నిందితులుగా వున్న ఐదుగురికి కోర్టు మంగళవారం బెయిలు ఇచ్చిన సంగతి తెలిసిందే. బుచ్చిబాబు బెయిలు పిటిషన్‌కు సంబంధించిన పిటిషన్‌పై బుధవారం నాడు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఇటీవలే బుచ్చిబాబు రిమాండును రెండు వారాలు పొడిగించడం తెలిసిందే. ఇదే సమయంలో బుచ్చిబాబు తరపున బెయిల్ పిటిషన్ దాఖలు కాగా దీనిపై విచారించిన న్యాయస్థానం గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు దీనిపై తీర్పు వెలువరించనున్నట్లు తెలిపింది.

## దళిత కౌన్సిలర్‌పై ఎస్ఐ దాడి

### అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించిన కౌన్సిలర్ చక్రపాణి

### ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఏసిపి ఉదయరెడ్డికి కౌన్సిలర్ ఫిర్యాదు



**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** దళిత కౌన్సిలర్‌ని దాడి చేసి అవమానపరిచారని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనతో ఉద్రిక్తంగా మారిన సంఘటన మంగళవారం రాత్రి భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో చోటుచేసుకుంది. కౌన్సిలర్ పెద్దల చక్రపాణి తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి దళిత శక్తి ప్రొగ్రాంలో భాగంగా విశారదన్ పాదయాత్ర రానున్న క్రమంలో దానికి సంబంధించిన కార్యకర్తలు కౌన్సిలర్ పెద్దల చక్రపాణిని సంప్రదించి పట్టణ కేంద్రంలో దిమ్మె నిర్మాణం చేసుకుంటామని అడిగారని, దానికి సంబంధించి స్థానిక మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డిని అడిగి ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ వద్ద ఏర్పాటు చేసుకోమని వారికి కౌన్సిలర్ చెప్పారని, దళిత శక్తి కార్యకర్తలు దిమ్మె నిర్మాణం చేసుకుంటున్న క్రమంలో మంగళవారం రాత్రి ఎస్సై సైదిరెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకుని దిమ్మ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని వెంటనే తొలగించాలని చెప్పి మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. ఎస్ఐ తన సిబ్బందిని పిలిపించి కౌన్సిలర్‌లు అని కూడా చూడకుండా తీవ్ర దుర్భాషలాడుతూ వెంటనే ఇతన్ని అరెస్ట్ చేయాలని గల్లా పట్టుకుని జీప్ ఎక్కించే క్రమంలో కౌన్సిలర్ చక్రపాణి చొక్కా పూర్తిగా చినిగిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని దళిత కౌన్సిలరును ఇంత అవమానం పరిచిన ఎస్ఐ సైదిరెడ్డి అహంకారానికి నిదర్శనమని వెంటనే స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన దీక్ష చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న చౌటుప్పల్ ఏసీపీ ఉదయరెడ్డి రూరల్ సిఐ మహేష్ పోచంపల్లికి చేరుకుని పరిస్థితులపై ఆరా తీశారు. ఏసీపీ ఉదయ రెడ్డి స్థానిక దళిత సంఘాల నాయకులతో మాట్లాడుతూ.. గత మూడు రోజుల క్రితమే సుమారు 5 విగ్రహాల కమిటీల నాయకులు పోలీస్ స్టేషన్‌లోకి పిలిపించి 60 మందిని బైండోవర్ చేస్తామని, వారికి తెలిపాం కాని పోచంపల్లిలో ఎలాంటి విగ్రహాలు కానీ దిమ్మలు కాని ఏర్పాటు చేయడానికి అనుమతులు లేవని ముందస్తుగానే తెలిపామని వారు తెలిపారు. జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేపడతామని దళిత సంఘాల నాయకులకు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

## వాతావరణ రిస్కులను ఏకీకృతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం

### రిజర్వ్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్‌నాయర్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ఆర్థిక స్థిరత్వ పర్యవేక్షణలో వాతావరణ సంబంధిత రిస్కులను ఏకీకృతం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ (నియంత్రణ విభాగం) సునీల్ నాయర్ స్పష్టం చేశారు. వాతావరణ మార్పు రిస్క్ మేనేజ్‌మెంట్, ఇండియన్ అండ్ గ్లోబల్ పర్‌స్పెక్టివ్స్ అనే అంశంపై హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పు రిస్క్ మేనేజ్‌మెంట్‌పై రెగ్యులేటర్ దృక్పథం అవసరమన్నారు. రిజర్వ్ బ్యాంక్ 2021 ఏప్రిల్ నెలలో నెట్‌వర్క్ ఫర్ గ్రీనింగ్ ది ఫైనాన్షియల్ సిస్టమ్ (ఎన్‌జిఎఫ్ఎస్)లో చేరిందని తెలిపారు. స్వచ్ఛంద ప్రాతిపదికన, ఉత్తమ అభ్యాసాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

అంతేకాకుండా పర్యావరణ మరియు వాతావరణ రిస్క్ మేనేజ్‌మెంట్ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఎస్‌బిఐ డైరక్టర్ అశ్వినీకుమార్ తివారి మాట్లాడుతూ క్లైమేట్ ఫైనాన్స్, క్లైమేట్ రిస్క్‌కు తగిన విధంగా సమర్థవంతమైన నియంత్రణ అవసరమని చెప్పారు. అంతర్గత శిక్షణ, సెమినార్లు, చర్చలు తదితర వాటి ద్వారా పరివర్తన ప్రమాదాన్ని, సామర్థ్యాన్ని పెంపొందిం చడంలో బ్యాంకులు తమ ఉద్యోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకులు, కన్సల్టెంట్‌లు, వాతావరణ రిస్క్ నిపుణులు తదితరులు హాజరయ్యారు.

# బంజరుపల్లిలో బరితెగించిన కులపెద్దలు

### అక్రమ సంబంధం ఆరోపణలతో ఆటవిక చర్య

### ఎర్రగా కాల్చిన గడ్డపారను పట్టుకోవాలని హుకుం

### తప్పు చేయలేదని గడ్డపారను పట్టుకున్న యువకుడు

### ములుగు పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడి భార్య



**ములుగు, మార్చి 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న బంజరుపల్లిలో ఓ కులానికి చెందిన కులపెద్దలు అమానుషంగా ప్రవర్తించి ఆటవిక చర్యకు పూనుకున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బంజరుపల్లి (ప్రస్తుతం గ్రామపంచాయతీ) గ్రామానికి చెందిన జగన్నాథం గంగాధర్ అనే వ్యక్తి అదే గ్రామా నికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని గ్రామపెద్దల సమక్షంలో పం చాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీ గత మూడు నెలలు గా సాగుతుండగా పరిష్కారానికి రాలేదు. సదరు వ్యక్తి తాను తప్పు చేయలేదని ఎంత మొతుకున్న గ్రామానికి చెందిన కులపెద్దలు వినలేదు. నీవు తప్పు చేయ కుంటే కులం కట్టుబాటు ప్రకారం మేము పెట్టిన పరీక్షకు సిద్ధమై నీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని తీర్పు చెప్పారు. అలాగే కొంత డబ్బును కూడా చెల్లించాలని హుకుం జారీ చేశారు. విధిలేని పరిస్థితిలో ఏం చేసేది లేక అందుకు తాను సిద్ధమేనని చెప్పడంతో కులపెద్దలు బుధవారం ఉదయాన్నే లక్నవరం సరస్సు వద్దకెళ్లి పిడకలతో మంట ఏర్పాటు చేసి అందులో గడ్డపార ఉంచి ఎర్రగా కాల్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి స్నానం చేసి వచ్చి దాని చుట్టు తిరుగుతూ నేను ఏ తప్పు చేయలేదని అంటూ నిప్పులలో ఎర్రగా కాలుతున్న గడ్డపారను చేతులతో పట్టుకుని నిప్పుల నుండి బయటకు తీశాడు. ఆ తరువాత తిరిగి అదే చెరువులోకి వెళ్లి తిరిగి మరో స్నానం చేసి వచ్చాడు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్నప్పటికీ సదరు వ్యక్తిని రూ. 11 లక్షలు నగదును కుల కట్టుబాట్ల ప్రకారం చెల్లించాలని కులపె ద్దలు తీర్పునిచ్చి వసూలు చేశారు. కులపెద్దల వేధింపులు భరించలేక జగన్నాథం గంగాధర్ భార్య ములుగు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే జగన్నాథం గంగాధరే త్రాగొచ్చి తనపై తప్పుడు ఆరోపణలు చేశారు. తాను గడ్డపార దుస్సుతానని పెద్దమనుషులపై ఒత్తిడి తెచ్చాడని, దీనితో కుల కట్టుబాట్ల ప్రకారం ఆన్‌లైన 950 పిడకలను తెప్పించి ఈ గత నెల 25న లక్నవరం చెరువు సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కొంత మంది చెబుతున్నారు.

# బిసిబిల్లు సాధనకు అన్ని రాష్ట్రాల సిఎంలను కలుస్తాం


### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

**హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికలల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని అందుకు సహకరించాలని డిమాండ్ చేస్తూ దేశంలోని అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పర్యటించి అన్నిరాష్ట్రాల సిఎంలను కలవడంతోపాటు ఆయా రాష్ట్రాల్లోని పార్టీల అధ్యక్షులను కలిసి కేంద్రంపై వత్తిడి పెంచుతామన్నారు. దేశవ్యాప్తంగా బిసిలకు 56శాతం ఉన్నప్పటికీ ఓట్లేసే యంత్రాలుగానే ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. ప్రపంచంలో ఏదేశం లోనూ మెజార్టీ ప్రజలను అణిచివేయడం లేదని కేవలం భారతదేశంలోనే రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం, సామానిక న్యాయం అమలు కావడం లేదన్నారు. అందుకే బిసిలకు విద్యా, ఉద్యోగ ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో జనాభా ప్రకారం వాటా ఇచ్చే విధంగా బిసిబిల్లును పెట్టాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా బిసిసంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శిగా జి.వెంకట కిషన్‌ను నియమిస్తూ నియామక పత్రంఅందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు భూపేష్‌సాగర్, నీల వెంకటేష్, కోలాజనార్ధన్, ప్రశాంత్, రాజేందర్, నందగోపాల్, సుమన్, రాబిన్, నిఖిల్, శిమమ్మ పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి తృటిలో తప్పిన ప్రమాదం



ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి ప్రాథమిక చికిత్స చేస్తున్న దృశ్యం

**కీసర,మార్చి 1,ప్రభాతవార్త:** ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి వ్యక్తిగత పని నిమిత్తం కీసరకు బుదవారం వచ్చి వెలుతుండగా కీసర ఔటర్ రింగ్ రోడ్డు దగ్గరికి రాగానే ఎమ్మెల్యే ఫార్చునర్ కారు ముందు ఇంకో కారు వెలుతుండగా ఆ కారుకు కుక్కలు అడ్డు రావడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి కారు డ్రైవర్ సడన్ బ్రెక్ వేసి కుక్కను తప్పించబోయాడు. సడన్ బ్రేక్ వేయగా ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి కారు డాష్‌బోర్డుకు గట్టిగా తగలడంతో కాలుకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో కీసరలోని ఒక కార్ డెకర్‌లో ప్రాథమిక చికిత్స చేసి ఇంటికి తీసుకువెళ్లారు. తాను సురక్షితంగా ఉన్నానని కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి కోరారు.

# జి20కూటమిలో తొలిసారిగా భారీ ఎత్తున విదేశాంగమంత్రుల సదస్సు



## రాష్ట్రపతిభవన్ సాంస్కృతిక కేంద్రంలో సదస్సుకు ఏర్పాట్లు పూర్తి

## చైనా విదేశాంగమంత్రితో భారత మంత్రి జైశంకర్ భేటీ

## ఆర్థికనేరగాళ్ల దేశీయ, విదేశీ ఆస్తులను కూడా జప్తుచేయాలన్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ,మార్చి 1:** జి20 దేశాల కూటమి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా భారీ ఎత్తున విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిస్తోంది. జి20 కూటమికి అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ గురువారం ఈసమావేశాన్ని రాష్ట్రపతిభవన్ సాంస్కృతిక కేంద్రంలోనిర్వహిస్తోంది. సుమారు 40 ప్రతినిధిబృందాలు ఈ సమావేశంలో పాల్గొంటున్నాయి. అలాగే 30కిపైగా అంతర్జాతీయ సంస్థలు కూడా ఈ సమావేశంలోపాల్గొంటున్నట్లు విదేశాంగశాఖ కార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు.జపాన్ విదేశాంగమంత్రి యోషిమాసా హయాషి కూడా ఈ సమావేశానికిరావడం లేదన్నారు. భారత్ జపాన్ రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్య బంధాలు పటిష్టంగా ఉన్నాయన్నారు. అలాగే భారత విదేశాంగమంత్రి డా.జైశంకర్ తన చైనా విదేశాంగమంత్రి క్విన్ గాంగ్‌తో భేటీ అవుతారు. ఇప్పటికే విదేశాంగమంత్రి వివిధ దేశాల తన శాఖల మంత్రులతో సంప్రదింపులు చర్చలుప్రారంభించారు. రెండోరోజు కూడా జైశంకర్ మరికొందరు మంత్రులను కలుసుకుంటారు. ఉక్రెయిన్ రష్యా మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఇప్పటి తంగా జి20 విదేశాంగమంత్రుల సమావేశంలో ఇదొక అంశంగా చర్చకు వస్తుందన్నారు. అలాగే యుద్ధం వల్ల ఆర్థిక ప్రభావం, అభివృద్ధిపై ప్రభావం వంటి వాటిపైనా చర్చలుజరుపుతారు. ఈ సదస్సులో బ్రెజిల్,టర్కీయే, ఆస్ట్రేలియా, నైజీరియా, మెక్సికో వంటి దేశాలకు చెందిన మంత్రులు ఇప్పటికే హాజరయ్యారు. ఇక విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత మంత్రి రెండు సెషన్లకు అధ్యక్షత వహిస్తారు. మొదటి సెషన్‌లో ఆహార భద్రత, ఇంధన సంరక్షణ, భద్రత అంశాలుంటాయి. రెండో సెషన్‌లో ఉగ్రవాదం, నార్కొటిక్స్, అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యంపై తర్ఫీదు,అంతర్జాతీయ స్థాయిలోప్రతిభావంతులకోసం అన్వేషణ వంటి అంశాలు పోటీపడేసందర్భంలో భారత విదేశాంగశాఖ కార్యదర్శి వినయ్ క్వాత్రా తెలిపారు.

అలాగే ఇదే సమావేశం సందర్భంగా బుధవారం కేంద్రమంత్రి జితేంద్రసింగ్ మాట్లాడుతూ పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్ల దేశీయ ఆస్తులతోపాటు విదేశీ ఆస్తులను కూడా జప్తుచేసే క్రమం వేగవంతంచేయాలని, దీనివల్ల పరారీనుంచి స్వదేశానికి తప్పకుండా తిరిగి వస్తారన్నారు. ఆర్థికనేరగాళ్ల సమస్యలు అన్ని దేశాల్లోను ఉన్నాయని, ఆర్థికనేరాలు వెలుగులోకి రావడంతో దేశ సరిహద్దులు దాటివెళ్లి తలదాచుకోవడం పరిపాటిగా మారిందని ఆయన అన్నారు. అలాగే భారత నేరగాళ్లపై జారీచేసిన నాన్‌బెయిలబుల్‌వారంట్లను విదేశాల్లో పరిగణనలోకి తీసుకుని నేరగాళ్లను అప్పగించేప్రక్రియను వేగవంతంచేస్తే ఆర్థికనేరాలు భారీగా తగ్గుతాయన్నారు.

# ఫార్మాలో భారీ అగ్నిప్రమాదం

కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రమాదంలో మృతిచెందిన కమిస్టు నరేందర్ 20రోజులక్రితమే భద్రాద్రిజిల్లా కొత్తగూడెం నుండి వచ్చికెమిస్టుగా పనిలో చేరగా మృతిచెందిన మరో కార్మికుడు వెస్టుబెంగాల్ రాష్ట్రంనుండి వచ్చి జీడిమెట్లలోని కెమికల్ కంపెనీలో మృత్యువాత పడటం శోచనీయం. బుధవారం ఉదయం 10.30గంటల సమయంలో రియాక్టర్‌ను శుభ్రం చేస్తుండగా ఒక కెమికల్ మరో కెమికల్‌తో రియాక్షన్‌తో ఒక్కసారిగా పేలిపోయింది. ఈసంఘటనతో జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కెమికల్ కంపెనీల నిర్వాహకులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డట్టయింది. సంఘటన జరిగిన వెంటనే విషయం తెలుసుకున్న జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్, సబ్‌ఇన్‌స్పెక్టర్ మన్మధ్‌లు తమబృందంతో సంఘటన స్థలానికి వెళ్లి వివరాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# ప్రాణాలకు శ్రీరామరక్ష 'సిపిఆర్'

జరుగుతుందన్నారు. సిపిఆర్ ప్రక్రియ ద్వారా సేవలు అందించటానికి సమయస్ఫూర్తి అవగాహన కీలకమని అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఆర్ శిక్షణ ఇవ్వటానికి మున్సిపల్, హెల్త్, పోలీసు, పంచాయతీరాజ్ వివిధ శాఖల వారికి శిక్షణ ఇవ్వటానికి నిర్ణయించినట్లు తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీల వారికి, అపార్ట్‌మెంట్‌వారికి, జనావాసాల మధ్య ఉండే వారికి శిక్షణ ఇవ్వటం అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులకు కూడ శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. చెడు అలవాట్లు, పనివత్తిడి , కరోనాతో కూడ కొందరు కార్డియోతో ప్రాణాలు కోల్పోవటం జరుగుతుందని, ప్రాణాలు పోకముందే ముందస్తుగ కుప్పకూలినపుడు వెంటనే సిపిఆర్ చేస్తే ప్రాణాలతో కాపాడటానికి అవకాశం ఉందన్నారు. చాతి పై భాగంపై రెండు చేతులతో బలంగ పెషర్ చేయటం వల్ల గుండె, ఊపిరితిత్తులు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. మొదటి దశలో 1200ఎఇడిలు సుమారు 12కోట్ల రూపాయలతో నెలరోజుల్లో కొనుగోలు చేసి ఏర్పాటు చేయటం జరుగుతుందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఓ వ్యక్తి కుప్పకూలి పడిపోతే అక్కడే ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రాజశేఖర్ సిపిఆర్ ద్వారా ఓ వ్యక్తి ప్రాణాన్ని కాపాడారని, అదే విధంగ వరంగల్ కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ఓ వ్యక్తి కుప్పకూలి పడిపోతే అక్కడే ఉన్న ఆ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ సిపిఆర్ పద్దతి ద్వారా వ్యక్తి ప్రాణాన్ని కాపాడరని అన్నారు. ప్రజలకు అత్యవసర ఆరోగ్యసేవలు అందించటానికి ఎఇడి పరికరాలు అన్ని చోట్ల ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కల ద్వారా స్వచ్ఛమైన గాలి, మిషన్‌భగీరథ ద్వారా త్రాగునీరు, నదీ జలాల ద్వారా పంట పొలాలకు నీరు అందించి ఆహారం అందించటానికి కృషి చేస్తుందన్నారు. ప్రధానంగ మానవ జీవితంలో ఆరోగ్యంగ ఉండటానికి ప్రతి మనిషికి వ్యాయామం, శ్రమ అవసరమని, ఆరోగ్యతెలంగాణగ ఉండే విధంగ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మంత్రి కెటిఆర్ మామ కూడ సడన్ కార్డియోస్టోక్‌తోనే ప్రాణాలు కోల్పోయారని, ప్రజల ప్రాణాలు కాపాడటానికి సిపిఆర్ ప్రక్రియ శిక్షణ,అవసరమని మంత్రి కెటిఆర్ గుర్తించి ఆలోచించారని మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు. సిపిఆర్ శిక్షణ పొంది ఆరోగ్యసేవలు అందించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు వచ్చాక ఆరోగ్యసేవలు పెరిగాయని, ఆరోగ్యతెలంగాణ సాధనకు సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్, బస్తీదావాఖాణాలు, పల్లె దావఖానాలు వచ్చాయని, ప్రతి పౌరుడి ఆరోగ్యసేవలు ముఖ్యమని గుర్తించి కంటి వెలుగు వంటి కార్యక్రమాలు కూడ నిర్వహిస్తుందన్నారు. ప్రతి జిల్లాలో ఆరోగ్యసంస్థలు పెరిగి వైద్య విద్య రంగంలో ఎంతో మందికి అవకాశాలు దక్కాయన్నారు. మనిషి శరీరానికి శ్రమ లేకపోవటం వల్లనే జీవితంలో ఆరోగ్యసమస్యలు వస్తున్నట్లు తెలిపారు. ఎక్కువగా గుండె సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారని అన్నారు. 19ఏళ్ల బాలుడు కుప్పకూలి పడిపోవటం, మరొకరు 34ఏళ్ల వయస్సుగల వ్యక్తి జిమ్ చేస్తూ కుప్పకూలి పడిపోవటం ప్రాణాలు కోల్పోవటం జరిగిందన్నారు. సిపిఆర్ చేయటం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని సంయుక్తంగ అన్ని శాఖలతో కలిసి సిపిఆర్ శిక్షణ ఇవ్వటానికి నిర్ణయించామన్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవ తీసుకుని చర్చించి సిపిఆర్ శిక్షణ ఇవ్వటానికి నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు.జిహెచ్ఎంసి పరిధిలో సుమారు లక్ష మందికి శిక్షణ ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాల్లో వందల సంఖ్యలోనైనా శిక్షణలు ఇప్పిస్తే ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అత్యవసరంగ సిపిఆర్ చేయటం వల్లనే ప్రాణాలు కాపాడటానికి సాధ్యమని అన్నారు. జనవసంచారం ఉండే ప్రదేశాల్లో, వివిధ సంస్థల వద్ద, కలెక్టరేట్‌ల వద్ద, సచివాలయం వద్ద, జిహెచ్ఎంసి వద్ద సిపిఆర్ శిక్షణ పొందిన వారు ఉంటే ఎంతో దోహదపడుతుందన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ 8,500మందికి సిపిఆర్ శిక్షణ ఇవ్వటానికి గుర్తించినట్లు తెలిపారు. విద్య, వైద్య రంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌లో ఉందని, వైద్య ఆరోగ్యసేవలు పెరిగాయని అన్నారు. మెడికల్ పిజి, ఎంబిబిఎస్ సీట్లలోనే దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గ ఉందన్నారు. సిపిఆర్ శిక్షణ పొంది అత్యవసర ఆరోగ్యసేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, టిఎస్ ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్,హెల్త్ సెక్రటరీ రిజ్వీ, ఫ్యామిలీహెల్త్ కమిషనర్ శ్వేతామహంతి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్, డిహెచ్ శ్రీనివాస్‌రావు, ఎండి చంద్రశేఖర్‌రెడ్డి, జీవికె ఇఎంఆర్ఐ డైరక్టర్ కృష్ణంరాజు,మేడ్చల్ డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాస్, మున్సిపల్‌శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడకు రూ.50 కోట్లు, తిమ్మాపూర్ వెంకటేశ్వర ఆలయానికి రూ.7కోట్లు : సిఎం కెసిఆర్

## ఆలయంలో పూజలు జరిపిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి1:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు,రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఇది కూడా ఒక కారణమని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో సిఎం కెసిఆర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో స్వామివారికి చేయించిన 2 కిలోల బంగారు కిరీటాన్ని స్వామివారికి కెసిఆర్ సతీమణి అలంకరించారు. వెంకటేశ్వరస్వామి కళ్యాణం అనంతరం స్థానిక ఎమ్మెల్యే,స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం కెసిఆర్ పాల్గొని ప్రసంగించారు. సమైక్య పాలనలో నిజాంసాగర్ దుస్థితిని ప్రజలకు వివరించిన సిఎం కెసిఆర్... సాగర్ మరోసారి ఎండిపోయే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ తిరుపతి దేవస్థానంగా ప్రసిద్ధి చెందిన తిమ్మాపూర్ వెంకటేశ్వరస్వామి ఆలయానికి గతంలో రూ.23 కోట్లు మంజూరు చేయగా... తాజాగా అదనంగా మరోరూ.7కోట్లు మంజూరు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. తెలంగాణ ప్రాంతమంతా పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నానని చెప్పారు. గతంలో తాను ఇక్కడికి వచ్చినప్పుడు ఓ మాదిరిగా ఆలయం ఉండేదని, ఆలయాన్ని అభివృద్ధి చేయాలని అప్పట్లో అనుకున్నామని తెలిపారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్వయంగా కొద్దిమంది మిత్రులతో కలిసి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారని తెలిపారు. ఈ ప్రాంతంలో కొన్ని పనులు చేయాల్సి ఉందని, వాటిని త్వరలోనే పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని కెసిఆర్ పేర్కొన్నారు. అదే విధంగా బాన్సువాడ నియోజకవర్గానికి రూ.50కోట్లు మంజూరు చేస్తున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రజాసేవ, ఆయన తనకున్న అనుబంధాన్ని కెసిఆర్ గుర్తు చేసుకున్నారు. తానున్నని రోజులు పోచారం ప్రజలకు సేవ చేయాల్సిందేనన్న కెసిఆర్.... బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎంతో కష్టపడ్డారని పేర్కొన్నారు. పోచారం ఇంకెంతో కృషి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, తాను మంజూరు చేసిన నిధులు ఎక్కడెక్కడ ఉపయోగిస్తారో పోచారంకే వదిలేస్తున్నామని తెలిపారు. పోచారం వయసు పెరుగుతోందని, అయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాన్సువాడకు ఆయన ఇంకా సేవ చేయాల్సిందేనని, నాకు కూడా 69 ఏళ్లు వచ్చాయి, ముసలోడిని అవుతున్నా ఈ సందర్భంగా సిఎం సరదాగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి,ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్,పలువురుఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,పార్టీనాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల డైట్ చార్జీలు 25 శాతం పెంపు!

## ప్రతీ నెలా అదనంగా రూ.275 కోట్ల మేర భారం

## ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి పంపిన మంత్రులు

## హరీశ్ ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబధించిన హాస్టళ్ల విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. ఈ మేరకు ప్రతి నెలా అదనంగా రూ.275 కోట్ల మేరకు ప్రభుత్వ కేటాయింపులు పెరగనున్నాయి. మొత్తంగా ప్రతి ఏడాది రూ.3320 కోట్ల మేరకు నిధులను అదనంగా వెచ్చించాల్సి రానుంది. ఇందుకు సంబంధించి బుధవారం ఆర్థిక శాఖ మంత్రి టి.హరీశ్‌రావు సారథ్యంలోని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్,అన్ని సంక్షేమ శాఖల ముఖ్య కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.. ఈ భేటీలో పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుత డైట్ చార్జీలను 25 శాతం పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పంపించారు. 2012,2017లో పెంచిన తర్వాత ప్రస్తుత ధరల పెంపును అమల్లోకి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలోని 8లక్షల 59వేల 959 విద్యార్థులతో పాటు మోడల్ స్కూళ్లు,కస్తూరిబా విద్యాలయాలు, సాధారణ గురుకులాల్లోని హాస్టల్ విద్యార్థులకు సైతం ఈ నిర్ణయంతో కడుపునిండా పోషకాహారం రాష్ట్ర సర్కార్ అందించబోతుంది. దేశంలో మహారాష్ట్ర,ఉత్తరప్రదేశ్,కర్ణాటక తదితర ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధిక డైట్ చార్జీలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతి నెల 3వ తరగతి నుండి 7వ తరగతి వరకూ 1,200 రూపాయలు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకూ గతంలో ఉన్న రూ.1100ను రూ. 1,400కు, ఇంటర్ నుంచీ పీజీ వరకు రూ.1500 నుంచి రూ. 1,875 చొప్పున డైట్ చార్జీలను పెంచాలని ప్రతిపాదించారు. వాటికి అదనంగా ప్రతీ నెల ఒక్కో విద్యార్థికి దాదాపు 15 కిలోల చొప్పున రూ.47కోట్లతో 14,514 మెట్రిక్ టన్నుల బలవర్ధక సన్న బియ్యాన్ని అందిస్తుంది. అందుకోసం రూ.560 కోట్లను వెచ్చించి సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అందిస్తున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం ఓ ప్రకటనలో పేర్కొంది.

**డైట్ చార్జీలకు ఏటా రూ.16వేల కోట్లు**

కాగా, తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల డైట్ చార్జీలను గణనీయంగా పెంచిన నేపథ్యంలో ఏటా అదనంగా భారీగా నిధులను కేటాయించాల్సి ఉంది. ప్రభుత్వం ప్రస్తుతం ప్రతి నెలా రూ.1053.84 కోట్లను కేవలం డైట్ చార్జీల కోసమే వెచ్చిస్తున్నది. సంవత్సరానికి దాదాపు 12,646.08 కోట్లను ఖర్చు చేస్తున్నది. అయితే ప్రస్తుతం పెంచిన డైట్‌చార్జీలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతీ నెలా అదనంగా రూ.275 కోట్ల మేర... మొత్తంగా ఏటా రూ.3302 కోట్ల మేరకు నిధులు అదనంగా వెచ్చించాల్సి రానుండటం గమనార్హం. దీంతో మొత్తంగా ప్రభుత్వం ఏటా డైట్ చార్జీల కోసం రూ.16వేల కోట్ల నిధులను వెచ్చించాల్సి రానుందని మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది.

**హాస్టళ్లను తరచూ తనిఖీ చేయాలి: మంత్రి హరీష్‌రావు**

2012 తర్వాత 2017లో డైట్ చార్జీలను పెంచారని ప్రస్తుతం 5 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 2023లోనూ డైట్ చార్జీలను పెంచాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో వసతిని కల్పిస్తున్నామని,వారికి మరింత మెరుగైన వసతుల కల్పన లక్ష్యంతో పది కంటే తక్కువ సంఖ్యలో ఉన్న హాస్టళ్లను వాటికి సమీపంలోని అదే శాఖ నిర్వహిస్తున్న సంక్షేమ గురుకులాలలో కలిపే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నెలలో తరచుగా జిల్లా కలెక్టర్ మొదలు తాలుకా స్థాయి యంత్రాంగం సంక్షేమ హాస్టళ్లు,గురుకులాలను తనిఖీ చేస్తూ విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడే నిద్రించాలని అధికారులకు మంత్రి సూచించారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, బీసీ సంక్షేమ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినాజెడ్ చొంగ్తూ, సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ కార్యదర్శి రొనాల్డ్ రోస్, మైనారిటీ గురుకుల సొసైటీ, కార్యదర్శి షఫీయుల్లా,బీసీ గురుకులాల కార్యదర్శి మల్లయ్యబట్టు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పెరిగిన ధరలకు అనుగుణంగా 60 శాతం పెంచాలి**

కాగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 60 శాతం వరకూ పెంచాల్సిన అవసరం ఉందని సంక్షేమ విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో కరోనాకు ముందు నిర్ణయించిన మెస్ చార్జీలనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకపోవడంతో నాణ్యత లేని, నాసిరకం భోజనమే దిక్కవుతోందని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అందిస్తున్న మెస్ చార్జీలు ఏ మూలకూ సరిపోవడం లేదు. కరోనా వైరస్ తర్వాత అన్నింటి ధరలు రెట్టింపు కంటే మించి పెరిగాయి. ఈ పెరిగిన ధరలతో నాణ్యమైన భోజనం అందడం లేదు. నీళ్ల చారు, పుచ్చిన కూరగాయలు వంటి వాటితో కాలం గడుపుతుండటంతో పౌష్టికాహార లోపంతో పలువురు విద్యార్థులు కొట్టు మిట్టాడుతున్నారు. నెలలో నాలుగుసార్లు ఇవ్వాల్సిన మాంసాహారాన్ని ఒకటి, రెండు రోజులకు కూడా ఇవ్వడం లేదు. 2017-18 సంవత్సరంలో మెస్ చార్జీలను తరగతుల వారీగా 950 రూపాయల నుండి 1,500 రూపాయలకు పెంచారు. తరగతులను పరిగణనలోకి తీసుకుని ఒక్కో విద్యార్థికి రోజుకు 31.66 రూపాయల నుండి 50 రూపాయలుగా నిర్ణయించారు. చిన్న పిల్లలకు మెస్ చార్జీలు 950 రూపాయలుగా నిర్ణయించి రోజుకు 31.66 రూపాయల చొప్పున ఖర్చు చేస్తున్నారు. అయితే భారీగా పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం 60 శాతం వరకూ మెస్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని అధికారవర్గాలే భావిస్తున్నాయి. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాలేజీ హాస్టళ్ల విద్యార్థులకు 3 వేల రూపాయల వరకూ పెంచాలనే డిమాండ్ వారి తల్లిదండ్రుల నుండి వస్తోంది.

# ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి పెరగనున్న రుసుం

## జీవో 59ను సవరిస్తూ సర్కార్ కీలక నిర్ణయం, జీవో నం.22 జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి1:** పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి జీవో 59 కింద క్రమబద్ధీకరణ కోసం అయ్యే మొత్తాన్ని దరఖాస్తు తేదీ నాటి ధర ప్రకారం ఖరారు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 59వ జీవోకు సవరణ చేసింది. 2014 డిసెంబర్ 30న ఇచ్చిన ఉత్తర్వులో 2014 జూన్ 2వ తేదీ నాడు ఉన్న మార్కెట్ ధర ప్రకారం క్రమబద్ధీకరణ మొత్తాన్ని ఖరారు చేయాలని ఉంది. అయితే ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువ మార్కెట్ ధరలను పెంచింది. ఆయా ప్రాంతాల్లో ఉన్న డిమాండ్ ఆధారంగా సవరించింది.దీంతో ఆ ధరలకు అనుగుణంగానే క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో నెం. 22ను రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం సాయంత్రం విడుదల చేశారు. దీని ప్రకారం క్రమబద్ధీకరణ కోనసం దరఖాస్తు చేసుకున్న తేదీ రోజు ఉన్న మార్కెట్ ధర ప్రకారం మొత్తాన్ని నిర్ధారిస్తారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే జారీఅయిన డిమాండ్ నోటీసుల స్థానంలో కొత్త నోటీసులు ఇవ్వను న్నారు. తాజా ధరల ప్రకారం క్రమబద్ధీకరణ అయ్యేమొత్తాన్ని ఖరారు చేస్తారు.

# మురుగునీటి శద్ధి, వినియోగంలో ఏపి ముందంజ


**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** మురుగునీటి శుద్ధి, వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. నేషనల్ హైడ్రాలాజీ ప్రాజెక్టు వెలువరించిన తాజా నివేదికలో వివరించిందిమురుగునీటిని వృదా చేయకుండా శుద్ధి చేసి,పరిశ్రమల వినియోగానికి ఇతరత్రా వినియోగించే దిశలో ఏపి ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది.14 పట్టణాలు,కొన్ని నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించడాన్ని ఏపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.ఇలా శుద్ధి చేసిన నీటిని ఆక్వాకల్చర్‌కు అంటే చేపలు. రొయ్యల చేరువుల, పశుగ్రాసంసాగుకు. భూగర్భజలాల రీచార్చికి వినియోగిస్తున్నట్లు హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో 15శాతం మేర మురుగునీటి శుద్ధి చేస్తున్నారు. అందులో 22శాతాన్ని తిరిగి ఉపయోగిస్తున్నారని హైడ్రాలాజీ ప్రాజెక్టు వెల్లడించింది.దేశవ్యాప్తంగా మురుగునీటి శుద్ధి 21శాతంగా ఉంది,అందులో 9శాతం మాత్రమే తిరిగి వినియోగిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో శుద్ధిచేసిన మురుగునీటిలో 22శాతం వినియోగిస్తున్నారు.15పట్టణాలు,నగరాల్లో రోజుకు 535.45 మిలియన్ లీటర్లు శుద్ధి సామర్థ్యం ఉంది.ఇందులో రోజుకు 119.96 మిలియన్ లీటర్లుగా ఉందని హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో మురుగునీటి సమస్యను పరిష్కరించే దిశలో మురుగునీటి శుద్ధి కేంద్రాలను విరివిగా వినియోగించాలని సిఎం జగన్ ఆదేశించారు. విజయవాడతో పలు నగరాల్లో పంటకాల్వపై నిర్దేశిత ప్రదేశాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.భవిష్యత్తు అవసరాల్లో శుద్ధిచేసిన మురుగునీటి పరిశ్రమల్లోను వినియోగించాలని ఆదేశించారు.ఈ నీటిని స్టీల్‌ప్లాంట్‌తో సహా పలు భారీ పరిశ్రమలకు నీటి అవసరాలకు వినియోగించే అవకాశం ఉంది.

# రేపటి నుంచి తిరుమల దేవుని తెప్పోత్సవాలు

**తిరుమల, మార్చి 1ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజుల పాటు వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామి వారి పుష్కరిణిలో ఏర్పాట్లుచేశారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్స వాలు జరుగుతాయి.ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవ రోజు 5వతేదీ శ్రీదేవి భూదేవిసమేతంగా మలయప్ప స్వామి మూడుచుట్లు పుష్కరిణిలోచుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవ రోజు ఉభయ దేవేరులతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు.

ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకారసేవ, 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకాం 'సేవ, 7వతేదీ ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవలు రద్దుచేసింది.

# రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలి పేందుకు 3వతేదీ(రేపు) శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# ఎపిలో సద్దుమణిగిన జిఒ 22ఎ

**తిరుపతి,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని కొన్ని ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా విడుదలపై ఎట్టకేలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవ తీసుకుని వివాదాన్ని పరిష్కరించారు. దీంతో తిరుపతి నగరంలోని తాళ్ళపాక అన్నమాచార్యుల వారి, టిటిడికి సంబంధించిన 75ఎకరాల భూములరిజిస్ట్రేషన్‌లు యధావిధిగాచేసుకునేలాఐజిరిజిస్ట్రేషన్స్,స్టాంప్స్‌కు లేఖరాశారు.

# పార్టీని ప్రజలతో అనుసంధానం చేయండి, అన్ని వర్గాలకు సభ్యత్వాలను ఇవ్వండి

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంపై జిల్లాల వారీగా కాసాని టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి1:** తెలంగాణ అంతటా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వచ్చే పది రోజుల పాటు ఉద్యమ స్థాయిలో విజయవంతం చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్ని జిల్లాల్లోని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి ప్రారంభమైన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కొనసాగింపుపై ఆయన పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ శ్రేణులు,మహిళా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఆడబిడ్డలకు బొట్టు పెట్టి గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి మళ్లీ టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరాలని పిలుపునిచ్చారు.

# కేంద్రం ఎల్‌పిజి సిలిండర్ ధరలు పెంచడం శోచనీయం: బోయినపల్లి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి1:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఎల్‌పీజీ సిలిండర్ ధరలను మరోసారి పెంచడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణం తగ్గించాలని వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ద్వారా ప్రధాని మోడీ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చేదు బహుమతిని ఇచ్చారని ఆయన విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ దరలు తగ్గుతున్న తరుణంలోభారతదేశంలో మాత్రంమోడీఅనైతకంగా ఎల్‌పీజీ గ్యాస్‌సిలిండరన ధరలను పెంచారని ఆరోపించారు.

# అంచనాకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

## ఫిబ్రవరి నెల కానుకలు రూ.114.19కోట్లు



**ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:** నూతన ఆంగ్ల సంవత్సరం(2023) ఆరంభంలోనూ కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల రాబడి వందకోట్లరూపాయలకు తగ్గలేదు. 2023 జనవరినెలకు సంబంధించి 20.78లక్షల మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకోగా, మొక్కుల ద్వారా కానుకల రూపంలో హుండీకి 123.07కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. తాజాగా ఫిబ్రవరినెలలో 28రోజులే అయినప్పటికీ వెంకన్నకు కానుకల రూపంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం ఏమాత్రం తగ్గలేదు. టిటిడి రికార్డుల అంచనాకు తగ్గకుండా ఫిబ్రవరినెలకు 114.19కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

నెలరోజులు 17,50,467 మంది భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు. 2023 నూతన ఆంగ్ల సంవత్సరంలోనూ టిటిడి ఆదాయం భారీగానే రావచ్చని అంచనా వేస్తున్నారు. ఆపదమొక్కుల వాడు, అనాధరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని కోట్లాదిమంది హిందు భక్తులు దేశ విదేశాల్లో స్థిరపడి వున్నవాళ్లంతా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకోవడానికి ఉవ్విళ్లూరుతుంటారు. ఇక గత ఏడాది మార్చిలో వెంకన్న హుండీకి 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌లో 127.50కోట్లు, మేనెలలో 130.5కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు రూపాయలు, జులైనెలలో 139.45కోట్లు రూపాయలు,గత ఆగస్టునెలలోనూ హుండీకి 140.14కోట్లు ఆదాయం లభించింది.ప్రస్తుతం ఫిబ్రవరి నెల 28రోజుల హుండీ ఆదాయమే 114.19కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే ఫిబ్రవరి 27వతేదీ హుండీ ఆదాయం 5.71కోట్లు రూపాయలు, ఫిబ్రవరి 6వతేదీ హుండీ ద్వారా 5.33కోట్లు రూపాయలు, 8వతేదీ 5.07కోట్లు రూపాయలు, 4న 4.74కోట్లు, 19న 4.44కోట్లు వరకు ఆదాయం లభించింది.ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల నుంచి 4.20కోట్ల రూపాయలపైగానే ఆదాయం చేకూరింది.

ఫిబ్రవరినెలలో తిరుమలకు చేరుకున్న భక్తుల సంఖ్య సరాసరి 17.50లక్షలమంది వరకు ఉన్నారు. ఫిబ్రవరి 26వతేదీ ఆదివారం 81,170మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 25న 76,736మందిభక్తులు, 19న 79,555మంది భక్తులు, 12వతేదీ 80,969మంది భక్తులకు, 13న,18న రెండు రోజులు 71వేల మందిపైగా భక్తులు, ఫిబ్రవరి 5వతేదీ 78,340 మంది భక్తులకు దర్శనం కల్పించారు. పెరిగిన భక్తులతో బాటు శ్రీవారికి సమర్పించుకున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.

# ‘రావణాసుర’ టీజర్ రిలీజ్ డేట్

వరుస బ్లాక్‌బస్టర్స్‌తో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర లో కన్పించనున్నారు. సుశాంత్‌కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని అభిషేక్ నామా, రవితేజ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో డైరెక్టర్ సుధీర్‌వర్మ షూటింగ్ పార్ట్ అనుకున్న సమయానికి పూర్తయ్యేలా చేశారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడోన్ పనులు జరుగుతున్నాయి. టీజర్‌నుమార్చి 6న ఉదయం 10.8 గంటలకు విడుదల చేయనున్నట్టు తెలిపారు. రవితేజ ట్రెండీగా, క్రూయల్ లుక్‌లో కన్పిస్తున్న పోస్టర్ ఆకట్టు



కుంటోంది.. భారీ నిర్మాణ విలువలతో రావణాసుర చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ , భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంనుంచి వచ్చిన పాటలకు మంచి స్పందన వచ్చింది. శ్రీకాంత్ విస్సా యూనిక్ కథు అందించారు. సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటైన ఈసినిమా ఏప్రిల్ 9న విడుదల కానుంది.

# పూజా కార్యక్రమాలతో ‘గాంగేయ’ ప్రారంభం

ఎం.విజయశేఖర్‌రెడ్డి సమర్పణలో విజయ గౌతమి ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై టి.హేమ కుమార్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం గాంగేయ.. ఈసినిమాకు కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం బాధ్యతలను బి.రామంచంద్ర శ్రీనివాసకుమార్ నిర్వహిస్తున్నారు. ఈచిత్రంలో గగన్ విహారి, అవ్యక్త హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీని బుధవారం ప్రారంభించారు. ప్రముఖ దర్శకులు సముద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలిసన్నివేశానికి సముద్ర క్లాప్ ఇచ్చారు. సమర్పకులు ఎం.విజయశేఖర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశ్వారు. అనంతరం చిత్ర దర్శకుడు బి.రామచంద్ర శ్రీని



వాసకుమార్ మాట్లాడారు. రామానాయుడు గారిలా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమాను నిర్మిస్తున్నా మన్నారు. దేశ జాతీయ సమగ్రతను చాటిచెప్పేలా కులమత బేధాలు లేకుండా మనిషి మనిషిని ప్రేమిస్తేనే శాంతి చేకూరుతుందనే పాయింట్‌మీద సినిమా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని జాతీయస్థాయిలో అయిదు భాషల్లో నిర్మిస్తున్నట్టు తెలిపారు. నిర్మాత టి.హేమ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, గాంగేయ సినిమాను నేడు ప్రారంభించామని, అందరి సహకారంతో త్వరగా సినిమాను పూర్తిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. హీరో గగన్ విహారి, హీరోయిన్ అవ్యక్త తదితరులు ప్రసంగించారు.

# ‘ఔను.. నేనింతే’ మూవీ ప్రారంభం

యం.ఏ సత్తార్ సమర్పణలో శ్రీసత్య విదుర మూవీస్ పతాకపంఐ రామ్‌కార్తీక్, ప్రిష జంటగా నటిస్తున్న చిత్రం ఔను .నేనింతే.. డివి కె నాగేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్నారు. జివి చౌదరి, నాగరాజు చిర్రా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలను హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. సీనియర్ నటుడు పృధ్వీ , అనీష్ కురువెళ్ల, రఘు కుంచె తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి పృధ్వీ క్లాప్ ఇచ్చారు. నటుడు అనీష్ కురువెళ్ల కెమెరా స్విచ్చాన్ చేశారు.



చిత్ర సమర్పకుడు ఎంఏ సత్తార్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాతలు జివి చౌదరి, నాగరాజు మాట్లాడుతూ దర్శకుడు శివనాగేశ్వర రావు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమాను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచింపజేసేలా తెరకెక్కుతున్న మా చిత్రానికి చక్కటి నటీనటులు టెక్నీషియన్లు కుదిరారని అన్నారు. ఈసినిమా ద్వారా హీరోయిన్ ప్రిషను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నట్టు తెలిపారు సినిమా అందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. చిత్ర దర్శకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇదొక యాంటీ లవ్‌స్టోరీ అన్నారు. రివర్స్‌స్క్రీన్‌ప్లేతో రాసుకున్న కథ, క్షణక్షణం అడ్వాన్స్ అయిపోతున్న ప్రస్తుత ట్రెండ్‌లో యూత్ కూడ ఇంకా అడ్వాన్స్‌గా చేసిన పనుల వల్ల వారజీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు అనే విషయాన్ని ప్రతిఒక్కరికీ అర్ధమయ్యే విధంగా అండర్ కరెంట్ మెసేజ్ ఇస్తూ అవుట్ అండ్ అవుట్ కామెడీతో తెలియజేస్తున్నామన్నారు. ప్రతి పేరేంట్స్ పిల్లలతో కలిసి చూసేవిధంగా సినిమా ఉంటుందన్నారు. నటుడు పృధ్వీ, సంగీత దర్శకుడు రఘు కుంచె, చిత్ర హీరో రామ్ కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆలవలపాటి శేఖర్, హీరోయిన్ ప్రిష తదితరులు మాట్లాడారు.




# మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో ‘మీటర్’

వైవిధ్యమైన కథలు, విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ హీరోగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు కిరణ్ అబ్బవరం.. ఇపుడు పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ‘మీటర్’ చిత్రంలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చిరంజీవి , హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమేష్ కాదూరి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 7న వేసవిలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, కిరణ్‌అబ్బవరంతో నిర్మిస్తున్న ఈచిత్రంలో ఆయనఅద్భుతమైన పోలీసు పోలీస్



ఆఫీసర్‌గా నటిస్తున్నారని అన్నారు. ఆయన లుక్, పాత్ర కొత్తగా ఉంటాయన్నారు. ఆయన కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో నిర్మితమవుతున్నచిత్రమిదని అన్నారు. ఏప్రిల్ 7న విడుదల చేస్తున్నామని తెలిపారు. అతుత్య రవి హీరోయిన్‌గానటిస్తోంది.. ఈచిత్రానికి సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ సమర్పణలో ఈచిత్రం రాబోతోంది.



# ఇన్‌స్పైర్ చేసే పాత్రలంటే ఇష్టం

బెంగాల్‌కు చెందిన ప్రియాంక త్రివేది 90వ చివరి దశకం నుంచి 2000 తొలి నాళ్ల వరకు అనేక బెంగాలీ, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో నటించిన ప్రముఖ హీరోయిన్.. ప్రము ఖ కన్నడ స్టార్‌హీరో, దర్శకుడు ఉపేంద్రను వివాహమాడి ప్రియాంక ఉపేంద్రగా మారిన ఆవిడ . వివాహం తర్వాత కూడ ఎన్నో ఆఫర్లు వచ్చినా తనకు నచ్చిన క్యారెక్టర్లను ఎంచుకుంటూ సెలెక్టివ్‌గా సినిమాలు చేశారు. కానీ తను ఎపుడూ సినిమాలకు దూరం కాలేదు.. ఇన్ని సంవత్సరాలుగా ఆకట్టుకునే నటనతో విభిన్న పాత్రల్లో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు.. ఇపుడు డిటెక్టివ్ తీక్షణగా తన 50వ చిత్రంతో మన ముందుఎకు రాబోతున్నారు. మేకర్స్ ఆకట్టుకునే ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశా రు. ప్రియాంక ఉపేంద్ర గన్‌పట్టుకుని టిపికల్ యాక్షన్ ఫోజ్‌తో ఉన్న ఈ ఫస్ట్‌లుక్ టైటిల్ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈచిత్రానికి త్రివిక్రమ్ రఘు దర్శకత్వం వహిస్తున్నారు. పొలకల చిత్తూర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుత్తముని ప్రసన్న జి. ముని వెంకట్ చరణ్ పురుషోత్తం నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాటాడారు. ఆమె మాటల్లోనే. ఇంత సుదీర్ఘమైన కెరీర్ నాకు దక్కినందుకు నేను అదృష్టవంతురాలిని నేను పుట్టింది బెంగాల్‌లోనే అయినా పెరిగింది అంతా యుఎస్ సింగపూర్‌లో నా 16వ ఏట మిస్‌కలకత్తాగా ఎన్నికైన నేను బెంగాలీ చిత్రంతో నా సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు.. చాలా పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేశాను. విజయ్‌కాంత్ సార్‌తో, విక్రమ్‌సార్‌తో ,ప్రభుదేవా, ఉపేంద్రలతో కలిసి నటించాను.. నా మొదటి బెంగాలీ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత బసు చటర్జీ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఇటీవలే 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. వివాహం పిల్లలు, జీవితం ఇలా మలుపు తిరిగింది.. నేను నా ఫ్యామిలీ లైఫ్‌తో చాలా హ్యాపీగా ఉన్నాను. నేను మళ్లీ నటిస్తానని అనుకోలేదు. కానీ మెల్లగా ఆఫర్స్ రావటం మొదలయ్యాయి.. నాకంటూ ప్రత్యేకతను సంపాదించుకోగలిగాను.. ఫ్యాన్స్ అనే ఒక పెద్ద ఫ్లాట్‌ఫామ్ ఉంది..వాళ్ల అపరిమి తమైన ప్రేమ, అభిమానం ఉంది. వాళ్లను డిజప్పాయింట్ చేయకూడదనే ప్రెజర్ ఉంటుంది.. నాకు స్ట్రాంగ్ రోల్స్ ,మెసేజ్ ఓరియెంటెడ్ చేయాలంటే ఇష్టం.. ఆడవాళ్లను, పిల్లలను ఇన్‌స్పైర్ చేసే పాత్రలో నటించటానికి ఇష్టపడతాను.. సోషల్‌మీడియాలో ఎంతో మంది ఆడవాళ్లు నన్ను పవర్‌ఫుల్ రోల్‌లో చూసి తాము అది ఫీల్‌అయ్యామని చెబుతుంటారు. నాకు అది బాగా నచ్చుతుంది..

# ‘మామా మశ్చీంద్ర’ దుర్గా లుక్ రిలీజ్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌ఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహనరావు నిర్మిస్తున్న చిత్రం మామా మశ్చింద్ర... ఈచిత్రంలో హీరోని మూడు విభిన్న షేడ్స్ చూపించబోతున్నారు. సుధీర్‌బాబు దుర్గ పరశురామ్, డీజే మూడు పాత్రల్లో కన్పిస్తారు. మేకర్స్ తాజాగా దుర్గ లుక్‌ను విడుదలచేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో సుధీర్‌బాబు ఇక్కడ కొంచెం లావుగా కన్పిస్తున్నారు. ఈ పాత్ర



ఊబకాయంతో ఉండే వ్యక్తిగా ఉండబోతోందని తెలుస్తోంది. కారు బానెట్‌పై కూర్చున్న సుధీర్‌బాబు బంగారు గొలుసు వాచ్, ట్రెండీ అవుట్ ఫిట్ ధరించి విలనీ స్టైల్‌లో కన్పించారు. నైట్రోస్టార్ మేకోవర్ ఆశ్చర్యం కల్గించేలా ఉంది.. సుధీర్‌బాబు ఎపుడూ విభిన్నమై పాత్రలు చేయటానికి ప్రయత్నిస్తారు.. ఈ పాత్ర పూర్తిగా విలక్షణమైనదిగా కన్పిసోతనంది. మామా మశ్చీంద్ర అనే టైటిల్ నైట్రో స్టార్ మల్టీషేడ్ క్యారెక్టర్‌ని సూచిస్తోంది. పరశురామ్ లుక్‌ను ఈనెల 4న , డీజే లుక్‌ను ఈనెల 7న విడుదల చేయనున్నారు. సృష్టి సెల్యూలాయిడ్‌కు చెందిన సోనాలి నారంగ్ సృష్టి ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. తెలుగు, హిందీ, భాషల్లో రూపొందుతోంది.. చైతన్ భరద్వాజ్ సైండ ట్రాక్‌లను అందిస్తున్నారు.

# ‘దక్షిణ’ చిత్రీకరణ కంప్లీట్

‘కబాలి’ ఫేమ్ సాయిధన్సిక ప్రధానపాత్రలో రూపొందుతున్న లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ దక్షిణ.. చార్మీకౌర్ ప్రదానపాత్రలో విజయవంతమైన మహిళా ప్రాధాన్య చిత్రాలు మంత్ర, మంగళ తీసిన ఓషో తులసీరామ్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకంపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది.. చిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడారు.. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ అన్నారు. అంతా భావోద్వేగాలదే ప్రదానపాత్ర అన్నారు. సాయిధన్సిక ఐపిఎస్ అధికారిగా నటిస్తున్నారని అన్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో ఆమె అద్భుతంగా నటించారన్నారు. దక్షిణ విడుదల తర్వాత ఆమెకు మరింత పేరు వస్తుందన్నారు. హైదరాబాద్, విశాఖ, గోవాల్లో చిత్రీకరణ జరిగిందని




తెలిపారు. మొత్తం 45 రోజుల్లో సినిమా కంప్లీట్ చేశా మన్నారు. మంత్ర, మంగళ సినిమాల తరహాలో దక్షిణ కూడ ట్రెండ్ సెట్ చేస్తుందన్నారు. సాయి ధన్సిక, రిషబ్ బసు, సుభాష్, ఆనంద భారతి తదితరలు నటిస్తున్నారు.

# ‘కరాళ’ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్



హెహ్ ఎం మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, జెడి ఆకాష్, సయెద్ ఇర్ఫాన్ , సుమిత బజాజ్, సహర్ అప్సహ, వీరు ప్రధానపాత్రల్లో హెహ్ ఎం శ్రీనందన్ దర్శకత్వం వహించగా, బోదాసు నర్సింహారెడ్డి నిర్మించిన చిత్రం కరాళ.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈచిత్రం కన్నడలో బీగా పేరుతో విడుదల అవుతోంది.. కరాళ చిత్రానికి సంబంధించిన థియేట్రిలక్ ట్రైలర్‌ను మీడియా సమావేశంలో విడుదల చేశారు. ఈసమావేశానికి నిర్మాత ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రత్నావళి కొత్తపల్లి, శ్రీహరి ధనుంజయ్ , గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజవెల్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు ఈచిత్రం శ్రీలక్ష్మీ పిక్చర్స్ అధినేత బాపిరాజుగారు విడుదల చేస్తున్నారని అన్నారు. ఆయన చాలా గ్రాండ్:గా చిత్రాన్నివిడుదల చేస్తారని అన్నారు. కన్నడ నుంచి వచ్చిన చిత్రాలు అవి విజయవంతం అయ్యా యని అన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ భాషల్లో విడుదల అవుతుం దన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రసన్నకుమార్, నటుడు నవీన్, నిర్మాత బోదాసు నర్సింహ, సహనిర్మాత పిట్ల భాస్కర్, సంగీత దర్శకుడు శ్రీగురు, నటుడు జెడి ఆకాష్,దర్శకుడు శ్రీనందన్ మాట్లాడారు.

# ‘మంగళవారం’ టైటిల్, కాన్సెప్ట్ పోస్టర్

ఆర్ఎక్స్ 100 మూవీతో తెలుగులో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిన దర్శకుడు అజయ్ భూపతి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ‘మంగళవారం’.. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం. ఎ క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది.. దీంతో ఆయన ప్రొడక్షన్ హౌస్‌ను స్టార్ట్‌చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతోంది.. బుధవారం టైటిల్ వెల్లడించటంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. .ఈసందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడారు. కాన్సెప్ట్ బేస్డ్ మూవీ అన్నారు. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ మూవీ అన్నారు. మంగళవారం టైటిల్






ఎందుకు పెట్టామనేది సినిమాచూస్తే తెలుస్తుందన్నారు. సినిమాలో 30 పాత్రలుంటాయని అన్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుందన్నారు. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే అన్నారు. నిర్మాతలు స్వామతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం మాట్లాడుతూ, మాది పాన్‌ఇండియా సినిమా కాదని, సౌత్‌ఇండియన్ సినిమా అన్నారు. కాన్సెప్ట్, కంటెంట్ అంత స్ట్రాంగ్‌గా ఉంటుందన్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని చెప్పారు. చిత్రీకరణ ఇటీవల ప్రారంభించామని, నటీనటుల వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

# ‘రిచిగాడి పెళ్లి’ ప్రీమియర్ షో

కేఎస్ ఫిల్మ్ వర్క్స్ పతాకంపై సత్య ఎస్‌కె నవీన్ నేని, ప్రణీత పట్నాయక్, చందన రాజ్, ప్రవీణ్‌రెడ్డి,నటీనటులుగా కెఎస్ హేమరాజ్ దర్శకత్వంలో కెఎస్ ఫిల్మ్ వర్క్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ ఎమోషనల్ డ్రామా రిచిగాడి పెళ్లి.. ఈచిత్రం నుంచి విడుదలైన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు టీజర్‌కు, పాటలకు మంచి ప్రేక్షకుల నుంచిమంచి స్పందన వస్తోంది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 3న గ్రాండ్‌గా విడుదల కానుంది.. దర్శక,నిర్మాత హేమరాజ్ మాట్లాడుతూ, మార్చి 3న విడుదల అవుతున్న మా చిత్రాన్ని బుధవారం ప్రీమియర్‌షో నిర్వహించటం జరిగిందన్నారు.. కొందరు సీనియర్స్‌కూడా సినిమాను చూసి అప్రీషియేట్ చేశారన్నారు. ఒక ఫోన్‌గేమ్ ను ఆధారంగా చేసుకుని తీసిన ఈసినిమాను ఊటీలో షూట్ చేయటం జరిగిందన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు సత్య, కిశోర్ మారిశెట్టి,నటుడు ప్రవీణ్‌రెడ్డి, ప్రణీత పట్నాయక్, కియారా నాయుడు, తదితరులు మాట్లాడారు.



# పేద పిల్లలకు విద్య అందేలా..



చదువు విలువ ఆ దంపతులకు బాగా తెలుసు. అందుకే దానికి దూరమవుతున్న వారిని చూసి వాళ్ల మనసు చలించి పోయింది. వాళ్లకి విద్యను చేరువ చేయడానికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న దీపక్, సీతారాణిల స్ఫూర్తి కథనమిది.

దీపక్, సీతారాణిలది ఒడిశాలోని కాలాహంది. వీరు నివసించే ప్రాంతంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందినవారంతా దాదాపు భవన కూలీలే. ఆ కుటుంబాలకు చెందిన పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటారు. కొవిడ్ సమయంలో ఆన్‌లైన్, స్మార్ట్‌ఫోన్‌కు చదువు పరిమితమైంది. ఈ ప్రాంత చిన్నారులు ఫోన్ సౌకర్యం లేక విద్యకు దూరమవడాన్ని దీపక్, సీతారాణి గుర్తించారు. వీరందరినీ చదువుకు దగ్గర చేద్దామనుకున్నారీ దంపతులు. పేదకుటుంబానికి చెందిన దీపక్ మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. 'మావారికి చదువుకోవాలని ఆసక్తి ఉన్నా.. తగిన ఆర్థికస్థోమత లేకపోవడంతో ఉన్నత విద్యాభ్యాసం కలగానే మిగిలింది. పెళ్లి అయ్యే సమయానికి డిగ్రీ సగంలో ఉన్న నన్ను దీపక్ ప్రోత్సహించి పిజి పూర్తిచేయించారు. ఇద్దరం మూడు రెస్టారెంట్ల నిర్వహణతోపాటు క్యాటరింగ్ సర్వీస్ చేస్తుంటాం. పోటీ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకోసం 2019లో పబ్లిక్ లైబ్రరీ తెరిచాం. అప్పటి నుంచి పుస్తకాలుసహా కరెంట్ అఫైర్స్‌కు సంబంధించినవన్నీ అందుబాటులో ఉంచుతున్నాం. ఆ తర్వాత కొవిడ్ లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలన్నీ మూతపడ్డాయి. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో పాఠ్యాంశాల నిర్వహణ మొదలైంది. ఫోన్స్ సౌకర్యం లేని చిన్నారులు చదువులో వెనకబడటం గుర్తించాం. అటువంటివారందరికీ సాయం చేద్దామనిపించింది. అలా గ్రామాలన్నీ పర్యటించి కావాల్సిన పుస్తకాలు, స్టేషనరీవంటి వన్నీ ఉచితంగా పంపిణీ చేసే వాళ్లం. ఈ పిల్లలందరికీ పాఠ్యాంశాలు బోధిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన రావడంతో 2021లో కోచింగ్ సెంటర్ ప్రారంభించాం. మాతోపాటు బోధనకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాం. ఇక్కడ ప్రస్తుతం 105 మంది ప్రాథమిక స్థాయి నుంచి పదోతరగతి విద్యార్థుల వరకు ఉచితంగా చదువుకుంటున్నారు. డ్రాయింగ్, డిబేట్స్, క్రీడలు వంటివి కూడా ఇక్కడ ఉంటాయి. స్కూళ్లు తెరిచిన ప్పటికీ ట్యూషన్‌కు పిల్లలు ఇక్కడకొస్తున్నారు. 500మందికి సరిపోయేలా కోచింగ్ సెంటర్ కోసం ఒక శాశ్వతభవనాన్ని నిర్మిస్తున్నాం. త్వరలో దాన్ని కూడా ప్రారంభించి మరింత ఎక్కువమంది పేద పిల్లలకు విద్య అందేలా చేయాలన్నది మా కోరిక అంటున్నారు సీతారాణి.





# ఈ పొరపాట్లు చేస్తున్నారా?

ఆరోగ్యకరంగా మెరిసే చర్మం కోరుకోని అమ్మాయుంటుందా? ఎంత ఖర్చు పెట్టినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం రావడం లేదనే వాళ్లే ఎక్కువ. అయితే ఈ పొరపాట్లు చేస్తున్నారేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు.

- బద్ధకంగా అనిపించో, అలసిపోయో.. బయటి నుంచి వచ్చాక ముఖం కడగడం మానేస్తున్నారా? మనం చిన్న విషయంగా తీసుకునే ఈ అంశమే చర్మానికి తీవ్ర హాని చేస్తుంది. మేకప్‌తోనూ పడుకోవద్దు. తర్వాతా రెండుసార్లు క్లెని ్సంగ్ చేయడం తప్పనిసరి అలవాటు చేసుకోండి.
- సామాజిక మాధ్యమాల్లోకి వెళ్లామంటే చాలు. 'దీన్ని వాడటం వల్ల మా చర్మం మెరిసిపోయిం'దంటూ బోలెడు ప్రకటనలు. ఆ ఆకర్షణలకు మోసపోవద్దు. స్నేహితుల సలహాలూ వద్దు. మీ చర్మతీరు, సమస్యలను సరిచూసుకొని ఆ తర్వాతే క్రీమ్‌లను ఎంచుకోండి.
- మృతకణాలు, బ్లాక్, వైట్ హెడ్స్ పోవాలంటే స్క్రబ్ చేయడం తప్పనిసరి. ఇది చార్మనికి లోతైన శుభ్రతనిస్తుంది. నిజమే! అయితేదీనికి ఓ హద్దు ఉండాలి. వారానికి రెండుసార్లకు మించొద్దు. లేదంటే చర్మం లోపల దెబ్బతినడమే కాదు. చిన్న గాయాలు, పిగ్మెంటేషన్ మచ్చలకూ దారితీయగలదు.
- చలికి చర్మం పగులుతోందని తప్పసరిగా మాయిశ్చరైజర్ రాస్తారందరు. మిగతా కాలాలకి వచ్చేసరికి పెద్దగా పట్టించుకోరు. ముఖం కడిగిన ప్రతిసారి చర్మతీరుకు తగ్గ మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. ఎండలోకి వెళుతోంటే సన్‌స్క్రీన్ లోషన్‌నీ వాడటం మర్చిపోవద్దు. అప్పుడే వృద్ధాప్యఛాయలను అదుపు చేయడం సాధ్యం.
- రసాయనాలుండే సబ్బులకు బదులుగా ఫేస్‌వాష్‌లను వాడితే మేలు. వీటినీ చర్మతీరుకు తగ్గట్టుగానే ఎంచుకోవాలి. తీసుకునే ఆహారమూ చర్మ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యమివ్వండి.యాంటీ ఏజెనింగ్‌గా పనిచేస్తాయివి. ❑





# ముత్యాల పగడాల అందం

పగడం ధరిస్తే.. పాజిటివ్ ఎనర్జీ అనుకోవడం పాత విషయం. ఇప్పుడు దాన్ని ఫ్యాషన్‌గా భావించడమే కొత్తదనం.నెక్‌లెస్‌లు, బ్రేస్‌లెట్లు, హారాలు, లోలాకులు.. పచ్చలతో కలిసిపోయినా, ముత్యాలతో కలిసి మురిపిస్తున్న పగడడాల అందం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.



















# అక్కడ ఎలా పెరుగుతారంటే...

పిల్లలే రేపటి పౌరులు. వారు ఆరోగ్యంగా ఉండాలన్నా, క్రమశిక్షణ, బాధ్యత కలిగిన వ్యక్తులుగా మెలగాలన్నా వారి పెంపకం బాగుండాలి. ఏ తల్లిదండ్రులైనా కోరుకునేది అదే కదా! అయితే, ఒక్కోదేశంలో ఒక్కో రకంగా పిల్లల్ని పెంచుతుంటారు. కొన్నింటి గురించి మనమై తెలుసుకుందాం..

- వియత్నాంలో తల్లిదండ్రులు పిల్లలకు తొమ్మిది నెలలు వచ్చే సరికి డైపర్లు వేయడం మానేస్తారు. వారికి కాలకృత్యాల అవసరమొస్తే చాలు చిన్నగా ఈల వేయడం నేర్పిస్తారట.
- నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాల్లో గడ్డకట్టే చలిలోనూ పసిపిల్లలను సైతం కాసేపు బయట తిప్పుతారు. ఇలా చేస్తే వారు స్వచ్ఛమైన గాలి పీల్చుకోగలుగుతారనీ, జలుబు బారిన పడకుండా ఉంటారని వారి నమ్మకం.
- మనం సాధారణంగా పిల్లలకు ఆకలేస్తుందేమోనని ఆలోచిస్తూ తరచూ ఏదో ఒకటి పెడుతూ ఉంటాం. కానీ, ఫ్రాన్స్, దక్షిణ కొరియాలో ఎంత చిన్నపిల్లలైనా సరే వారా పని చేయరు. పెద్దవాళ్లు ఎప్పుడు తింటే అప్పుడే వాళ్లతో కలిసి భోజనం చేయాలి. అది వాళ్లలో క్రమశిక్షణ పెంచుతుందని వారి నమ్మకం. అంతేకాదు, చిన్నారులు తినడంలో ఎంచుకోవడం కంటే అన్నీ తినగలిగే అలవాటు చేసుకుంటారని వారు ఆవిస్తారు.
- మనలాగే జపాన్‌లో కూడా చిన్నపిల్లలను పక్కన పడుకోబెట్టుకోవడం సాధారణం.



దానవల్ల వారిలో ధైర్యం పెరిగి స్వతంత్రంగా ఉండగలరని భావిస్తారు. అయితే అమెరికాలో ఇలా చేయడం వల్ల పిల్లలు ప్రతి దానికీ ఇతరులపై ఆధారపడతారని నమ్ముతారు. అలానే జపాన్ చిన్నారులు స్వతంత్రంగా ప్రజా రవాణా వ్యవస్థల్ని ఉపయోగిస్తారు. దాన్ని పెద్దలు చిన్నప్పటి నుంచే అలవాటు చేస్తారు.

- స్వీడన్‌లో పెద్దవారితోపాటు కుటుంబా నికి సంబంధించిన అన్ని నిర్ణయాల్లో పిల్లల అభిప్రాయం తీసుకుంటారు. దీనివల్ల సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటవుతుంది. ❑

## చెలి చిట్కా

వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑



# సలాడ్ ఆరోగ్యంగా..

తాజా కూరగాయలు, మాంసాహారంతో చేసే సలాడ్స్‌కు కొన్ని చేర్చి మరింత రుచిని పెంచొచ్చు. అదెలాగంటే..

**వెల్లుల్లితో...** నాలుగైదు వెల్లుల్లి రేకలను దోరగా వేయించి చల్లార్చాలి. కప్పు నువ్వులనూనెకు రెండు చెంచాల పార్స్లీ సెలరీ పొడి, చెంచా రెడ్‌చిల్లీ ఫ్లేక్స్ కలపాలి. ఈ మిశ్రమంలో కచ్చాపచ్చాగా చేసిన వెల్లుల్లి రేకలను కలిపి పొడిసీసాలో నింపి ఫ్రిజ్‌లో భద్రపరిస్తే వారంరోజులు నిల్వ ఉంటుంది. మాంసాహారంతో చేసే సలాడ్‌ను తినేముందు దీంతో అలంకరిస్తే చాలు రుచి రెట్టింపు అవుతుంది.

**చిల్లీ గార్లిక్..** మాంసాహారం, గుడ్లుతో చేసే సలాడ్స్‌కు చిల్లీ గార్లిక్ డ్రెస్సింగ్ రుచిని పెంచుతుంది. నాలుగైదు ఎండుమిర్చి, కప్పు వేరుశనగ, అయిదారు వెల్లుల్లి రేకలను కలిపి దోరగా వేయించి పొడి చేయాలి. కప్పు ఆలివ్ నూనె, తగినంత ఉప్పు, అయిదారు మిరియాలను మెత్తగా చేసి కలపాలి. ఇందులో ముందుగా చేసి ఉంచిన వేరుశనగ పొడిని కలిపి భద్రపరిస్తే వారం రోజులు వినియె గించుకోవచ్చు.

**హెర్బ్స్‌తో....** కప్పు ఆలివ్‌నూనెలో మూడు చెంచాల వైట్ వెనిగర్, చెంచా



కొత్తిమీర తురుము, అయిదారు పుదీనా ఆకులు, పావు చెంచా మిరియాల పొడి కలిపిన మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో ఉంచితే రెండువారాలు వినియోగించుకోవచ్చు. ఇది అన్ని రకాల సలాడ్స్‌కూ రుచిని అందిస్తుంది. ❑

# ముందు సైకాలజిస్టును సంప్రదించండి

**ప్రశ్న :** మా అమ్మాయి బి.టెక్ పూర్తిచేసి ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. ఆమెలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, మేనేజరుగా ప్రమోషన్ ఇచ్చారు. వారంలో ఒకటి రెండు సార్లు గ్రూప్ మీటింగ్స్ లేదా ట్రైనింగ్ తరగతులు నిర్వహించవలసి వుంటుంది. అయితే ఆమెకు కొద్దిగా నత్తి ఉంది. కాబట్టి నలుగురిలో మాట్లాడేటపుడు మాటలను తడబడుతుంది. ఇది ఆమెకు తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తోంది. కొన్నిసార్లు ఒక పదానికి బదులు మరొక పదం పలికి నవ్వుల పాలవుతున్నది. మేనేజర్ అయిన తరువాత ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఇంట్లో ఉన్నప్పుడు పెద్దగా సమస్య ఉండదు. అలాగే ఉద్యోగ బాధ్యతల నిర్వహణ సమయంలోను బాగానే మాట్లాడుతుంది. అయితే శిక్షణా తరగతులు, ఉపన్యాసాలు చేసే సమయంలో తడబాటు ఎక్కువగా ఉంది. దీంతో ఆమె భయపడి మేనేజర్ పోస్టు నుంచి తప్పుకోవాలనుకుంటున్నది. మేమందరం నచ్చజెపినా వినడం లేదు. ఇటీవల మాకు తెలిసిన వారు చెపితే వస (వజ) నాకిస్తున్నాం. అయినా ప్రయోజనం కనిపించడంలేదు. నెల క్రితం పెళ్లి చూపుల సమయంలో కొంత తడబాటుకు గురయ్యింది. దీని వలన సంబంధం తప్పి పోయింది. మా అమ్మాయి చిన్నప్పటి నుంచి చదువు, సంధ్యల్లో రాణిస్తోంది. మంచి తెలివితేటలు ఉన్నాయి. అయితే మాటలు ఎందుకు తడబడుతున్నాయో అర్థం కావడం లేదు. ఇది ఒక నరాల రుగ్మతని, కొందరు మానసిక సమస్యని మరికొందరు చెపుతున్నారు. చికిత్స చేయిసే తగ్గి పోతుందని చెపుతున్నారు. మరికొందరు స్పీచ్ థెరపిస్ట్ వద్ద చికిత్స చేయించుకుంటే మంచిదని సూచించారు. ఎవరికి చూపిస్తే మంచిది, అసలు ఈ సమస్య పూర్తిగా తగ్గుతుందా లేదా, దీనికి ఏవైనా మంచి మందులు ఉన్నాయా అన్న విషయాలు తెలుపగలరు.

– ఒక సోదరి, తిరుపతి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు:** అమ్మా తెలివితేటలకు మాటల తడబాటుకు సంబంధం లేదు. ఎంత గొప్ప వారికైనా నత్తి తడబాటు బాల్యం నుంచే రావచ్చు. ప్రపంచాన్ని గడగడ లాడించిన హిట్లర్‌కు కూడా నత్తి ఉండేది. క్రమంగా ఆయన ఆ సమస్యను అధిగమించి తుపాకి తూటాల్లాగా మాట్లాడేవారు. ఆయన ఉపన్యాసంలో మాటల వర్షం కురిసేది. ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది నత్తితో బాధపడుతున్నారు. నత్తి లేదా తడబాటు అన్నది ఒక మనోవ్యాధి సమస్య. అంటే మనసు స్పందనకు అనుగుణంగా నాడీవ్యవస్థలో వచ్చే మార్పు అన్నమాట. చాల మందిలో స్టేజ్ ఫియర్ ఉంటుంది. ఇంటిలోను, మిత్రులతోను అనర్గళంగా మాట్లాడేవారు స్టేజ్ ఎక్కిమైక్ పట్టుకోగానే తడబాటుకు గురవుతుంటారు. ఒకదానికి మరొకటి చెపుతుంటారు. పుట్టిన రోజును పెళ్లి రోజు, పెళ్లి రోజును పుటినరోజు అనే సందర్భాలు ఉంటాయి. అలాగే షష్టిపూర్తి ఉత్సవం రోజు దీర్ఘ ఆయుస్మాన్ భవ అనబోయి సుపుత్ర ప్రాప్తి రస్తు అని చెప్పి నాలుక కరుచుకున్న వారు ఉన్నారు. చమత్కారులు వృద్ధ దంపతులను ఆటపట్టించేందుకు సరదాగా కూడ అనవచ్చు. అలాంటి వాటిని తడబాటుగా భావించకూడదు. నత్తి అన్నది మాత్రం అధిక శాతం మందిలో ఒక మానసిక సమస్య మాత్రమే. ఎక్కడో కొద్ది మందికి నాడీ రుగ్మత కావచ్చు.కాగా కొందరిలో డిస్లెక్సిమా అన్న రుగ్మత ఉంటుంది. వారు ఒక దానికి బదులు ఒకటి చెపుతుంటారు. ఉదాహరణకు అత్తకు బదులు అమ్మ అనడం, ముందు అనాల్సిన చోట ముద్దు అంటుంటారు. అంటే కొన్ని పదాలు వారి మస్తిస్కంలో అలా ముద్రపడిపోతాయి. అలాగే చూసి చదివేటపుడు తొమ్మిదిని ఆరు అని, ఆరుని తొమ్మిది అంటుంటారు. కొన్నింటిని తిరగేసి పలుకుతుంటారు. 63ను 36 అని 69ని 96 అని చదువుతుంటారు. కాబట్టి మాటల తడబాటు నత్తికి మూలం ఏదో ముందు తెలుసుకోవాలి. నిపుణులు మాత్రమే ఈ తేడాలను గుర్తించి సరైన మార్గాలను సూచించి, తగిన చికిత్సను అందించగలరు. కాబట్టి ఎవరో చెప్పారని వస, తేనె నాకిస్తే సరిపోదు. అయితే వాటి ప్రభావాన్ని తక్కువ చేసి మాట్లాడలేం. పాత రోజుల్లో పిల్లలకు మాటలు బాగా రావడం కోసం ఇవన్నీ చేసేవారు. వాటిలోని ఔషధగుణాలు గొంతు, నాలుకా బాగా పనిచేయడానికి దోహదపడతాయి అనడంతో సందేహం లేదు. అయితే సమస్యకు తగిన చికిత్స ఎంచుకున్నప్పుడు మాత్రమే ఫలితం ఉంటుంది. సాధారణంగా నత్తి తడబాటు ఉన్నా వారిలో సిగ్గు, భయం, సామాజిక ఆందోళన ఉంటుంది. భయం, ఆందోళన, ఒత్తిడి ఒత్తిడి పెరిగినప్పుడు వారి సమస్య ఎక్కువ అవుతుంది. విషయం పట్ల స్పష్టత లేనప్పుడు ఆత్మవిశ్వాసం తగ్గినప్పుడు సమస్య వస్తుంది. మెదడులో డోపమైన్ స్థాయి పెరిగినపుడు సమస్య తలెత్తుతుంది. చాలా గొప్పగా ఊహించుకుని కొందరు ఆందోళనకు గురై తప్పులు మాట్లాడుతుంటారు. నిద్రలేమి, అసహనం, అనవసర ఆవేశం, మితిమీరిన ఉద్వేగాల వల్ల కూడ తడబాటు కలుగుతుంది. కాబట్టి మీ అమ్మాయిని ముందు సైకాలజిస్టుకు చూపండి. ఆయన కౌన్సెలింగ్, కాగ్నెటివ్ బిహేవియర్ థెరపీ ద్వారా తగ్గించేందుకు కృషిచేస్తారు. అవసరమైన స్పీచ్ థెరపిస్టు ద్వారాచికిత్స చేయించండి. నెమ్మదిగా మాట్లాడటం, శ్వాసను నియంత్రించడం ద్వారా కూడ సమస్యను తగ్గించవచ్చు. దీనికి ధ్యానం, ప్రాణాయామాలు తోడ్పడతాయి. ❑




వ్యధ

## ఆధ్యాత్మికం

# అర్హతే కొలమానం

ఆయన పుట్టినది గురువారం. తనువును వీడినది గురువారము 25 ఫిబ్రవరి 1971. సాయిబాబాతో కేవలం 8 లేక 9 ఏండ్ల నుండి మాత్రమే అనుభవాలు మొదలయ్యాయి. ఆయన జీవించినది 83 ఏండ్లు. అయినా ఆయన సాయికి అంకిత భక్తుడుఅయ్యాడు. షిరిడీలోని వ్యక్తులకు సాయి బాబా ఎన్నో, ఎన్నెన్నో సంవత్సరముల నుండి తెలిసినా ప్రయోజనం శూన్యం. 8,9 ఏండ్లలోనే సాయిని ఆకట్టుకున్న వ్యక్తులను వేళ్ల మీద లెక్క పెట్టవచ్చును. అట్టి వారిలో ఒకడు మేఘశ్యామ భగవంత్‌రామ్ రేగే. శ్రీ బి.వి. నరసింహస్వామిగారి 'డివోటీస్ ఎక్స్‌పీరియన్సెస్'లో ఈయనదే అగ్రస్థానం. రేగే గారి జీవితంలో సాయి ప్రవేశించినది మొదలు. సాయితో సంబంధం ఉన్న ప్రతి సంఘటన ఆదర్శమైన ఘట్టమే అవుతుంది. ఈయన సుతి మెత్తని జీవిత సంఘటన ద్వారా, సాయి మహత్తును, భక్త సంరక్షణను, బోధనా పద్ధతిని, ఇంకా అనేక అంశాలను గ్రహించ వీలవుతుంది. ఆచరించదగ్గ విషయాలు అవి, కేవలం చదవటం మాత్రమే, వినటం మాత్రమే చేయ వీలులేనివి. సాయితో సాన్నిహిత్యం ఏర్పరచుకోదగిన విషయాలన్నీ ఆయన జీవితం చాటి చెబుతుంది. సాయి మహత్తు మహాసమాధితో పూర్తి కాలేదని, మహా సమాధి అనంతరం ఇంకా చురుకుగా ఆయన పరిమితులు లేని అనంతత్వం మానుష రూపంలో లీలా మాత్రంగా ఇమిడి పోయి, కనుల ముందు కదలాడుతున్నట్లు అనిపించేది. అయితే రేగే వెలె సాయితో సాన్నిహిత్యం పొందుదాం. 'నాకు అవసరమైనప్పుడల్లా, సాయిబాబా దర్శన మిచ్చి తగిన ధైర్యాన్నిస్తుంటారు అన్నాడు రేగే. ఆయన ఇచ్చే ఏకైక సందేశం ఆయన అనుభవం లోనిదే అది ఏమిటంటే.. సాయిబాబాను గాఢంగా, హృదయ పూర్వకంగా ప్రేమించండి. అందుకు షిరిడీ వెళా ల్సిన పని లేదు. కానీ, షిరిడీ దర్శనం నిస్సందేహంగా సహాయపడుతుంది. సర్వేంద్రియాలను కేంద్రీకరించి ప్రేమతో వారిని ధ్యానిస్తే చాలు. ఎవరి అర్హతలకు తగ్గట్లుగా వారు సాయిబాబా నుండి తప్పక సహాయాన్ని పొందుతారు. తన 8 లేక 9 ఏండ్ల అనుభవంతో రేగే పలికిన మాటలు అవి. ఫిబ్రవరి 25 రోజు నుండి రేగే పలుకులను అనుభవంలోనికి తెచ్చుకుందాం. సాయి సాన్నిహిత్యాన్ని పొందుదాం.



– యం.పి.సాయినాథ్

# 109 పరుగులకే టీమిండియా ఆలౌట్




## తొలిరోజు ముగిసిన మూడో టెస్ట్‌మ్యాచ్

ఇండోర్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడో టెస్టు మ్యాచ్ ఇండోర్‌లో పోటాపోటీగా దిగిన ఆస్ట్రేలియా, భారత్ జట్లు మొదటిరోజు ఆటముగించాయి. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా పేలవమైన రీతిలో 33.2 ఓవర్లలోనే 109 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు ఆటముగిసేసమయానికి 156/4తో నిలిచింది. క్రీజులో పీటర్ హ్యాండ్స్‌కబ్ ఏడు పరుగులుచేసాడు. కామెరూన్‌గ్రీన్ పది బంతుల్లో ఆరు పరుగులుచేస్తే ఆస్ట్రేఇయా ప్రస్తుతం 47 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ జట్టు 109 పరుగులకే ఆలౌట్ అయిన పిచ్‌పై ఆస్ట్రేలియా జట్టు నిలకడగా ఆడింది. జట్టు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 147 బంతుల్లో 60 పరుగులుచేసాడు. నాలుగు బౌండరీలు కూడా సాధించాడు. ట్రావిస్ హెడ్ ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేస్తే మార్కస్ లబుషేన్ 91 బంతుల్లో 31 పరుగులుచేసాడు. కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 38 బంతుల్లో నాలుగు ఫోర్లతోకలిసి 26 పరుగులుచేసాడు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. కానీ క్రీజులో నిలిచారు. నలుగురినీ రవీంద్ర జడేజా ఔట్‌చేసాడు. సెటిలైన్ బ్యాటర్ ఎవ్వరూ క్రీజులో లేకపోవడంమాత్రమే టీమిండియాకు కలిసొచ్చింది. అశ్విన్ 16 ఓవర్లువేసినా కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతకుముందు భారత బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కి క్యూకట్టారు. తొలి సెషన్ ఆరంభంనుంచే రోహిత్‌శర్మ 12, శుభమన్‌గిల్ 21, పుజారా ఒకటి, విరాట్‌కోహ్లీ 22, రవీంద్రజడేజా నాలుగు, శ్రేయస్ అయ్యర్ నిల్, కెఎస్‌భరత్ 17, అశ్విన్ మూడు పరుగులు, ఉమేష్‌యాదవ్ 17 పరుగులుచేసారు. ఆస్ట్రేలియా స్పిన్నర్లముందు నిలవలేకపోయారు. చివరిలో సిరాజ్‌రనౌట్ అయ్యాడు. అక్షర్‌పటేల్ 12పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆసీస్ బౌలర్లలన కునెమన్ ఐదు వికెట్లుతీస్తే లయన్‌మూడు, మర్ఫీ ఒకటి వికెట్లు తీసారు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ రవిచంద్రన్ అశ్విన్

**ఇండోర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ నంబర్‌వన్ స్థానంలోనిలిచాడు. ఐసిసి విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్ సజాబితాలో ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ ఆండర్సన్‌ను వెనక్కి నెట్టిన అశ్విన్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానం సాధించాడు. ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా ఇటీవల జరిగిన రెండో టెస్టులో ఆరువికెట్లు తీయడంద్వారా అశ్విన్ టాప్‌లోకి వచ్చేసాడు. మరోవైపు న్యూజిలాండ్‌చేతిలో అనూహ్యంగా ఇంగ్లండ్ టీమ్ ఓడిపోగా జేమ్స్ ఆండర్సన్ రోజుల వ్యవధిలోనే తన అగ్రస్థానాన్ని చేజార్చుకున్నాడు. 2015లో నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచిన అశ్విన్ ఆ తర్వాతకూడా కొన్ని సందర్భాల్లో టాప్‌లో నిలిచాడు. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఆసీస్ ప్లేయర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు.

భారత క్రికెటర్లలో రిషబ్‌పంత్ 781 పాయింట్లు, రోహిత్‌శర్మ 7877 పాయింట్లతో వరుసగా 8,9స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అశ్విన్ 864 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే జస్‌ప్రీత్‌బుమ్రా 795పాయింట్లతోనాలుగోస్థానం రవీంద్రజడేజా 763 పాయింట్లతో ఎనిమిదోస్థానంలో ఉన్నారు.

ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. ఇక అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానం దక్కించుకోగా మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 283 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా మూడు కేటగిరీల్లో టాప్‌పదిలోనిలిచిన భారత క్రికెటర్లు వీరే. ఇండోర్‌వేదికగా మూడో టెస్టు జరుగుతోంది. మార్చి 9నుంచి అహ్మదాబాద్ వేదికగా నాలుగో టెస్టుమ్యాచ్‌జరగనుంది. ఈరెండు టెస్టుల్లో సత్తా చాటితే అశ్విన్; జడేజా ఆయా కేటగిరీల్లో టాప్‌లో కొన్నిరోజులుపాటు కొనసాగే అవకాశం ఉంది.




## ఇండోర్‌పిచ్‌పై కోహ్లీ స్టెప్పులు

**ఇండోర్:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మైదానంలో ఎంత సీరియస్‌గా ఉంటాడో అంతే సరదాగా అప్పుడప్పుడూ కనిపిస్తాడు. కెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎక్కువ ఎమోషన్ అవుతూ కనిపించిన కోహ్లీఇపుడు రిలాక్స్‌గా గ్రౌండ్‌లో కనిపిస్తున్నాడు. ప్రేక్షకుల్ని బ్యాట్‌తోనే కాకుండా తన డ్యాన్స్‌తోను అలరిస్తున్నాడు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో షారూఖ్‌ఖాన్ నటించిన పఠాన్ మూవీలోని సాంగ్‌కి డ్యాన్స్‌చేసిన కోహ్లీ ఇండోర్‌వ్రేదికగా మూడో టెస్టులోను స్టెప్పులు వేస్తూ కనిపించాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అదికూడా కేవలం 33.2 ఓవర్లలోనే టీమిండియా కుప్పకూలింది. 52 బంతులాడిని కోహ్లీ రెండుఫోర్లతో 22పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన ఆసీస్‌జట్టు 12పరుగులవద్దే ట్రావిస్ హెడ్ వికెట్‌నష్టపోయింది. తర్వాత 108వరకూ రెండో వికెట్ ఇవ్వలేదు. దాదాపు 32 ఓవర్లు వికెట్‌పడకపోవడంతో కెప్టెన్ రోహిత్ బౌలర్లను పదేపదే మారుస్తూ ఫీల్డింగ్‌లోనూ మార్పులుచేసాడు. కానీ ఫలితం రాకపోవడంతో అసహనంతో ఉన్నాడు. అదేసమయంలో స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న కోహ్లీ సరదాగా డ్యాన్స్‌చేస్తూ కనిపించాడు. అదికూడా పాటపాడుకుంటూ స్టెప్‌లు వేసాడు.



## మహిళాప్రీమియర్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్

**ముంబయి:** మహిళా ప్రీమియర్‌లీగ్‌ప్రారంభం సీజన్ నేపథ్యంలోముంబయి ఇండియన్స్ తమ కెప్టెన్‌పేరును ప్రకటించింది. టీమిండియా సారథి హార్మన్‌ప్రీత్‌కౌర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు తెలిపింది. హార్మన్‌ప్రీత్ భారత మహిళాక్రికెట్‌జట్టులో కీలక సభ్యురాలిగా ఉండి మిథాలీరాజ్ తర్వాత కెప్టెన్సీ పగ్గాలు అందుకుంది. ఇటీవల ముగిసిన ఐసిసి మహిళా టి20 టోర్నీలో జట్టును సెమీస్‌వరకూ చేర్చింది. అదేవిధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 150 టి20లు ఆడిన తొలి మహిళాక్రికెటర్ కౌర్‌కావడం గమనార్హం. 20ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన హార్మన్‌ప్రీత్ సుమారు దశాబ్దకాలంగా అన్ని ఫార్మాట్లలోనూ జట్టుకు వెన్నెముకగా నిలిచింది. ఆమె అందించినసేవలకు గాను అర్జున అవార్డు లభించింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీలో అడుగుపెట్టిన హార్మన్ ప్రపంచ మహిళా లీగ్‌లో కెప్టెన్‌గా కొత్త ఇన్నింగ్స్‌లోకి వచ్చింది. ముంబయి ఇండియన్స్ వమిళా జట్టు హెడ్‌కోచ్‌గా ఉన్న చార్లెట్ ఎడ్వర్డ్‌తోపలు మ్యాచ్‌ల్లో తలపడిన హార్మన్ మెంటార్ ఝులన్‌గోస్వామి ఉన్న జట్టుకు సారథ్యం వహించడం విశేషం. ఇక ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్రగురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రోహిత్‌కెప్టెన్సీలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ మహిలా కోచ్‌గా చార్లెట్ ఎడ్వర్డ్ అయితే బౌలింగ్‌కోచ్ మెంటార్‌గా ఝులన్‌గోస్వామి, బ్యాటింగ్‌కోచ్ దేవికా పల్షికార్, ఫీల్డింగ్‌కోచ్ లిడియా గ్రీన్‌వేలు ఉన్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో హార్మన్‌ప్రీత్‌తోపాటు నాట్ సీవర్‌బ్రంట్, అమేలియా కెర్, పూజావస్త్రాకర్, యాస్తికా భాటియా, హీథర్‌గ్రామం, ఇసాబెల్లె వాంగ్, ఆమంజోత్‌కౌర్ ధారా గుజ్జర్ సైకా ఇషాక్ హేలీ మాథ్యూస్, క్లోట్రయాన్, హుమైరా కాజీ, ప్రియాంక బాలా, సోనమ్ యాదవ్, నీలం బిస్త్, జింటిమణి కలితలున్నారు.

## మూడో టెస్టులో రాహుల్ ఔట్!

**ఇండోర్:** అందరూ ఊహించినట్లే జరిగింది. ఫామ్ లేమితో ఇబ్బందులు పడుతున్న టీమిండియా వైస్‌కెప్టెన్ రాహుల్‌ను మూడో టెస్ట్‌కు తప్పించారు. ఆతని స్థానంలో ఓపెనర్‌గా శుభ్‌మన్‌గిల్‌కు చోటిచ్చారు. దీనితోనెట్టింట మీమ్స్ సందడిపోరిగింది. హమ్మయ్య వెంకటేశ్‌ప్రసాద్ ఇక హ్యాపీ అంటూ నెటిజన్లు వ్యాఖ్యలుపోస్టుచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో తొలి రెండు టెస్టులు ఆడిన రాహుల్ మూడు ఇన్నింగ్స్‌లో కేవలం 27,17,ఒక్కటి చొప్పున పరుగులుచేసాడు. దీనితో తుదిజట్టునుంచి తప్పించాలన్న డిమాండ్లు బలవంగా వచ్చాయి. ముఖ్యంగా మాజీ పేసర్ వెంకటేశ్ జట్టు యాజమాన్యంపై తీవ్రస్థాయిలోనే విమర్శలు చేసాడు. ఎందరో ఆటగాళ్లు జట్టులోస్తానంకోసం ఎదురుచూస్తుంటే కెఎల్‌రాహుల్‌కు పదేపదే అవకాశాలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. గణాంకాలను సైతం బయటపెట్టారు. ఆకాశ్‌చోప్రా వంటి మాజీ ఆటగాళ్ల మాత్రం రాహుల్‌కు అండగానిలిచారు. కెఎల్‌రాహుల్‌ఋ తప్పించారని తెలియగానే నెట్టింట మీమ్స్ వెల్లువెత్తాయి.




# వాణిజ్యం

## యాక్సిస్ బ్యాంకులో సిటీ బ్యాంకు విలీనం

**ముంబై, మార్చి 1:** భారత్‌లో ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజం సిటీ గ్రూప్ సేవలకు గుడ్‌బై చెప్పింది. తన బ్యాంకును యాక్సిస్ బ్యాంకులో విలీనం చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 120 యేళ్లుగా బ్యాంకింగ్ సేవలందిస్తున్న సిటీ బ్యాంకు ఇక పాత జ్ఞాపకంగా మిగిలిపోనుంది. తాజాగా నెలకొన్న ప్రపంచ పరిస్థితులతో పాటు ఇతర కారణాల వల్ల బ్యాంకు సేవల్ని నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సిటీ బ్యాంకు అకౌంట్ల కార్యకలాపాలు యాక్సిస్‌బ్యాంకులో కొనసాగనున్నాయి. భారత్‌లో నమ్మకం నుంచే మొదలయ్యే బ్యాంకింగ్ బిజినెస్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అనేక దేశ, విదేశీ బ్యాంకులు పోటీపడ్డాయి. వాటిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం సిటీగ్రూప్‌కు చెందిన సిటీబ్యాంకు ఒకటి. సిటీబ్యాంకు సేవల్నిఅందించేందుకు 1902లో కోల్‌కతాలోని కనక్ బిల్డింగ్ ఆఫీస్‌లో తన మొదటి బ్యాంకును ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి నిర్విరామంగా కార్యకలాపాలు కొనసాగిస్తూనేఉంది. అలా 120యేళ్లుగా సేవలందిస్తున్న సిటీ బ్యాంకు గత యేడాది భారత్‌లోని బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ సేవల నుంచి వైదొలగినట్లు అధికారిక ప్రకటన చేసింది. సిటీబ్యాంకును యాక్సిస్‌బ్యాంకుకు అమ్ముతున్నట్లు తెలిపింది. బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులు, అవసరమైన భారీ పెట్టుబడుల విషయంలో విలీనానికి సిద్ధపడినట్లు సమాచారం. తాజాగా యాక్సిస్‌బ్యాంకులో కుదిరిన ఒప్పందంలో భాగంగా భారత్‌లో తన కార్యకలాపాలను సిటీ బ్యాంకు పూర్తిగా ఆపేసింది. ఒక నివేదిక ప్రకారం రూ.11,603 కోట్లకు యాక్సిస్ బ్యాంకు కొనుగోలు చేసింది. మార్చి 1 నుంచి ఇండియాలో బ్యాంకు సేవల నుంచి తప్పుకుంది. సిటిబ్యాంకు అకౌంట్ నంబర్లు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు నంబర్లు, చెక్ బుక్‌లు, ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లలో ఎలాంటి మార్పు ఉండదు. ఎప్పటిలాగే కొనసాగుతాయి. సిటీ బ్యాంకు మొబైల్ యాప్, సిటీ బ్యాంకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు ఎప్పటిలాగే పనిచేస్తాయి. క్రెడిట్, డెబిట్ కార్డు రివార్డు పాయింట్లు కూడా ఎప్పటిలానే ఉంటాయి. సిటీ ఇండియా ద్వారా ఎవరైనా ఇన్సూరెన్స్‌పాలసీ తీసుకుని ఉంటే ఆ సేవలను ఇకపై యాక్సిస్ అందిస్తుంది. సిటీ బ్యాంకు వినియోగదారులు ఇకపై యాక్సిస్ బ్యాంకు ఏటిఎంలను వినియోగించుకోవచ్చు. సిటీబ్యాంకు ఏటిఎంల్లో ఉన్న ఉచితలావాదేవీ పరిమితులు యాక్సిస్ బ్యాంకు ఏటిఎంల్లోనూ కొనసాగుతాయి. సిటీ బ్యాంకు ఎన్నారై డిపాజిట్లపై పాత వడ్డీ రేట్లే వర్తిసాయి. కొత్త డిపాజిట్లకు మాత్రం యాక్సిస్ బ్యాంకు వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

## అదానీ షేర్ల ర్యాలీ

**ముంబై, మార్చి 1:** షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అతలాకుతలమైన అదానీ గ్రూపునకు భారీ ఊరట లభించింది. బుధవారం నాటి మార్కెట్‌లో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్ షేర్లు భారీగా పెరిగాయి. దీంతో అదానీ గ్రూప్ టర్నోవర్ ఏకంగా రూ.39వేల కోట్లు మేర పెరిగింది. అదానీకి చెందిన రెండో విలువైన స్టాక్ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్. ఇప్పటి వరకు మార్కెట్ కేపిటలైజేషన్‌లో రూ.4,277 కోట్లు జోడించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 10శాతం పెరిగి రూ.1,500 స్థాయికి చేరుకున్నాయి. వీటితోపాటు అదానీ గ్రీన్ ఎనర్జీ బుధవారం నాటి ట్రేడ్‌లో అదానీ గ్రూప్ మార్కెట్



విలువను రూ.39వేల కోట్ల నుంచి రూ.7.50 లక్షల కోట్ల మార్కుకు పెంచిన స్టాక్‌లలో ఉన్నాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్ సమయానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరులన 10శాతం పెరిగింది. గత రెండు రోజుల్లో ఈ షేరు 29 శాతం పెరిగింది. అదానీ పోర్ట్స్ రూ.4,277 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ రూ.3,841 కోట్లు, అదానీ పవర్, అదానీ విల్మార్, అంబుజా సిమెంట్స్ రూ.2-3 వేల కోట్లను గ్రూప్ మార్కెట్ విలువకు జోడించడం విశేషం. కాగా కంపెనీ అనుబంధ సంస్థ ముంద్రా అల్యూమినియం, ఒడిశాలోని కుట్రుమాలి బాక్సైట్ బ్లాక్ తవ్వకాలకు ప్రాధాన్య బిడ్డర్‌గా నిలిచింది. ఒడిషాలోని కలహండి, రాయగడ జిల్లాల్లో ఉన్న ఈ బ్లాక్‌లో మొత్తం 128 మిలియన్ టన్నుల భౌగోళిక వనరులు ఉన్నాయి. దీనికి సంబంధించిన ఒడిశా ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందింది. మరోవైపు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు అదానీ గ్రూప్ సింగపూర్, హాంకాంగ్‌లలో ఫిక్స్‌డ్ ఇన్‌కం రోడ్‌షోను నిర్వహిస్తోంది. దీనికి తోడు అదానీ గ్రీన్ ఎనర్జీకి సంబంధించి 800 మిలియన్ల డాలర్లు రుణ సదుపాయాన్ని పొందనుందన్న నివేదికలు పాజిటివ్‌గా మారాయి.


## మళ్లీ పసిడి పరుగులు

**ముంబై, మార్చి 1:** అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న కారణంగా మళ్లీ యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెరుగుతాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో గత రెండు వారాల్లో ఏకంగా 1400 రూపాయల మేర బంగారం ధర తగ్గింది. అయితే బుధవారం అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1825 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, దేశీయ మార్కెట్లో బంగారం విషయానికి వస్తే బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.100 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా నమోదైంది. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,600లుగా ఉండ గా, 24 క్యారెట్లు రూ.56,270గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విజయవాడలో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. బెంగళూరులో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,500లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాము లకు రూ.56,170గా ఉంది. ఇక వెండి ధరలు కూడా కాస్త పెరిగాయి. బుధవారం వెండి ధర కిలోకి రూ.200 మేర పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.69,200లుగా ఉండగా, ఢిల్లీలో మాత్రం వెండి ధరల్లో ఎలాంటి మార్పు లేదు.



## ట్విట్టర్‌కు పోటీగా బ్లూ స్కై

**వాషింగ్టన్, మార్చి 1:** ట్విట్టర్ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే దానికి పోటీగా మరో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'బ్లూ స్కై'ని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్లూ స్కై యాప్‌ను ఇప్పటికే ఆపిల్ ఐఒఎస్‌పై పరీక్షిస్తున్నారు. ఆపిల్ యాప్ స్టోర్‌లో బ్లూ స్కైని గుర్తించొచ్చు. గతేడాది ట్విట్టర్‌లో తన వాటాలను టెస్లా అధినేత ఎలాన్‌మస్క్‌కు విక్రయించేసిన జాక్ డోర్సే అప్పటి నుంచి బ్లూ స్కై అభివృద్ధిపై దృష్టిపెట్టారు. ట్విట్టర్ మాదిరే దీనికీ బ్లూ రంగు అద్దారు జాక్ డోర్సేజ. ఇది కూడా మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ కావడం గమనించాలి. యాప్ స్టోర్‌లో ఉన్నప్పటికీ, ఇన్విటేషన్ ఉన్నవారే దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుని వాడుకోవడానికి వీలుంటుంది. బీటా టెస్ట్ తర్వాత బ్లూ స్కై త్వరలోనే అందరికీ అందుబాటులోకి రానుంది. డీసెంట్రలైజ్డ్ సోషల్ మీడియా ప్రోటోకాల్‌గా దీన్ని డిజైన్ చేశారు. ఫిబ్రవరి 17న యాప్ స్టోర్‌లోకి వచ్చిన బ్లూ స్కై యాప్‌ను 2వేల మంది ఇన్ స్టాల్ చేసుకుని పరీక్షిస్తున్నట్లు తెలిసింది.




## నాలుగు నెలల కనిష్టానికి ఉత్పత్తి రంగం

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత తయారీ రంగ కార్యకలాపాలు ఈ యేడాది ఫిబ్రవరిలో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. ముఖ్యంగా పెరుగుతున్న రుణ వ్యయం, తయారీలో ఇన్‌పుట్ ఖర్చులు మరింత పెరగడం, విదేశాల నుంచి కొత్త ఆర్డర్‌లు ఓ మోస్తరుగా మాత్రమే పెరగడంతో గత నెలలో ఐహెచ్ఎస్ మార్కెట్ ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) స్వల్పంగా 55.3 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు జనవరిలో పిఎంఐ సూచీ 55.4 పాయింట్లుగా నమోదైంది. ఇది వరుసగా 20వ నెలలో 50 మార్కు కంటే ఎక్కువగా నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచీ 50 పాయింట్ల కంటే ఎగువన ఉంటే వృద్ధిగానూ, దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అయితే అధిక ద్రవ్యోల్బణం, దేశీయ డిమాండ్ మద్దతుతో తయారీ రంగం ఇంకా పటిష్టంగానే ఉంది. అంతకుముందు రోజు మంగళవారం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో జిడిపి వృద్ధి రేటు 4.4 శాతానికి పరిమితమైంది. సమీక్షించిన కాలానికి తయారీ రంగం ఎగుమతుల్లో బలహీనత కారణంగా 1.1 శాతం క్షీణించింది. కంపెనీలు డిమాండ్ పెరుగుదలపై సానుకూలంగా ఉన్నాఇయ. ముఖ్యంగా విదేశీ కొత్త ఆర్డర్లు పాక్షికంగా మాత్రమే పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ మార్కెట్ కొత్త వ్యాపార వృద్ధి కీలకం కానుందని ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియన డి లిమా పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 1:** ఎనిమిది రోజుల వరుస నష్టాల నుంచి స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. టిసిఎస్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్ల సూచీల లాభాలకు దోహదం చేశాయి. బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతు కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 448.96 పాయింట్లు లాభపడి 59,411.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు పెరిగి 17,450.90 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాత్రమే నష్టపోయాయి. ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీ ఎయిర్ టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, విప్రో వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. తమ కంపెనీలో ఏడు రోజుల పాటు కొనసాగిన ఆదాయపన్ను విభాగ సోదాల్లో అధికారులు ఎలాంటి అవకతవకల్ని గుర్తించలేకపోయారని ప్యాకేజింగ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ యుఫ్లెక్స్ ప్రకటించింది. దీంతో సంస్థషేర్లు బుధవారం 7.96శాతం పెరిగి రూ.408.80 వద్ద నిలిచింది. సిటీ బ్యాంకుతో కుదిరిన డీల్ ముగిసిన నేపథ్యంలో యాక్సిస్ బ్యాంకు షేరు 2.40శాతం పెరిగి రూ.864.40 వద్ద నిలిచింది.




## ఆర్‌బిఐ వడ్డీరేట్లు మరింత పెంపు

### ఇండియా రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇప్పటికే ఆర్‌బిఐ రెపోరేటును విపరీతంగా పెంచింది. దీంతో మార్కెట్లో లిక్విడిటీ తగ్గింది. అయితే ఇక రేట్ల తగ్గింపు చివరి అంకానికి చేరుకుంటుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఆశలను అడియాశలు చేసే వార్త మార్కెట్లో చక్కర్లు కొడుతోంది. ఈ యేడాది ఫిబ్రవరిలో రికార్డు స్థాయికి వేడి చేరుకుంది. ఎండాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు, వేడి గాలులు భారీగా పెరగడం కారణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని రేట్లపెంపుకు వెళ్ల వచ్చని తెలుస్తోంది. ఈ విషయంపై దేశీయ రేటింగ్ ఏజెన్సీ హెచ్చరికలు జారీచేసింది. గడచిన 122 సంవత్సరాల్లో ఈ వేసవి అత్యంత వేడిగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతలు గోధుమ ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. గోధుమ ధరల పెరుగుదల డిసెంబర్, జనవరిలలో రిటైల్ ద్రవ్యోల్బణంలో పదవ వంతుకుపైగా కారణంగా నిలిచింది. ద్రవ్యోల్బణం లెక్కించే బాస్కెట్లో ఈ ధరల భారం పెరగడం కారణంగా రెపో రేటును ఆర్‌బిఐ పెంచవచ్చని రేటింగ్ సంస్థ హెచ్చరించింది. 2023లో తొలి ఎంపిసి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు రేట్ల దూకుడు తగ్గించి కేవలం 0.25 శాతం రెపో రేటును పెంచింది. దీంతో రెపో రేటు 6.50 శాతానికి చేరుకుంది. ఇప్పుడు రేటింగ్ సంస్థ అందించిన వివరాలను చూస్తుంటే రానున్న సమావేశంలో పెంపు కొనసాగవచ్చని ఇండియా రేటింగ్ సంస్థ తెలిపింది. గోధుమలు, కూరగాయలు, పాల ధరలు పెరగడం ద్రవ్యోల్బణం పెరుగుదలకు దోహదపడనున్నట్లు అంచనా వేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.